నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వ్యవసాయరంగం
ప్రత్యేక అనుబంధం
12 పేజీలు | గురువారం 13 జులై 2023 | www.navatelangana.com

ఎవుసం పండుగ

- 7.26 లక్షల ఎకరాల్లో పంటల సాగు
- జిల్లాలో 28.35 లక్షల మందికి రైతు బంధు
- నవతెలంగాణతో జిల్లా వ్యవసాయాధికారి నర్సింహారావు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వం వ్యవసాయాన్ని పండుగ మాదిరి చేసిందని జిల్లా వ్యవసాయ అధికారి నర్సింహ్మారావు అన్నారు. నవతెలంగాణతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. సంగారెడ్డి జిల్లాలో 7.26 లక్షల ఎకరాల్లో వివిద పంటలు సాగవుతున్నాయన్నారు. 3.50 లక్షల ఎకరాల్లో పత్తి, 1.85 లక్షల ఎకరాల్లో వరి, 8 వేల ఎకరాల్లో ఆలుగడ్డ, 10 వేల ఎకరాల్లో చెరుకు, 5 వేల ఎకరాల్లో ఉల్లి, మొక్కజొన్న, కంది, మినుములు, పెసర ఇతర పంటలు సాగవుతున్నాయి. ఉద్యానవన పంటలైన మామిడి, బొబ్బాయి, సపోట, జామ, నిమ్మ తోటల సాగు కూడా జరుగుతోంది. రైతులు ఖరీఫ్, రబీ సీజన్లల్లో వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతను బట్టి పంట రకాలను ఎంచుకుని సాగు చేసుకోవడం ద్వారా అధిక ఆదాయాన్ని పొందుతున్నారు. రైతులు పండించిన అన్ని రకాల పంటల్ని కూడా ప్రభుత్వం కనీస మద్ధతు ధరకు కొనుగోలు చేస్తుంది. అందుకోసం ఐకేపీ, పీఏసీఎస్, డీసీఎంఎస్ ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. పత్తి విక్రయాలు కూడా సీసీఐ, స్థానిక మిల్లుల్లో విక్రయించుకునేందుకు వీలుంది. ఇతర పంటల్ని కూడ ఆ వ్యవసాయ మార్కెట్ల ద్వారా కొనుగోళ్లు జరుగుతున్నందున రైతులు స్థానికంగానే పంటను అమ్ముకుంటున్నారు. పంటల సాగు కోసం అవసరమైన విత్తనాలు, ఎరువుల్ని అందుబాటులో ఉంచాం. కొన్ని రకాల విత్తనాల్ని సబ్సిడీపై రైతులకు పంపిణీ చేశాం. విత్తనాల ఎంపిక విషయంలో కల్తీ లేకుండా జాగ్రతలు తీసుకోవాలి. కల్తీ విత్తనాల విక్రయాల్ని అరికట్టేందుకు విజిలెన్స్ టీములు దాడులు చేసి పలువురు వ్యాపారులపై కేసులు నమోదు చేశారు.



రైతులు ఎరువులు, విత్తనాల కోసం బారులు తీరే పరిస్థితి ఉండదు. స్థాని కంగా అవస రాల్ని బట్టి పీఏసీఎస్ కేంద్రా ల ద్వారా పంపిణీ చేయబ డుతున్నారు. రైతుల ఆదా యాన్ని పెంచేందుకుగాను పంటల సాగుకు అయ్యే పెట్టుబడుల్ని ప్రభుత్వం అందిస్తుంది. రైతుబంధు పథకం ద్వారా జిల్లాలో 2022-23 కు గాను 324640 మంది రైతులకు రూ.335.20 కోట్ల రూపాయలు బ్యాంకు ఖాతాల్లో జమచే యబడ్డాయి. ఇటీవల ఖరీఫ్‌కు సంబ ంధించిన పెట్టుబడి రాయితీ కూడా రైతుల ఖాతాల్లో పడ్డాయి. రైతు బీమా పథకం కింద కూడా మర ణించిన రైతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక సహా యం అందించే పథకం కొనసాగు తుంది. జిల్లాలో 6063 రైతు కుటుంబాలకు రూ.303 కోట్ల ఆర్థిక సహాయం రైతు నామినీ పేరిట చెల్లించబడింది జిల్లాలో భారీ ఎత్తున అకాల వడగండ్ల వానలు పడ్డాయి. అకాల వర్షాల వల్ల వేల ఎకరాల్లో నష్టం వాటిల్లింది. రైతుల్ని ఆదుకునేందుకు జిల్లాకు రూ.4.04 కోట్లు మంజూర య్యాయి. వీటిని ప్రభుత్వం త్వరలోనే విడుదల చేయనుంది. నిధులు విడుదల అయిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేయబడతాయి. రైతుల్ని ప్రొత్సహించేందుకు ప్రభుత్వం అంది స్తున్న వివిద పథకాల్ని అర్హులైన రైతులకు చేరవేసేందుకు జిల్లా వ్యవసాయ శాఖ కృషి చేస్తుంది. ప్రభుత్వం ఇస్తున్న రైతు బం ధుకు తోడుగా పంటల సాగు కోసం బ్యాంకుల ద్వారా రైతులకు పంట రుణాలిస్తా రు.. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం వరి, పత్తి, ఇతర పంటల సాగు ను బట్టి రుణా లు ఇస్తున్నారు.

లక్షలోపు రుణాలను ఏక కాలంలో
మాఫీ చేయాలి

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గొల్లపల్లి జయరాజు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ లక్షలోపు రైతు రుణమాఫీ ప్రకటించి 4 సంవత్సరాల అవుతుంది. నేటికీ రైతు రుణ మాఫీ పథకం అమలు కాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వానాకాలంసాగు ప్రారంభమై ఇప్పటికే నెల గడిచింది. పంట రుణాలు బ్యాంకులు రైతులకు ఇవ్వకపోవడంతో అధిక వడ్డీకి ప్రైవేట్ వారిపై ఆధారపడుతున్నారు. బంగారం నగలు కుదువ పెడుతున్నారు. బ్యాంకులు కొత్త టెక్నిక్‌లు పాటించి రుణాలు ఇచ్చినట్లు గణాంకాలు చూపుతున్నారు. పాత రుణాలను తిరిగి కొత్త రుణాలుగా మార్చి బుక్ అడ్జెస్ట్‌మెంట్ చేస్తున్నారు. కెసిఆర్ ప్రకటించిన రుణమాఫీ పథకం అమలు కాకపోవడంతో రైతులు బాకీలు పడిపోయారు. 2018లో చేసిన రుణమాఫీ ప్రకటన చేసినప్పుడు రూ.21,557 కోట్లు ఉండగా, 2023 ఫిబ్రవరి 14 నాటికి ప్రభుత్వం చెల్లించింది. రూ.1,206 కోట్లు మాత్రమే. 2020-24 బడ్జెట్‌లలో రూ.6,385 కోట్లు కేటాయింపు చూపారు. రూ.13,966 కోట్లు ప్రభుత్వం చెల్లించాలి.

9లో...

బతుకుదెరువు భారమే..



నవతెలంగాణ- కొల్చారం

మండలంలో వరినాట్లు వేసేందుకు ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకు చెందిన కూలీలు వలస వస్తున్నారు. ప్రతీ సంవత్సరం రెండు నెలల పాటు ఇక్కడే ఉండి వరి నాట్లు వేస్తారు. మగ కూలీలే వరినాట్లు త్వరగా వేస్తుండడంతో రైతులు కూడా వీరి సేవలను వినియోగించుకుంటున్నారు. కొల్చారం మండలంలోని మంజీరా పరివాహక గ్రామాలైన యెనగండ్ల, వైమాందాపూర్, కోనాపూర్, పైతర, తుక్కాపూర్, సంగాయిపేట, చిన్నఘణపూర్ గ్రామల రైతులు వరిపంటను అధికంగా సాగుచేస్తుంటారు. ఇక్కడి కూలీల కొరత కారణంగా కొందరు ఏజెంట్లు గా మారి ప్రతి ఏటా యూపీ, బీహార్ కూలీలను వలసగా తీసుకు వచ్చి వరినాట్లు వేయిస్తారు. సీజన్‌లో డిమాండ్‌ను బట్టి ఎకరాకు రూ.4వేల నుంచి రూ.4,500 వరకు తీసుకుంటున్నారు. మండలంలో వానాకాలం, యాసంగి సీజన్‌లలో అత్యధికం గా వరి పంటను సాగుచేస్తారు. ఈ సంవత్సరం కూడా వానాకాలం ప్రారంభంలోనే మంజీరా పరివాహక గ్రామాల పరిధిలో వరినాట్లు మొదలయ్యాయి. సంప్రాదాయానికి భిన్నంగా మొత్తం మగ కూలీలే వరినాట్లు వేస్తారు. 17మంది ఒక జట్టుగా ఉండి రోజుకు 6 నుంచి 7 ఎకరాల వరకు వరి నాట్లు వేస్తున్నారు. గంటకు ఎకరం చొప్పున వీరు వరి నాట్లు వేస్తుండడంతో రైతులు కూడా వీరికే మొగ్గు చూపుతున్నారు. వీరు ఉదయం 6 గంటలకే పొలానికొచ్చి సాయంత్రం 6గంటల వరకు నాట్లు వేస్తారు. గ్రామాల్లో కూలీలు అందుబాటులో లేక, మహిళలు ఉదయం 10 నుంచి 5 గంటల మధ్య పనిచేస్తుండడంతో మగ కూలీల వైపే మొగ్గుచూపుతున్నారు. ఉత్తర ప్రదేశ్, బీహార్ నుంచి వీరు జట్లుగా వస్తున్నారు. 17 నుంచి 20 మంది వచ్చి ఒకే దగ్గర ఉంటారు. వంట కలిసే చేసుకుంటారు. ఏజెంట్లు ఏ గ్రామానికి పంపిస్తే ఆ గ్రామానికి వెళ్తారు. ఆ గ్రామంలో వరి నాట్లు పూర్తికాగానే పక్క గ్రామాలకు వెళ్తారు. పూర్తిస్థాయిలో పనులు అయిన తర్వాతనే తిరిగి తమ రాష్ట్రాలకు వెళ్తారు. వీరికి రెండు నెలల పాటు ప్రతీరోజు పని ఉంటుంది. తమ రాష్ట్రాలలో తగినంతగా పనిలేకపోవడం వల్లనే ఇక్కడికి వస్తున్నామని తెలిపారు. కుటుంబాలను సొంత గ్రామాలలో ఉంచి వస్తున్నామని వారు తెలిపారు. తమకు అన్ని ఖర్చులు పోను నెలకు రూ.20వేల నుంచి రూ.30వేల మధ్య మిగులుతాయని తెలిపారు. వానాకాలంతో పాటు యాసంగి సీజన్‌లో కూడా వచ్చి వెళ్తామని అన్నారు.

మా రాష్ట్రంలో పనిలేకనే

మా గ్రామంతో పాటు రాష్ట్రంలో పని దొరకడంలేదు. ఇక్కడికి వస్తే 2 నెలల పాటు పని దొరుకుతుంది. రైతులు కూడా సహకరిస్తున్నారు. గడిచిన నాలుగేళ్లుగా ఇక్కడికి వచ్చి వరి నాట్లు వేసి వేళ్తున్నాం.

– అశోక్, కూలీ యూపీ

17 మంది జట్టుగా వచ్చాం

వర్ని మండలానికి 25 మందిమి జట్టుగా వచ్చాం. నిత్యం 6 నుంచి 7 ఎకరాలలో వరినాట్లు వేస్తున్నాం. సీజన్ ముగిసే వరకు ఉంటాం. చుట్టపక్కల గ్రామాలకు కూడా వెళ్లి నాట్లు వేస్తాం.

– తపన్, కూలీ యూపీ

ఆవులు, గేదెలకు టీకాలు వేయించాలి

పశు వైద్యాధికారి వెంకట్‌రాంరెడ్డి

నవ తెలంగాణ- కొండాపూర్

ప్రశ్న: పాడి పశువులకు ఇలాంటి జబ్బులు వచ్చే అవకాశం ఉంది..? నివారణకు మార్గాలు ఏమిటి..?

జవాబు: పాడిపశువులైన ఆవులు, గేదెలకు ప్రధానంగా వర్షాకాలం ప్రారంభంలో జబ్బ వాపు, గొంతువాపు వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. ఈ జబ్బులు పశువులకు ప్రాణంతకం. పశువుల రోగ బారిన పడిన తర్వాత ఇబ్బందులు పడకుండా రైతులు ముందస్తుగా పశువులకు టీకాలు వేయించాలి. జబ్బా వాపు, గొంతువాపు వ్యాధులు నివారణ కోసం టీకాలు ప్రభుత్వం ఉచితంగా ఇస్తుంది ఇస్తుంది. ఇప్పటికే చాలామంది రైతులు పశువులకు టీకాలు వేయించారు. టీకాలు వేయించని రైతులు వెంటనే ప్రభుత్వ పశు వైద్య ఆసుపత్రిలో టీకాలు వేయించాలి.

ప్రశ్న: గొర్రెలు మేకల పెంపకందారులకు ఎలాంటి సలహాలు, సూచనలు ఇస్తారు..?

జవాబు: గొర్రెలు మేకలకు కూడా వర్షాకాలం ప్రారంభం అవడంతో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంది ప్రధానంగా చిటుకు వ్యాధి,నీలినాలుక వ్యాధుల బారిన పడతాయి. దీనికి కూడా ప్రభుత్వం ఉచితంగా టీకాలు అందిస్తుంది. ముందస్తుగా రైతులు గొర్రెలకు మేకలకు టీకాలు వేయించాలి.

ప్రశ్న: పెంపుడు జంతువులను పెంచుకునే వారు ఇలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి..?

జవాబు: జంతువులు ఏవైనా మనిషిని కరిస్తే రాబిస్ వ్యాధి వచ్చే అవకాశం ఉంటుంది. ఈ వ్యాధి ఒకసారి వచ్చిందంటే అది మనిషి ప్రాణానికి ప్రమాదం.దీన్ని నివారణ కోసం పెంపుడు జంతువులైన పిల్లలు,కుక్కలు ఇతరుల పెంపుడు జంతువులకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం జూలై తేదీ ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా జులై న ఉచితంగా యాంటీ రాబిస్ టీకా అందిస్తుంది.దీనిని పిల్లల,కుక్కలు వంటి పెంపుడు జంతువులను పెంచుకునేవారు తప్పనిసరిగా ప్రతి సంవత్సరం అయిందికోవాలి.

ప్రశ్న: రైతులకు మీ నుండి ఎలాంటి సహకారం అందుతుంది..?

ఆవులు,గేదెలు,గొర్రెలు మేకలు వంటి ఏ జంతువు కైనా ఎలాంటి సమస్య ఉన్న తమ వద్దకు తీసుకొస్తే అవసరమైన చికిత్స అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. అవసరమైతే శాస్త్ర చికిత్స కూడా అందించే అవకాశం ఉంది. అవసరం మేరకు రైతుల పొలాల వద్దకు వచ్చి కూడా పశువులకు చికిత్స అందించేందుకు సిద్ధంగా ఉన్నాం.లు వేయించాలి.

ఖరీఫ్‌లో వరి సాగు అధికం

- సాగు విధానంలో సలహాలు, సూచనలు తప్పనిసరి
- తిమ్మాపూర్ రైతు వేదిక క్లస్టర్ అధికారి ఎం. చైతన్య

నవతెలంగాణ దుబ్బాక రూరల్



వర్షాలు ఆలస్యం కావడంతో ఖరీఫ్ సీజన్ పనుల్లో ఆలస్యమవుతుంది. జూలై చివరి వారంలో తొలకరి వర్షాలు కురవడంతో రైతన్నలు పంటల సాగు పనులు బిజీబిజీగా చేస్తున్నారు. పంటల సాగు ప్రారంభమవడంతో ఫర్టిలైజర్ షాపు యాజమాన్యులు ఎరువులు విత్తనాలతో అందుబాటులో ఉంచారు. ఇక దుబ్బాక మండల పరిధిలోని తిమ్మాపూర్ రైతు వేదిక క్లస్టర్ పరిధిలో తిమ్మా పూర్, పద్మనాభుని పల్లి, మర్రికుంట, హాసన్ మీరాపూర్, అప్పనపల్లి గ్రామాలు కలిపి 3600 ఎకరాల్లో మొక్కజొన్న, కంది, పత్తి, వరి, ఆరుతడి పంటలు సాగు చేయను న్నారనీ అధికారులు చెబుతున్నారు. ఐతే మొత్తం 1975 మంది రైతులు పనుల్లో నిమగ్నమయ్యారు. ప్రభుత్వాలు వ్యవసాయ రంగంలో రైతుల సంక్షేమం కోసం తీసుకువచ్చిన పథకాలు, సాగుకై రైతులకు ఇస్తున్న రాయితీలు, రైతుల కోసం బాధ్యతాయుతంగా పనిచేస్తూ .ఎప్పటి కప్పుడు క్లస్టర్ పరిధిలో రైతులకు సమాచారం చేరవేస్తున్న తిమ్మా పూర్ రైతువేదిక క్లస్టర్ అధికారి చైతన్య నవతెలంగాణతో మాట్లాడారు.

ప్రశ్న: క్లస్టర్ పరిధిలో ఎన్ని రకాల భూములు ఉన్నాయి? ఎంత విస్తీర్ణం సాగు అనుకూలం

జవాబు : నల్లరేగడి, ఎర్ర రేగడి, ఇసుక , సౌడు భూములు కలిపి మొత్తం 3600 ఎకరాల భూమి కలదు.

ప్రశ్న: ఎన్ని ఎకరాల్లో ఏ ఏ పంటలు రైతులు సాగు చేస్తున్నారు? ఏ పంట అధికం?

జవాబు: మొక్కజొన్న ,కంది(350 ఎకరాలు) వర్షాకాలంలో పత్తి (189 ఎకరాలు) వరి (2300 ఎకరాలు) సాగుపంటలతో పాటు ఆరుతడి పంటలపై రైతుల దృష్టి సారి స్తున్నారు.

ప్రశ్న: క్లస్టర్‌లో పామ్‌ఆయిల్ సాగు జరుగుతోందా..?

జవాబు: హాసన్ మీరాపూర్, అప్పనపల్లి, తిమ్మాపూర్ ,పద్మనాభుని పల్లి,మర్రికుంట గ్రామాల్లో మొత్తం 160 ఎకరాల్లో సాగు జరగాల్సి ఉంది అయితే ప్రస్తుతం 53 ఎకరాల్లో ఫామ్ ఆయిల్ సాగు ప్రక్రియ రైతులు చేస్తున్నారు .

ప్రశ్న : పామాయిల్ సాగుకు రైతులకు ఎంత మేరా రాయితీ సబ్సిడీలు ప్రభుత్వం అందిస్తోంది.?

జవాబు: పామాయిల్ పంట సాగు కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. అందుకు అనుగుణంగా మొక్కలు, డ్రిప్పుల పై సబ్సిడీ రాయితీలు కల్పిస్తున్నాం. ఎస్సీ ఎస్టీ రైతులకు 100 శాతం, బిసి, ఓసి, మైనారిటీ రైతులకు రాయితీ సదుపాయాలు ఉన్నాయి. ప్రభుత్వం పామాయిల్ మొక్క ను ఒక రైతుకు 20 రూపాయలకే అందిస్తోంది. బయట ఈ మొక్క ధర రూ.200లకుపైగా ఉంటుంది.

ప్రశ్న: రైతుబంధు లబ్ధిదారుల సంఖ్య ఎంత?

జవాబు: తిమ్మాపూర్ రైతువేదిక వారిలో 1858 మంది రైతులు రైతుబంధు లబ్ధిదారులు.

ప్రశ్న: వర్షాకాలంలో ఎంత మేరకు పెట్టుబడి సహాయం అందింది, ఇంకా ఏమైనా మిగులు ఉందా?

జవాబు: మొత్తం రూ..ఒక కోటి 83 లక్షల 26 వేల 596 అందాల్సి ఉంది అందులో ఒక కోటి 52 లక్షల 90 వేల 893 రూపాయలు రైతుల ఖాతాలో జమ అయ్యాయి. ఇంకా 57 లక్షల 35 వేల703 అందాల్సి ఉంది.

ప్రశ్న: వెదజల్లే పద్ధతిలో రైతులకు అవగాహన కల్పిస్తున్నారా... మీ క్లస్టర్ పరిధిలో ఎంతమంది రైతులు ఈ పంట సాగు చేస్తున్నారు.?

జవాబు: ప్రభుత్వం రైతులకు వెదజల్లే పద్ధతి పై కల్పించే కార్యక్రమంలో మేము భాగస్వామ్యం అవుతున్నాం. ఈ పద్ధతిలో రైతులకు ఎదురయ్యే సమస్యలపై ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు అందిస్తున్నాం. మా క్లస్టర్ పరిధిలో ఇద్దరు రైతులు హాసన్ మీరాపూర్ గ్రామానికి చెందిన రైతురాజిరెడ్డి (3 ఎకరాలు), తిమ్మాపూర్ గ్రామానికి చెందిన రైతు మర్కంటి నరేష్ 2 ఎకరాలు సాగు చేస్తున్నారు.

సాగు ముమ్మరం.. రైతు ముఖాల్లో సంతోషం

నవ తెలంగాణ- గజ్వేల్



వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పంటల సాగు ముమ్మరంగా సాగుతుంది. దీంతో రైతు ముఖాల్లో సంతోషం వ్యక్తం అవుతోంది. గజ్వేల్, ములుగు వ్యవసాయ సబ్ డివిజన్లో పత్తి, మొక్కజొన్న, వరి పంటలు, అంతర్గత పంటలు, ఇతర పంటలు ముమ్మరంగా సాగు చేస్తున్నారు. ఇంతకాలం వర్షానికి ఎదురుచూసిన రైతులు గత వారం పది రోజులుగా వర్షాలు తో రైతులు పంట పొలాల్లోనే నిమగ్నమయ్యారు. గజ్వేల్ నియోజకవర్గం లో ప్రత్యక్షంగా, పరోక్షంగా, నీటి లభ్యత ఆధారంగా సాగు విస్తీర్ణం పెరుగుతుంది. అధికంగా రైతులు వరి సాగు పై ఆసక్తి పెంచుకుంటున్నారు. వరి సాగు తర్వాత పత్తిని సాగు చేసేందుకు రైతులు ప్రయత్నాలు చేస్తున్నారు. బోరు బావుల ఆధారంగా రైతులు ఇతర పంటలపై మొగ్గు చూపుతున్నారు. రెవిన్యూ, ఇరిగేషన్, విద్యుత్ శాఖ అధికారులు గ్రామ గ్రామాల్లో సాగు అంచనాలు వేస్తున్నారు. ప్రస్తుతం గజ్వేల్ డివిజన్లో పత్తి మొదటి దశలో ఉన్నది 80 వేల ఎకరాల్లో పత్తిని సాగు చేసినట్లు అధికారులు అంజనవేశారు. వరి నాట్లు ముమ్మరంగా సాగుతున్నప్పటికీ 20. ఎకరాల్లోనే ఇంకా కొనసాగుతుందన్నారు. మొక్కజొన్న సైతం 70 వేల ఎకరాల పైగా సాగు చేస్తున్నారని అధికారుల అంచనా వేశారు. మిగతా పంటలు కూడా రైతులు సాగు చేస్తున్నారని అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేస్తున్నారు. ,ములుగు వ్యవసాయ డివిజన్లో ఎక్కువ శాతం కూరగాయలు పంటలపై కూడా ఆసక్తి చూపుతున్నారు. వర్గల్, ములుగు జగదేపూర్ తదితర మండలాల్లో కూడా ఈ అవకాశం ఉందని అధికారులు అంటున్నారు. సిద్దిపేట జిల్లాలో 7 లక్షల సాగు విస్తీర్ణం ఉండగా 5.51 లక్షల ఎకరాల్లో పంట సాగు చేసే అవకాశం ఉంది. ఒక బోరుల కింద 2.85 లక్షల సాగు చేస్తారని1 అధికారులు అంచనా వేస్తున్నారు. సిద్దిపేట జిల్లాలో 1.06,793 బోరులు ఉండగా, వాటి కింద 2.85,305 ఎకరాలు, 22,165 బావులు ఉండగా 72,798 ఎకరాలు, కెనాల్ కింద 8,731 ఎకరాలు, 2,200 చెరువుల కింద 27,532 ఎకరాలు, వర్షం మీద ఆధారపడ్డ 1,56,845 ఎకరాల్లో పంటలు సాగుతున్నాయి. దీంతో రైతులు పంటల సాగుపై ముమ్మరంగా దృష్టి పెట్టి సాగు చేస్తున్నారు. గజ్వేల్ ములుగు వ్యవసాయ డివిజన్లో పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. నిత్యం వర్షం కురుస్తుండడంతో వరి నాటు ముమ్మరంగా వేస్తున్నారు.

పంట అంచనా వేస్తున్నాం

గజ్వేల్ వ్యవసాయ సబ్ డివిజన్ లో పంటలు అంచనా వేస్తున్నాం. వర్షాలు లేటుగా కురవడం వల్ల రైతులు సాగుపై ఆందోళన చెందారు. వర్షాలు కురుస్తులంతో వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. పత్తి, మొక్కజొన్న, వరి, కూరగాయల పంటలు ముమ్మరంగా రైతులు సాగు చేసుకుంటున్నారు. రైతులకు లోటు పాటు లేకుండా విత్తనాలు, ఎరువులు, ఫర్టిలైజర్ అందుబాటులో ఉంచాం. జిల్లా వ్యవసాయ అధికారుల ఆదేశాలను పాటిస్తూ ముందుకు వెళ్తూ రైతులకు పలు సూచన సలహాలు ఇస్తున్నాం.

- బాబు నాయక్, గజ్వేల్ ఏడీఏ

సమగ్ర సస్య రక్షణతో అధిక దిగుబడులు

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

పర్యావరణ సమతుల్యం దెబ్బతినకుండా పైరులపై వచ్చు వివిద చీడపీడలను ఎప్పటికప్పుడు అంచనాలు వేసి, పంటలకు ఏ విధమైన నష్టం వాటిల్లకుండా తక్కువ ఖర్చుతో సేద్యపద్ధతుల ద్వారా ,యాంత్రిక పద్ధతుల ద్వారా, జీవ నియంత్రణ పద్ధతుల ద్వారా చివరిగా సస్యరక్షణ మందులు వాడి అధిక దిగుబడులు సాధించవచ్చు. మరొక విధంగా చెప్పాలంటే పర్యావరణాన్ని దృష్టిలో వుంచుకొని పైరులలో అధిక దిగుబడులు సాధించటంలో హాని చేయు చీడపీడలను నష్ఠపరిమితి స్థాయి దాటకుండా నియంత్రిస్తూ పైరుకు మేలు చేయు పురుగులను రక్షింకొనుటకు అనుసరిం చే విధానమే సమగ్ర సస్యరక్షణ. పురుగుల సహజ శత్రువులను కాపాడేందుకు, క్రిమిసం హారక పురుగు మందుల వాడకాన్ని, పంట సాగు ఖర్చు తగ్గించేందుకు, వాతావరణ సమ తుల్యాన్ని కాపాడటం తో పాటు నాణ్యమైన ఆరోగ్యవంతమైన పంటలను పండించేందుకు. చీడపీడలలో పురుగు మందుల ను తట్టుకునే శక్తి పెరగకుండా ఉండేలా, పంటరకాలలో చీడపీడలకై ఉండే నిరోదక శక్తి తగ్గకుండా చూస్తుంది. రసాయనిక పురుగు మందులు చల్లుటం వల్ల చనిపోగా మిగిలిపోయిన పురు గుల సంతతి వృద్ధి చెందకుండా ఉంటుంది. రసాయన మందుల తో మనుషులకు వచ్చే క్యాన్సర్, కళ్ళజబ్బులు, జీర్ణాశయములో వచ్చే గడ్డలు, చర్మ, గుండె సంబంధమైన రోగాలను తగ్గించడానికి సమగ్ర సస్రక్షణ ఉపయోగపడుతుంది.



యాంత్రిక పద్ధతులు :

- గుడ్లు, లార్వా, ప్యూపాలను నాశనం చేయాలి
- నారుమల్లలో వలవేసి రసం పీల్చేపురుగుల నుండి నారును కాపాడాలి
- కిరోసిన్ కలిపిన నీటిని మొక్కక్రింద ఉంచి మొక్కను కదిలించడం ద్వారా పెద్ద పురుగులను తొలగించవచ్చు
- పొలం చుట్టూ కందకం తవ్వాలి
- అవసరాన్ని బట్టి వివిధ ఎరలను వాడాలి

రసాయన మందులు వాడకం : రసాయన మందులు సమగ్ర సస్యరక్షణలో చివరి దశలో వాడుకోవడం జరిగింది. పురుగులపై పనిచేయు విధా నాన్ని బట్టి పురుగు మందులను ఉదర, స్పర్శ సంబంధమైన అంతర్వాహిక మందులుగా విభజించారు. తక్కువ ఖర్చుతో పురుగులను అదుపులో ఉంచవచ్చు ను.సహజ శత్రువులను, వాతావరణ సమతుల్యత కాపాడవచ్చు. **కంది సమగ్ర సస్యరక్షణ :** కందిలో పూతకు ముందు పచ్చదో మ, దీపపు పురుగులు, ఆకుము డుత, పెనుబంక పూత దశలో కాయ తొలుచు పురుగులు వచ్చి తీవ్రమైన నష్టాన్ని కలు గజేస్తూ ఉంటాయి. విత్తిన దాదాపు నెలరోజుల నుంచి ఆకు పచ్చ పురుగు తా కిడి కనపడుతుంది. ఈ పురుగులు కొమ్మ ల చివర్ల ఆకులలో ఉన్న రాసాన్నిపీల్చి తింటాయి. లేథ కొమ్మల చివర్లను ఆశించడం వలన పైరు ఎదుగుదల లోపిస్తుంది. పేనుబంక పెద్ధపురుగులు గుంపులుగా చేరి కొమ్మలు ,ఆకులు, పూతకాయలనుంచి రసాన్ని పీలుస్తాయి. దీనివలన మసితెగులు సోకి ఆకు,పూత, కాయలు నల్లగా మారి తరువాత తాలు గింజలు ఏర్పడతాయి. శెనగపచ్చ పురుగు పూత,పిందె కాయలపై తెల్ల గ్రుడ్లను పెడుతుంది. గుడ్లనుంచి పిల్ల పురుగులు బయటకు వచ్చి ఆకు పత్ర హరితాన్ని, మొగ్గలను, పిందెలను తింటాయి. మచ్చలపు రుగు, కాయతొలిచే ఈగ కంది పంటకు తీవ్రమైన నష్టాన్ని కలుగజేస్తాయి.

సమగ్ర సస్య రక్షణ చర్యలు : కంది పంట తెగులు, పురుగుల తాకిడికి తట్టుకొనె ఐ.సి.పి.ఎల్-8863, లక్ష్మి పి-ఆర్-జి-100,- ఎల్-ఆర్-జి30 రకాలను ఏక పంటలో అంతర పంటల సరళిలో గాని ఎన్నుకోవాలి.కంది పంటను ఒకేప్రాంతంలో ఒకే రకాన్ని, వీలైనంత తక్కువ సమయంలో విత్తుకోవటంవల్ల శనగపచ్చ పురుగు తాకిడి తగ్గుతుంది. కందిలో మధ్యకాలిక రకాలను విత్తినపుడు జొన్న,పెసర, మినుములను అంతర పంటగా వేస్తే శనగపచ్చ పురుగు, మచ్చలపురుగు, పెంకు పురుగు తాకిడి తక్కువగా ఉంటుంది. పంట లోపలి వాతావర ణం ముఖ్యంగా సహజ శత్రువులు పెరగటానికి దోహదపడుతుంది. పొలంలో ఎకరానికి 6-7 పక్షి స్టావరాలను ఏర్పాటు చేయటం వల్ల మైనాలు, కాకులు, కొంగులు వచ్చి పురుగులను వీటి కోసం టీ ఆకారంలో ఉండే కర్రలను పంట ఎత్తుకంటే ఎక్కువగా ఉండేటట్లు పూత దశ కంటే ముందు ఏర్పాటు చేయాలి. లింగాకర్షక బుట్టలలో ఎకరానికి 2 చొప్పున అమర్చడంవలన శనగపురుగుల ఉనికిని గుర్తించవచ్చు.

- జి.సుష్మ, హుస్నాబాద్ ఏఈవో

మిశ్రమ వ్యవసాయం కనుమరుగు

నవతెలంగాణ - ఝరాసంగం

తల్లి భూదేవి చల్లగా చూస్తే అన్నం ము ద్దకు కరువే లేదని రైతు ఆత్మవిశ్వాసంతో ప్రక టించేవాడు. ఇది గతం.. ఇప్పుడు నాలు గెద్దైకరాలున్న సన్నకారు రైతుల నుంచి పదుల ఎకరాల మోతుబరులు కూడా సాగులో తగిలిన దెబ్బలకు నవనాడులు కుంగిపోయే జవసత్వా లు కూడగట్టుకోవడానికి నానా పాట్లు పడుతు న్నారు. వ్యవసాయం వ్యాపార పరమార్ధమ య్యాక పరిస్థితి మారింది. ఒక వైపు వ్యాపా రుల మాయాజాలం, మరో వైపు పగబట్టి ప్రకృతి కొట్టిన దెబ్బలకు కుంగిపోతున్నా రు.లాభాల సంగతి దేవుడెరుగు బతుకు గడిస్తే చాలనుకునేటట్లు మిగిలారు కర్షకులు. మరోవైపు మన్ను నుంచి అన్నం తీసిన చేతులు మట్టి పనులు చేయడానికి వలసబాట పడుతున్నాయి. మార్కెట్ లక్ష్యంగా సాగు మొదలు పెట్టిన నాటి నుంచే రైతులకు కష్టాలు మొదలయ్యాయి. ఎండా, వానలను లెక్కచేయకుండా ఆరుగాలం శ్రమించే రైతన్న.. కష్టానికి తగిన ఆదాయం



పొందాలంటే.. సాగులో వినూత్న పద్ధతులు అవలంబించాలి. ఒకే పంటకు పరిమితం కాకుండా ఉన్న భూమిలో సమీకృత వ్యవసాయం విధానంలో వీలైనన్ని ఎక్కువ పంటలు పండించాలి. ఈ పద్ధతికి సహజ సేద్యం విధానాలను జోడిస్తే%ొా% పెట్టుబడి తగ్గి లాభాలు దక్కుతాయి. ఒకప్పుడు రైతులందరూ పంటలతో పాటు పాడిపశువులు, గొర్రెలు, మేకలు, కోళ్ళు పెంపకం చేపట్టి ఖచ్చితమైన ఆదాయాన్ని పొందేవారు. అయితే వివిధ కారణాల దృష్ట్యా పశుసంపద లేని వ్యవసాయాన్ని రైతులు చేపడుతున్నారు. అంతే కాకుండా ఒకే పంటను సాగుచేస్తూ దిగుబడి రాక నష్టపోతున్నారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు మారాయి. వర్షం అనుకున్న సమయానికి కావాల్సినంత కురవడం లేదు. కమతాలు కూడా చిన్న చిన్నవిగా అయిపోయి ఆశించిన స్థాయిలో ఆహార భద్రత , ఆదాయం లభించడం లేదు. మారుతున్న కాలాను గుణంగా వ్యవసాయం అనుబంధ రంగాలను ఎన్నుకొని కలగలుపుగా వ్యవసాయం చేపట్టాలి. ఇందులో ఒక వ్యవస్థ నుండి లభించే ఉత్పత్తులు, వ్యర్థాలు మరో వ్యవస్థకు వనరులుగా మారి పెట్టుబడులుగా ఉపయోగపడుతాయి.

తగ్గిన పప్పు ధాన్యాల సాగు : ప్రధానంగా ఖరీఫ్ లో వర్షాధారంగా గత కొన్ని సంవత్సరాల క్రితం నుండి పత్తి పంటను నమ్ముకుని అన్నదాతలు ముందుకు వెళ్తున్నారు. మొక్కజొన్న తోపాటు కంది, సోయా లాంటి పంటలు సాగు చేస్తున్న అధిక మొత్తంలో పత్తి పంట సాగు చేస్తుంటారు. మండలంలో ప్రస్తుత ఖరీఫ్ కు 25 వేల నుంచి 27 వేల ఎకరాలల్లో పత్తి పంట సాగు కానున్నట్లు వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. సకాలంలో వర్షాలు కురిస్తే పత్తి,సోయా సాగు మరింత పెరిగే అవకాశం కూడా లేకపోలేదు. గత సంవత్సరం రైతుల నుండి సోయా విత్తనాలకు మంచి డిమాండ్ ఉన్న సబ్సిడీపై ఇవ్వలేకపోయారు.దీంతో కొంతమంది రైతులు సబ్సిడీ విత్తనాలు కాకుండా బయట మార్కెట్లో కూడా కొనుగోలు చేశారు. వాణిజ్యపరంగా పత్తి పంటకు మంచి డిమాండు పెరగడంతో మండలంలో అత్యధికంగా పత్తి పంటను సాగు చేసేందుకు రైతులు మొగ్గు చూపుతున్నారు. అంతేకాకుండా ప్రతి సంవత్సరం పత్తి పంటను రైతులు పెంచుతూ వస్తున్నారు తప్ప తగ్గించే ప్రయత్నాలు కనిపించడం లేదు. దీంతో పప్పు ధాన్యాల సాగు అనేది నానాటికి తగ్గుతూ వస్తుంది.

అమ్మపోతే అడవి.. కొనపోతే కొలిమి

నవతెలంగాణ-మెదక్
ప్రాంతీయ ప్రతినిధి



సిద్దిపేట జిల్లాలో రైతుల పరిస్థితి చూస్తుంటే అమ్మపోతే అడవి కొనపోతే కాలిమి అన్నట్టుగా ఉన్నది. సిద్ధిపేటలో ఒక ఇంటిగ్రేట్ మార్కెట్, పత్తి మార్కెట్ రెండు మార్కెట్లు ఉన్నాయి. ప్రధానంగా ఇంటిగ్రేడ్ మార్కెట్లో ఈ రోజు వరకు ఏ ఒక్క కూరగాయల రేట్లు అర్రా సు పాట అనేది కరువు అయిపోయింది. రైతులు ఆరు కాలం కష్టపడి శ్రమించిన తీరా మార్కెట్ తీసుకు వచ్చిన తర్వాత ఆర్తి దారు కొనుగోలు గారు ఇద్దరు మధ్యలో ధర నిర్ణయించుకొని రోజు రైతాంగానికి తూతు మంత్రంగా ధర నిర్వహించి ఆ డ బ్బులు కూడా ఏ రోజు ఆరోజు రాకుండా రెండు రోజులకు మూడు రోజులకు ఇ స్తున్న పరిస్థితి కనబడుతున్నది. సిద్దిపేట పత్తి మార్కెట్ ఇది పేరుకే మాత్రం పత్తి మార్కెట్.. ఇందులో పత్తి కొనుగోలు చేయరు ఈ పత్తి మిల్లర్ల దగ్గరికి పోయి మిల్లర్లు చెప్పిన ధరకు అమ్ముకోవాల్సి వస్తుంది. కనీస మద్దతు ధర కంటే 400 నుంచి 500 తగ్గిస్తారు. ఆహార ధాన్యాలు మార్కెట్కు తీసుకొస్తే ఏ ఒక్క ఉత్పత్తి పంటలకు మార్కెట్ నుంచి కనీస మ ద్దతు ధర అనేది రాకపోవడం బాధా కరం. సిద్దిపేటలో మార్కెట్ వచ్చినాక రైతుల పరిస్థితి చాలా ఇబ్బందికరంగా ఉన్నది. ప్రభుత్వాలు కూడా అప్పుడప్పుడు మేము కొనుగోలు చేస్తున్నామని చెప్తున్నా పంట కోత సమయానికి తీరా మార్కెట్కు తీసుకొస్తే నీ పంట ఆన్లైన్‌లో నమోదు కాలేదని రైతులను ప్రైవేటు వ్యాపారస్తుల దగ్గరికి పోతున్న పరిస్థితి సిద్దిపేటలో ఎక్కువగా ఉన్నది. మన సిద్దిపేటలో ఆయిల్ ఫేడ్ వారు పొద్దుతిరుగుడు కొనుగోలు చేస్రు. చాలామందికి మార్కెట్కి తీసుకు వచ్చినాక తాలు తేమ రెండు తొలగించిన తర్వాత నీ పేరు ఆన్లైన్లో నమోదు చేసుకోలేదని ప్రైవేటు వ్యాపారస్తు దగ్గరికి పోయే అమ్ముకోవడం జరిగినది, ఒక సీజన్లో దాదాపు పదిహేను వేయుల కింటల్లా సన్ ఫ్లవర్ ను కనీస మాత్రం ధర 6,400 ఉంటే ప్రైవేట్ వ్యాపారుల దగ్గర నాలుగు వేలకు అమ్ముకొన్నారు. పాలకులు వ్యాపారస్తులు అధికారులు కుమ్మక్కై రైతులను నిలువు నా ముంచుతున్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలు అమలు చేస్తోంది. సిద్దిపేట జిల్లాలో ఈ మధ్యలో పట్టు రైతులను అనేక విధాలుగా ప్రోత్సహిస్తున్నారు. పట్టు రైతులకు ఇన్సెంటి అనేది రాకుండా పోయింది. షెడ్లకు రెండు లక్షల 50 రూపాయలు ఇస్తానని చెప్తుండ్రు ఒక్కొక్క షెడ్డు ఖర్చు మినిమం 10 నుంచి 12 లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది. పామాయిల్ రైతులను ప్రోత్సహిస్తున్నారు. పామ్ ఆయిల్ తోటలు ప్రభుత్వం అడ్వర్టైజ్ చేసే ముందు తన్ను 10 క్వింటాలకు రూ.2 వేల నుంచి రూ.2200 కనీస మద్దతు ధర ఉన్నది. తోటలు పెట్టి రెండు సంవత్సరాలు కాబోతుంది. పామాయిల్ టన్ను ధర రూ.1300కు పడిపోయింది. కనీస మద్దతు ధరల చట్టం లేకపో వడం.. జిల్లాలో పాల రైతుల పరిస్థితి చూసినట్టయితే వేదికల మీద ప్రభుత్వ మేం ఇన్సిడెంట్ ఇస్తున్నామని చెప్తుంది. ప్రోత్సాహకం అవసరం లేదు మా పాల ధర నిర్వహించాలి. రైతులకు చెప్పకుండానే పెట్టుబడి విధానాన్ని అమలు చేసినట్టు కనబడుతున్నది.

– చల్లారపు తిరుపతిరెడ్డి, తెలంగాణ రైతు సంఘం సిద్దిపేట జిల్లా

జీలుగ సాగుతో అధిక లాభాలు

నవతెలంగాణ-మర్కుక్

రైతులు తమ పొలాలలో జీలుగు విత్తనాల సాగుతో నేల భౌతిక స్థితి (నేల ఆకృతి) మెరుగుపడి, భూమి గుల్లగా మారి నేలలోనికి నీరు ఇంకే గుణం పెరుగుతుందని మర్కుక్ వ్యవసాయాదికారి డా.టి.నాగేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాలలో జీలుగ సాగు వేసిన రైతుల పంట పోలాలలో క్షేత్రస్థాయి సందర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేలలో సేంద్రియ పదార్థం వేయడం వల్ల సూక్ష్మ జీవులు వృద్ధి చెంది , జీవ రసాయనిక చర్యల వలన నేల సారం పెరగడమే కాక, నేల సంపూర్ణ ఆరోగ్యాన్ని సంతరించుకుని ఉత్పాదకత సామర్థ్యాన్ని పెంచుకుంటుందన్నారు. నేలలో క్లిష్ట (లభ్యం కాని) రూపం లో ఉన్న అనేక పోషకాలను లభ్య రూపం లోకి మారుస్తాయన్నారు. భూమిలో రసాయన ఎరువులు వేసినప్పుడు వాటి లభ్యత పెరగడానికి హరిత ఎరువులు ఉపయోగపడతాయన్నారు, కలుపు మొక్కలు పెరగకుండా నివారిస్తాయన్నారు. చౌడు భూముల పునరుద్ధరణకు ఉపయోగపడతయని,ఎకరానికి 12 నుండి 15 కిలోల విత్తనం అవసరం అని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ,రజినీకాంత్,విష్ణు వర్ధన్, రైతులు, తదితరులున్నారు.



రైల్వే రేక్‌పాయింట్‌తో తీరిన ఎరువుల కష్టాలు

- మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ- గజ్వేల్

రైల్వే రేక్‌పాయింటుతో రైతులకు ఎరువుల కష్టాలు తీరాయని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. నవ తెలంగాణతో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గజ్వేల్ నియోజకవర్గంలో ఎరువులు, ఫర్టిలైజర్, విత్తనాలకు ఎలాంటి కొరత లేదని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి హరీష్‌రావు ప్రత్యేక దృష్టితో గజ్వేల్ రైతులతోపాటు గజ్వేల్ నియోజకవర్గం చుట్టూ ఉన్న జిల్లాలకు సైతం ఎరువుల సరఫరా సులభంగా మారిందన్నారు. గజ్వేల్ రేకు పాయింట్ ద్వారా26700 టన్నుల యూరియాను, 3880 టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 309 టన్నుల డిఏపి సరఫరా చేసినట్లు ఆయన తెలిపారు. రైతులకు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని, రైతులకు రుణమాఫీ, రైతు బంధువు, రైతు బీమా పథకం అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు.

103

రైతు బీమా దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని ధర్మారం గ్రామంలో సర్పంచ్ ఊట్ల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు బీమా దరఖాస్తులను ఏఈఓ రాకేష్ స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన రైతులు 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల లోపు వయసుగల వారందరూ రైతు బీమా పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతు బీమా చేసుకున్న రైతులు ఏదైనా కారణాల చేత సహజ మరణం పొందినా నామినీ పేరు మీద రూ.ఐదు లక్షలు వారం రోజుల్లోనే వారి ఖాతాలో జమ అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతుబంధు సమితి అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు

రైతాంగ సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ- కొండాపూర్

రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఎరువులు, యూరియా ఉచితంగా సరఫరా చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కూరాకుల రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వలన రైతాంగం చాలా సమస్యలను ఎదుర్కొంటోందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నల్ల చట్టాలను తేవాలని చూస్తుందన్నారు. వ్యవసాయాన్ని కార్పొరేట్ చేయాలని బహుళజాతి సంస్థలకు అప్పగించాలని కుట్ర చేస్తుందన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారస్ ప్రకారం రైతన్న సగటు పెట్టుబడి నిర్ణయం చేసి దానికి అదనంగా 50 శాతం కలిపి గిట్టుబాటు ధర నిర్ణయం చేయాలన్నారు.

రైతులు అనేక కష్టాలను ఎదుర్కొని పంటలు పండిస్తే మద్దతు ధర కల్పించకపోవడంలో పాలకులు విఫలమయ్యారని ఆరోపించారు. గత్యంతరం లేక రైతులు మధ్య దళారులను ఆశ్రయిస్తున్నారన్నారు. జిల్లాలో ప్రతి ఎకరాకు నీళ్లు అందించడంలో అధికారులు ప్రజాప్రతినిధులు పూర్తి విఫలమయ్యారని తెలిపారు. ప్రభుత్వం రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చిన బ్యాంకులో వడ్డీ కింద జమ చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. బంగారు తెలంగాణలో రైతులు ఆత్మహత్యలు కొనసాగడం సిగ్గుచేటన్నారు. లక్షల కోట్ల రూపాయలు రుణాలు తీసుకొని పారిపోతున్న బడా కార్పొరేట్ సంస్థల్లో వ్యక్తులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేస్తామన్నారు.

సస్యరక్షణ కోసం సమగ్ర యాజమాన్య పద్ధతులు

- నవతెలంగాణతో వ్యవసాయాధికారి ఝాన్సీ

నవతెలంగాణ-వెల్దుర్తి

వివిధ రకాల పంటల సాగు విషయంలో సస్య రక్షణ, సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి రైతుల్లో అవగాహన పెంచేందుకు కృషి చేస్తున్నామని మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ అన్నారు. ఖరీఫ్ సీజన్ సందర్భంగా ఆమె నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆమె మాటల్లో... వెర్దుర్తి మండలంలో 19 వేల ఎకరాల్లో వరి, 30 ఎకరాల్లో మొక్కజొన్న, 70 ఎకరాల్లో కూరగాయలు, 15 ఎకరాల్లో వేరుశనగ, 23 ఎకరాల్లో సోయ సాగువుతున్నాయి. ఫర్టిలైజర్స్, పీఎసీఎస్ కేంద్రాల ద్వారా అందజేయబడుతున్నాయి. మండలంలో వరి పంటే ప్రధానంగా సాగువుతోంది. వరి సాగు విషయంలో పలు అంశాల పట్ల వ్యవసాయ అధికారి సూచనలు, సలహాలు ఇలా ఉన్నాయి. వరి సాగు విషయంలో ప్రత్యేక పరిస్థితులకు అనుకూలమైన రకాలు ఎంచుకోవాలి. ముంపు ప్రాంతాలకు స్వర్ణసబ్-1, ఎండాకు తెగులు ప్రాంతాలకు ఆర్‌పీ బయో 226, చవుడు నేలలకు సోమశిల, వికాస్, దీప్తి రకాలు మేలు.



విత్తన శుద్ది : విత్తన శుద్ధి ద్వారా తక్కువ ఖర్చుతో విత్తనం నుంచి పంటకు వ్యాపించే తెగుళ్లను సమర్ధవంతంగా నివారించవచ్చు. ఒక కిలో విత్తనానికి 3.0 గ్రా.కార్బండిజమ్ కలిపి పొడి విత్తన శుద్ధి చేయాలి. లేదా 1 గ్రా. కార్బండిజమ్ ఒక ఒక లీటర్ నీటిలో కలిపి ఆ ద్రావణంలో విత్తనాన్ని 24 గంటలు నానబెట్టి తడి విత్తనశుద్ధి చేయాలి.

నారుమడి తయారీ : నారుమడిలో విత్తనం వేయుటకు 10-12 రోజుల ముందు బాగా దున్ని కలుపు లేకుండా చేసి చదును చేయాలి. నీరు పెట్టడానికి, తీయడానికి కాలువలు ఏర్పాటు చేయాలి. ప్రతి 5 సెంట్లు నారుమడికి పశువుల ఎరువుతో పాటు 2 కిలోల నత్రజని, ఒక కిలో బాస్వరం, ఒక కిలో పొటాష్ కల్గిన ఎరువులు వేయాలి. ప్రతి సెంటు నారుమడికి 4-5 కిలోల మొకల కట్టిన విత్తనాన్ని చల్లాలి. నారు తీయడానికి వారం రోజుల ముందు ప్రతి 5 సెంట్లు నారుమడికి 80 గ్రా. 3. జి కార్బోఫ్యూరాన్ గుళికలు వేయాలి. చలి కాలంలో రాత్రిళ్లు బరకాల ద్వారా నారును కాపాడుకోవాలి.

పొలంతయారీ, నాట్లు వేయుట : పంట పొలాన్ని నాటుటకు 10-15 రోజుల ముందు దమ్ము చేసి చదునుచేయాలి. - దిగుబడి ముఖ్యంగా నారు వయస్సు, మొక్కల సాంద్రత మీద ఆధారపడి ఉంటుంది.- స్వల్పకాలిక రకాలు(25 రోజులు) మధ్య కాలిక రకాలు(30 రోజులు) దీర్ఘకాలిక రకాలు 35 రోజుల వయస్సు గల నారును నాటాలి.

మొక్కల సాంద్రత : స్వల్పకాలిక రకాలు 66 కుదుళ్లు/చ.మీ, మధ్య కాలిక రకాలు 44 కుదుళ్లు/చ.మీ, దీర్ఘకాలిక రకాలు 33 కుదుళ్లు/చ.మీ ఉండాలి. కుదురుకి 2-3 మొక్కలు, పైపైన నాటుట వలన పీలకలు బాగా పెట్టి అధిక దిగుబడులు పొందవచ్చు. ప్రతి 2 మీటర్లకు 20 సె.మీ కాలి బాటు తీయుట వలన దోమపోటు ఉధృతి పెరగకుండా ఉంటుంది. సస్యరక్షణ, ఎరువులు వేయటానికి అనుకూలంగా ఉంటుంది.

ఎరువుల యాజమాన్యం : పచ్చిరొట్ట పైరులు: జనుము, జీలుగ, పిల్లిపెసర మొదలైన పైర్లు పెంచి భూమిలో కలియదున్నుట వల్ల రసాయన ఎరువుల మీద ఖర్చు తగ్గించవచ్చును. సూక్ష్మ పోషక లోపాలను అరికట్టవచ్చు. పైరుకు చీడపీడలను తట్టుకునే శక్తి పెరుగుతుంది. భూమిలో ఎక్కువ తేమ నిల్వ ఉండవచ్చును. కలుపును నివారించవచ్చు. పంట నాణ్యత పె రుగుతోంది. పశువుల ఎరువు ఎకరానికి 4 టన్నులు వేయాలి. భూసార పరీక్షను బట్టి సిఫారసు చేసిన ఎరువులను నిర్ధారించాలి. పంట నాణ్యత పెరుగుతుంది. భాస్వరం, భాస్వరం కల్గిన కాంప్లెక్స్ ఎరువులను పై పాటుగా వేయరాదు. నత్రజని ఎరువులు బురద పదునులో వేసి తర్వాత నీరు పెట్టాలి. యూరియా చల్లిన 48 గంటల తర్వాత పొలంలో తప్పనిసరిగా నీరు పెట్టాలి.

నీటి యాజమాన్యం : పైరు నాటిన వెంటనే పొలంలో 5 సె.మీ లోతు నీరు ఉంచాలి. ఈ విధంగా 3-4 రోజులు ఉంచినందు వల్ల నారు ఎండ వేడిమికి ఎండిపోకుండా త్వరగా నిలదొక్కుకొని మూన తిరగుతుంది. పిలకలు వేయు దశ నుంచి అంకురమేర్పడు దశ వరకు పొలంలో 2 సెం.మీ కంటే ఎక్కువ నీరు ఉండకూడదు. వరి పైరుకు వెన్ను అంకుర్పాణ, చిరుపొట్ట, పూత, వెన్నుపాలు పోసుకొను దశలు తేమకు సున్నత దశలు ఈ దశలలో పొలంలో 5. సెం.మీ నీరు ఉండేటట్లు చూడాలి. వెన్ను పుపు వర్ణంగా మారే దశ నుంచి నీరు పెట్టనవసరంలేదు. పొలాన్ని ఆరు బెడితే పైరు పరిపక్వత వేగంగాను, సమా నంగాను ఉంటుంది.

కులుపు నివారణ : పైరు నాటిన రోజు నుంచి 40 రోజుల వరకు పొలంలో కలుపు లేకుండా జాగ్రతలు తీసుకోవాలి. పైరు నాటిన 3-5 రోజుల వ్యవధిలో, బ్యూటాక్లోర్ 1.25 లీ/ఎకరానికి లేదా ప్రిటిలాక్లోర్ 0.5 లీ/ఎకరానికి, అనిలోఫాస్ 0.5 లీ/ఎకరానికి, అక్సాడయార్జిల్ 35 గ్రా./ఎకరానికి, 20 కిలోల పొడి ఇసుకలో కలిపి పొలంలో పలుచగా నీరు ఉంచి చల్లాలి. నాటిన 10-20 రోజులకు పైరజోసల్ఫ్యూరాన్ 80 గ్రా./ఎకరానికి, ఇథాక్సిసల్ఫ్యురాన్ 50 గ్రా./ఎకరానికి పిచికారి చేసి కలుపు మొక్కలను నిర్మూలించవచ్చును.

సస్య రక్షణ-సమగ్ర యాజమాన్యం : సమగ్ర సస్యరక్షణ అనగా ఆ సమయంలో ఉండే వాతావరణ పరిస్థితులను, ఆయా ప్రాంతాలలో ఆశించే పురుగులను, తెగుళ్లను ఎప్పటికప్పుడు అంచనాలు వేసి, వాటి నివారణకు అందుబాటులో ఉండే అన్ని రకాల నివారణ పద్ధతులను మేళవించి ఆ పురుగులు, తెగుళ్ల వలన పంటకు ఏ విధమైన నష్టం కలుగకుండా తక్కువ ఖర్చుతో వాతావరణ కాలుష్యం లేకుండా సాధించటం. పురుగులు, తెగుళ్లను తట్టుకొనే వంగాలను సాగు చేయుట. వేసవి దుక్కులు దున్నుట, పొలంగట్టను సరిచేయుట, నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసి విత్తనశుద్ధి చేయుట. ఆరోగ్యకరమైన నారును పెంచుట. నాట్లను ఆలస్యంగా చేయక సకాలంలో వేయుట. మొక్కల సాంద్రత సిఫారసు మేరకు ఉండునట్లు చూడాలి. పచ్చిరొట్ట పైరులను పెంచి పొలంలో కలియదున్నుట. సిపారసు మేరకు నత్రజని ఎరువులను వేయాలి. నీటి యాజమాన్యాన్ని పాటించి అవసరాన్ని బట్టి అడపాడడపా అర బెట్టాలి.

రూ.7,800 కోట్లతో జిల్లా వార్షిక రుణ ప్రణాళిక

నవతెలంగాణ-సంగారెడ్డి

2023- 24 ఆర్థిక సంవత్సరానికి 7,800 కోట్ల రూపాయలతో వార్షిక ప్రణాళిక తయారైంది. వార్షిక రుణ ప్రణాళికలో ప్రాధాన్యత రంగాలైన వ్యవసాయం వాణిజ్యం, విద్య,గృహ రుణాలు, మౌలిక సదుపాయాలు, పునరుత్పాదక రంగాలకు రూ.6,565 కోట్లు, ప్రాధాన్యేతర రంగాలకు రూ. 1235 కోట్లు కేటాయించారు. జిల్లా వార్షిక రుణ ప్రణాళిక లో వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. పంటల సాగుకు అవసరమైన పెట్టుబడుల కోసం రుణాలు ఎంతగానో ఉపయోగపడతాయి. పంట ఉత్పత్తి, నిర్వహణ, మార్కెటింగ్ కోసం రైతులకు పంట రుణాలు ఇవ్వనున్నారు. వ్యవసాయంతోపాటు అనుబంధ రంగాలకు, వ్యవసాయ రంగంలో



మౌలిక సదుపాయాల కల్పనకు , వ్యవసాయ టర్మ్ రుణాలకు రూ.4147 కోట్లు, సూక్ష్మ సంస్థలకు రూ.516.60 కోట్లు, చిన్న సంస్థలకు రూ.167.40 కోట్లు, మధ్యతరహా సంస్థలకు రూ.326 కోట్ల రుణాలు ఇవ్వాలని నిర్ణయించారు.

పంటకు బలం.. రైతులకు వరం

నవతెలంగాణ-బెజ్జంకి

పెట్టుబడులు పెరుగుతున్న దృష్ట్యా రైతులకు వెన్నదన్నుగా నిలువాలనే గొప్ప సంకల్పంతో భారత రైతుల ఎరువుల సహకార సంస్థ (ఇఫ్కో) ఆధునిక సాంకేతిక విజ్ఞానంతో అన్ని రకాల పంటలకు ఒకే రకమైన ఎరువును వినియోగించేలా ద్రవాధారితమైన నానో యూరియా, సాగరిక ఎరువులను విప్లవాత్మకంగా రూపొందించి రైతులకు అందుబాటులోకి తెచ్చింది. వాతావరణ మార్పులతో పంటలపై ఆశించే కీటకాలపై పోరాడుతూ స్థిరమైన వ్యవసాయ ప్రోత్సాహానికి ఇఫ్కో రూపొందించిన నానో యూరియా పేరు ప్రఖ్యాతులు గడిస్తోంది. గతంలో యూరియా బస్తాల రూపంలో రైతులకు అందుబాటులో ఉండేది. నేడు అరలీటర్ సీసా రూపంలో 50 కిలోల బస్తా యూరియా అందుబాటులోకి వచ్చింది. పర్యావరణ పరిరక్షణతో పాటు వాతావరణంలో సంభవించే మార్పులను ఎదుర్కొంటూ భూమిలోని పోషకాలకు నష్టవాటి ల్లకుండా పత్రరంధ్రాల ద్వారా చెట్టుకు ఎరువుగా పని చేస్తూ పంటలకు బలం గా.. రైతులకు వరంగా నానో యూరియా రూపొందిందని ఇఫ్కో నిపుణులు వెల్లడిస్తున్నారు. యూరియా రంగంలో నానో యూరియా సరికొత్త ఆవిష్కరణకు నాందిగా విజయపరంపర సాధిస్తోందని పలువురు రైతులు చెబుతున్నారు.

నానో యూరియా ప్రత్యేకత

సూక్ష్మ ఆధారిత పత్రరంధ్రాల ద్వారా పంట మొక్కలకు నత్రజనిని అందిస్తుంది. వ్యవసాయానికి సహాయపడే ఉత్పత్తి నానో యూరియా. వాతావరణ మార్పులను చక్కగా ఎదుర్కోవడంలో రైతులకు సహాయపడే నమ్మకమైన ఉత్పత్తిగా నిలిచింది. నానో యూరియా ఎరువుగా మొక్కల పోషక అవసరాలను తీరుస్తుంది. నానో యూరి యా 20-50 ఎన్ఎం అంతకంటే ఎక్కువ ఉపరితల వైశాల్యం కలిగి మొక్కకు కావాల్సిన కణ పరిమాణం కలిగి ఉన్న కారణంగా మొక్కలకు అందుబాటులో ఉంటుంది. 1 మిమీ యూరియా ప్రిల్ కంటే 10,000 రెట్లు, కణాల సంఖ్య 1 మిమీ యూరియా ప్రిల్ కంటే 55,000 నైట్రోజన్ కణాలు. దీంతో నానో యూరియా చేతికి వచ్చే పంటను లభ్యతను 80 శాతం కంటే ఎక్కువ పెంచు తుంది. ఫలితంగా అధిక పోషక వినియోగ సామర్థ్యం పెరుగుతుంది. వాతావరణంలో జరిగే మార్పులకు కారణమయ్యే వాటిని ఎదుర్కొంటూ పోషకాల నష్టాన్ని తగ్గిస్తుంది. పర్యావరణ పరిరక్షణలో తన పాత్రను పోషించటంలో నానో యూ రియా ముందుంటుంది.





రైతులకు వరంగా నానో యూరియా

గత కొద్ది ఏండ్ల క్రితం పంటలకు వినియోగించే ఎరువులు గుళికల రూపంలో బస్తాల్లో లభించేవి. వీటి వల్ల భూమి నుండి వేర్ల ద్వారా మొక్కలకు పోషకాలందేవి. గుళికల ద్వారా అందించిన ఎరువు మోతాదులో హెచ్చుతగ్గులు ఏర్పడిన మొక్కలపై ప్రభావం పడుతుండేది. నేడు నానో యూరియా వల్ల రైతులకు రవాణాతో డ్రోన్ పరికరం ద్వారా పిచికారీ చేయడంతో కూలీల ఖర్చులతో పాటు వినియోగించడంలో ఉపశమనం కలుగుతోంది. రైతులకు వరంగా నానో యూరియా అందుబాటులోకి వచ్చింది.

- మానాల రవి, సీఎస్సీ నిర్వాహకులు, బెజ్జంకి

భవిష్యత్తు అంతా నానో వినియోగమే వ్యవసాయ సాగుకు రైతులు వినియోగించే ఎరువులు భవిష్యత్తు అంతా ఇఫ్కో వారి నానో ఎరువులదే. నానో ఎరువులతో రైతులకు ఎన్నో ప్రయోజనాలు చేకూరుతున్నాయి. ఎరువులు వినియోగించడం కూడా తేలిక. రవాణా వ్యయాలతో పాటు కూలీల ఖర్చు కూడా ఆదా అవుతుంది. నానో ఎరువులు ప్రకృతితో పాటు రైతులకు ఉపయోగకరంగా ఉంటాయి.

- చంద్రబాబునాయుడు, ఇఫ్కో జిల్లా మేనేజర్

డ్రమ్ సీడర్‌తో విత్తు పద్ధతి

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి



తెలంగాణలో వాతావరణంలో వస్తున్న మార్పుల మూలంగా వర్షాలు సకాలంలో కురవక, నార్లు పోయడం, నాట్లు వేయడం ఆలస్యం అవడం వల్ల వరి దిగుబడులు తగ్గుతున్నాయి. దీంతో నారును నెల రోజుల పాటు పెంచి నారు పీకి నాటు వేయడానికి అధిక ఖర్చు అవడమే కాక నీటి వాడకం కూడా అధికమవుతుంది. ఈ నేపథ్యంలో డ్రమ్ సీడర్ తో వరి సాగు చేయుట ఒక ప్రత్యామ్నాయ పద్ధతి. డ్రమ్ సీడర్ తో వరిని నేరుగా పొలంలో విత్తుకోవచ్చును.

డ్రమ్ సీడర్ సాగు- ఉపయోగాలు

డ్రమ్ సీడర్ పద్ధతిలో నార్లు పెంచి, నాటు వేసే అవసరం లేదు. కాబట్టి నాటుకు అవసరమైన కూలీల ఖర్చును ఆదా చేయవచ్చు. విత్తన మోతాదును సగానికి సగం తగ్గించవచ్చు. డ్రమ్ సీడర్ పద్ధతిలో విత్తినప్పుడు ఒక చదరపు మీటరుకు ఉండవలసిన మొక్కల సంఖ్య ఖచ్చితంగా ఉండడం వల్ల వరి దిగుబడులు నాటు వేసిన వరికన్నా అధికంగా ఉంటాయి. వర్షాలు ఆలస్యమై నీరు సకాలంలో అందనపుడు కాలువల ద్వారా నీటి విడుదల ఆలస్యమైనప్పుడు ముదురు నార్లతో నాట్లు వేయడం జరుగుతుంది. దీనివల్ల వరిలో దిగుబడులు గణనీయంగా తగ్గుతాయి. అలాంటి పరిస్థితుల్లో డ్రమ్ సీడర్ పద్ధతి అనువుగా ఉంటుంది. సాళ్ల మధ్యలో యంత్రాలతో అంతరకృషికి వీలుంటుంది. నాటువేసిన వరి కన్న 5 నుంచి 7 రోజులు ముందుగా డ్రమ్ సీడర్ తో వేసిన వరి కోతకు వస్తుంది.

నేల తయారీ: డ్రమ్ సీడర్ తో వరి నాటేటప్పుడు సాధారణ పద్ధతిలో కంటే వీలైనంత బాగా చదును చేసుకోవాలి. ఎత్తు పల్లాలు లేకుండా సమాంతరంగా ఉండడం చాలా అవసరం. పొలంలో నీరు నిలువ ఉండకూడదు కాబట్టి నీరు ఎక్కువైతే బయటకి పోటానికి ఏర్పాట్లు చేయాలి. పెద్దగా ఉన్న పొలాలను చిన్న మడులుగా విభజించుకుంటే చదును చేయడానికి నీరు పెట్టడానికి, విత్తనం చల్లడానికి ఎంతో అనుకూలంగా ఉంటుంది. విత్తే సమయానికి నీరు లేకుండా బురద ఉంటే చాలు. ఇసుక శాతం ఎక్కువగా ఉన్న నేలలో విత్తలనుకున్న రోజే ఆఖరి దమ్ము చేసి చదును చేసి పలుచటి నీటి పొర ఉండేటట్లు చూసుకోవాలి. బంక నేలల్లో ఆఖరి దమ్ము చేసి చదును చేసిన మరుసటి రోజు విత్తుకోవచ్చును.

విత్తన మోతాదు: రకాన్ని బట్టి ఎకరాకు 10 %--% 15 కిలోలు అవసరమవుతాయి. కాండం గట్టిగా ఉండి వేరు వ్యవస్థ ధృడంగా ఉండి పడిపోని రకాలు మిక్కిలి అనుకూలం. ఆయా ప్రాంతానికి అనువైన, రైతుకు ఇష్టమైన ఏ రకమైనా ఈ పద్ధతిలో సాగు చేసుకోవచ్చును.

విత్తన శుద్ధి: డ్రమ్ సీడర్ ద్వారా విత్తుకునేటప్పుడు లీటరు నీటికి ఒక గ్రాము కార్బండిజమ్ కలిపినా ద్రావణంలో విత్తనాలను 12 గంటలు నానబెట్టి 24 గంటలు మండెకట్టి కొద్దిగా ముక్కు పగిలిన గింజలను వాడుకోవాలి.

విత్తే దూరం: డ్రమ్ సీడర్ డ్రమ్ములో మొలకెత్తిన విత్తనాలను నింపి మూత బిగించాలి. గింజలు రాలడానికి వీలుగా ప్రతి డ్రమ్ లో కేవలం 3/4 వంతు మాత్రమే మొలకెత్తిన గింజలను నింపాలి. గింజలు నింపిన డ్రమ్ సీడర్ లాగితే 8 వరుసల్లో వరుసకు వరుసకు మధ్య 20 సెం. మీ. దూరంలో గింజలు పడతాయి. వరుసల్లో కుదురుకు కుదురుకు మధ్య దూరం 5 %--% 8 సెం. మీ. ఉంటుంది. ఒక్కో కుదురులో 5 %--% 8 గింజలు పడటం జరుగుతుంది. కొన్ని అనివార్య కారణాల వల్ల కుదురులోని గింజలు 50 శాతం దెబ్బతిన్నా మిగిలిన 50 శాతం గింజల నుండి వచ్చిన మొక్కల సాంద్రత సరిపోతుంది. రకాన్ని బట్టి గింజలు పడటాన్ని బట్టి రంధ్రాలను స్టాపర్స్ తో మూసుకోవాలి. సన్న గింజ రకాలకు రంధ్రం వదిలి రంధ్రం మూసివేయాలి. 16 వరుసలకు అడుగు వెడల్పు కాలిబాటలు ఉంచుకోవాలి. తాడును వినియోగించి డ్రమ్ లాగితే వరుసలు బాగా వస్తాయి. కోనోవీడర్ తిప్పడానికి వీలుగా ఉంటుంది.

ఎరువుల యాజమాన్యం: ఆయా ప్రాంతాలకు మరియు రకాలకు సిఫార్సు చేసిన ఎరువులనే డ్రమ్ సీడర్ పద్ధతిలో సాగు చేసిన వరికి వాడుకోవాలి. పూర్తి భాస్వరం మరియు సగం పొటాష్ ఎరువులను ఆఖరి దమ్ములో వేయాలి. మిగిలిన పొటాష్ ను చిరు పొట్ట దశ లో నత్రజని ఎరువులతో కలిపి వేసుకోవాలి. దమ్ములో అధిక నత్రజని ఎరువులు వేసినప్పుడు కలుపు ఎక్కువగా వస్తుంది. నత్రజని ఎరువును 3 సమ భాగాలుగా చేసి 1/3 వ భాగం విత్తిన 15 నుంచి 20 రోజులకు మిగతా రెండు భాగాలను పిలక దశలో (విత్తిన 40 నుంచి 45 రోజులకు) మరియు చిరుపొట్ట దశలో (60 నుంచి 65 రోజులకు) వేసుకోవాలి. సాధారణంగా ఒక ఎకరా వరికి 48 కిలోలు నత్రజని, 24 కిలోల భాస్వరం మరియు 20 కిలోల పొటాష్ నిచ్చే ఎరువులను వాడుకోవాలి. రైతుల భాషలో చెప్పాలంటే దమ్ములో ఒక బస్తా డి. ఎ. పి, 15 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేసుకొని, విత్తిన 15 రోజులకు పిలక దశలో మరియు చిరుపొట్ట దశలో ఎకరాకు 32 కిలోల చొప్పున యూరియా చల్లుకోవాలి. ఆఖరి దఫా యూరియాతో పాటు 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ తప్పనిసరి.

కలుపు యాజమాన్యం: ఎకరాకు ప్రెటిలాక్లోర్ ం సేఫ్ నర్ మందును 600 నుంచి 800 మి. లీ. విత్తిన 3- 5 రోజుల లోపు లేదా పైరజోసల్ఫ్యూరాన్ ఈథైల్ 80 నుంచి 100 గ్రా. లేదా బ్యుటాక్లోర్ 1 నుంచి 1.5 లీ. లేదా ప్రెటిలాక్లోర్ 500 మి. లీ. లేదా ఆక్సాడయార్గిల్ 35 నుంచి 45 గ్రా., 8 10 రోజులలో ఇసుకలో కలిపి పలుచటి నీటిపొర ఉంచి చల్లాలి. ఎకరాకు సైహలోఫాప్ పి బ్యుటైల్ 300 మి. లీ. (ఊద. ఒడిపిలి)లేదా ఫినాక్స్ ప్రాప్ పి ఇథైల్ 250 300 మి.లీ. విత్తిన 15 రోజులకు లేదా బిస్ పైరిబాక్ సోడియం 100 మి. లీ. విత్తిన 20 రోజులకు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి. బిస్ పైరిబాక్ సోడియం వెడల్పాకు గడ్డి జాతిని కూడా అరికట్టును. వెడల్పాకు కలుపు నివారణకు 2,4 %--% డి సోడియం సాల్ట్ ఎకరాకు 400 గ్రా. విత్తిన 25 %--% 30 రోజులకు పిచికారీ చేయాలి. పంట దశను, కలుపు రకాన్ని బట్టి కలుపు మందును ఎంచుకోవాలి.

నీటి యాజమాన్యం: విత్తిన తరువాత మొదట్లో నీరు లేకుండా బురదగా మాత్రమే ఉంచాలి. నీరు నిల్వ ఉన్న చోట మొలక రాదు. ఆ తర్వాత పలుచగా నీరు (2- 3 సెం.మీ.) పిలకలు తొడిగే దశ వరకు ఉంచితే సరిపోతుంది. పైరు పొట్ట దశ నుండి పంట కోసే 7 నుంచి 10 రోజుల వరకు నాటువేసిన పొలం మాదిరిగానే నీటి యాజమాన్యం పాటించాలి.

డ్రమ్ సీడర్‌తో సాగు- అవరోధాలు

డ్రమ్ సీడర్ పద్ధతి చౌడు నేలలకు, నీటి ముంపుకు గురి అయ్యే ప్రాంతాలకు అణువు కాదు. పొలం ఎత్తు వంపులు లేకుండా చదునుగా ఉండాలి లేనట్లయితే నీరు నిల్వ ఉండి మొలక మురిగి, మొక్కల సంఖ్య తగ్గిపోతుంది. విత్తిన తరువాత భారీ వర్షం వచ్చినట్లయితే విత్తనాలు కొట్టుకుపోయే అవకాశం ఉంది. డ్రమ్ సీడర్ పద్ధతిలో కలుపు సమస్య ఎక్కువగా ఉంటుంది. కలుపు నివారణ అనివార్యం.

వెదజల్లే పద్ధతి మేలు



మనోహరాబాద్ వ్యవసాయ అధికారిని స్రవంతి

నవతెలంగాణ- తూప్రాన్ రూరల్ / మనోహ రాబాద్

వానకాలం సాగులో భాగంగా వెదజల్లే పద్ధతిని ప్రోత్సహించాలని, దీంతో రైతులకు మేలు జరుగుతుందని వ్యవసాయ అధికారిని స్రవంతి పేర్కొ న్నారు. నవ తెలంగాణతో ఆమె మాట్లా డుతూ ఈ వానాకాలం సీజన్లో రైతులకు జీలుగు, జనుము విత్తనాలు అందుబా టులో ఉంచామని తెలిపారు. జీలుగు మరి జనుమును నేలలో విత్తి, వాటిని పూత దశ వచ్చేవరకు పెంచి, ఆ తరు వాత అదే నేలలో కలియ దున్ని నట్లయి తే భూసారం పెరిగి పంటల దిగుబడి వృద్ధి చెందుతుందని తెలిపారు. ఇలా పచ్చిరొట్ట ఎరువులు వాడడం వల్ల రైతుల ఉపయోగించే యూరియాను తగ్గించి వాడడం అలవాటు అవుతుం దన్నారు. ఉదాహరణకు ఒక ఎకరానికి రైతు 3 బస్తాలు యూరియా వాడితే, తెలుగు కానీ జనుము కానీ వాడడం వల్ల అతను వాడే యూరియాలో ఒక బస్తా తగ్గించి వేసుకోవచ్చు. ఇలా చేయడం వల్ల రసాయనక ఎరువుల వినియోగాన్ని తగ్గించవచ్చని తెలిపారు.

రుణమాఫీ.... 4వ విడత పూర్తిగా మాఫీ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అప్పుడే రైతులు రుణ భారం తగ్గుతుంది. రైతులు దాదాపు 20 వేల కోట్లు ప్రైవేట్ రుణాలు తెచ్చుకొని వ్యవసాయం చేయడంతో పంటలు దెబ్బతిని రుణగ్రస్తులై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఏటా రాష్ట్రంలో 648 మంది రైతులు సగటున ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు ఎన్‌సిఆర్‌బి జాతీయ నివేదికలు తెలియజేస్తున్నాయి. మిగిలిన వారికి ఒకే విడతలో రుణమాఫీ అమలు చేయాలి. దీనివల్ల రైతులకు కొత్తగా రుణాలు లభించే అవకాశం ఉంటుంది. అటు రైతులు చెల్లించక, ఇటు ప్రభుత్వం చెల్లించకపోవడంతో బాకీ ఉన్న రైతులకు రుణం ఇచ్చే పరిస్థితి లేదు. వెంటనే రైతులకు పంట రుణాలు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం ఇవ్వాలి. అర్హత గల వారికి రుణాలు ఇవ్వడానికి ఎలాంటి అభ్యంతరం చెప్పకూడదు. బ్యాంకర్లకు ప్రభుత్వం ఆదేశాలిచ్చి పంట రుణాలు ఇవ్వడానికి వీలుగా ఏజటల ద్వారా ఏర్పాటు చేసి చర్యలు చేపట్టాలి. జిల్లా వ్యాప్తంగా సుమారు 5 వేలకు పైగా ధరణి భూ సమస్యలు పరిష్కారం కాక పెండింగ్‌లో ఉన్నాయి. వందలాది మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామాల్లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పట్టాలు ఇచ్చిన భూమిలో పేదలు సాగు చేసుకుంటున్నారు. వారికి ఇప్పటి వరకూ కొత్త పట్టా పాస్ పుస్తకాలను ఇవ్వ లేదు. అప్పటినుండి భూములలో పంటలు వేస్తూ జీవనం సాగిస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత భూప్రక్షాళన పేరుతో వారి పేర్లను నిలిపివేశారు. ధరణిలో పేరు లేకపోవడం వలన రైతుబంధు రైతు బీమా ఇతర ప్రభుత్వ పథకాలు రావటం లేదు. రైతు బీమా ధరణిలో పేర్లు లేకపోవడం వలన అకాల మరణంతో రైతులకు రైతు బీమా రాక వాళ్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. సాగులో ఉన్న రైతులకు ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి గతంలో ఇచ్చిన భూములను ఆన్లైన్లో నమోదు చేసి రైతులకు న్యాయం చేయాలి. పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలి. రైతులకు వానాకాలం విత్తనాలు, ఎరువులు ప్రభుత్వం సరఫరా చేయాలి. ప్రభుత్వం సరఫరా అజమాయిషీ లేకపోవడంతో అధిక ధరలకు పత్తి విత్తనాలు అమ్ముతున్నారు. వానాకాలం సీజన్లో రైతులకు విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించి, కల్తీ విత్తనాలు రాకుండా అరికట్టాలి. రైతులకు వానాకాలం విత్తనాలు సరఫరా చేయాలి. అధిక ధరలకు పత్తి విత్తనాలు అమ్ముతున్న డీలర్లపై చర్యలు తీసుకోవాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నాణ్యమైన ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచుతామని చెప్పి సరఫరా చేయడం లేదు. కేంద్ర ప్రభుత్వం ఎరువులు, విత్తనాలపై సబ్సిడీని ఎత్తివేసింది.

సాగు ప్రణాళికలు సిద్ధం

- ఎరువుల సరఫరాకు అధికారుల ఏర్పాటు
- 5.28 లక్షల ఎకరాలలో సాగు



నవ తెలంగాణ - సిద్దిపేట

జిల్లాలో వర్షాలు ఆలస్యమైనప్పటికీ, ప్రాజెక్టులు ఉన్నాయని, వర్షాలు కురుస్తాయని ఆలోచనతో రైతులు వరి నాట్లు వేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా వరి, మొక్కజొన్న, ఇతర పంటలు కలుపుకొని మొత్తంగా 5,82,000 ఎకరాలలో సాగు చేసే అవకాశాలు ఉన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. వానాకాలం 2023లో సీజన్ కు జిల్లాలో వరి 4లక్షల ఎకరాలలో, మొక్కజొన్న 36వేల ఎకరాలలో, పత్తి 1,30,000 ఎకరాలలో, కందులు 12,500 ఎకరాలలో మొత్తంగా 5,82,000 ఎకరాలలో సాగు చేసే అవకాశాలు ఉన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా.

విత్తన సరఫరా

వానాకాలం 2023 సంవత్సర మునకు వరి 1,00,000 క్వింటాళ్లు, మొక్క జొన్న 2880 క్వింటాళ్లు, పత్తి 2,80,000 పాకెట్లు మరియు కందులు 500 క్వింటాళ్లు రైతులకు అందుబాటులో ఉంచడం కోసం వ్యవసాయ శాఖ అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు.

పచ్చిరొట్ట ఎరువులు

ఈ వానాకాలం 2023 సీజన్ లో 5000 క్వింటాళ్లు జీలుగు, 400 క్వింటాళ్లు జనుము 65 శాతం సబ్సిడీ పై రైతులకు అందుబాటులో ఉంచారు.

ఎరువుల సరఫరా ఏర్పాట్లు

వానాకాలం 2023 సీజన్ నకుగానూ 49888 మెట్రిక్ టన్నుల యూరియా, 26440 మెట్రిక్ టన్నుల డిఎపి, 51884 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 8277 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి ఎరువులు జిల్లా రైతులకు అందించడానికి ప్రణాళిక సిద్ధం చేయడం జరిగింది. అందులో భాగంగా ప్రస్తుతం 14500 మెట్రిక్టన్నుల యూరియా, 2580 మెట్రిక్టన్నుల డిఎపి, 308 మెట్రిక్టన్నుల ఎం.ఓ.పి, 17250 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు బఫర్ నిల్వలుగా అందుబాటులో ఉంచారు. ఇప్పటివరకు 2509 మెట్రిక్ టన్నుల యూరియా, 132 మెట్రిక్ టన్నుల డిఎపి, 90 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి, 675 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు సరఫరా చేశారు.

రైతు బంధు పథకం

ఈ యాసంగి - 2022-23 కి గాను ఇప్పటివరకు ఎకరానికి 5000 చొప్పున జిల్లాలోని 2,98,678 మంది రైతులకు 305.24 కోట్ల రూపాయలు రైతు ఖాతాలో జమచేయడం జరిగింది. రైతు భీమా పథకం 2022-23 సంవత్సరానికి జిల్లాలో 170457 మంది రైతులను అర్హులుగా గుర్తించగా, ఇప్పటివరకు మరణించిన 680 మంది రైతులకు 34 కోట్ల రూపాయల భీమా సొమ్ము అందజేశారు.

ఆయిల్‌ఫామ్ సాగులో ముందంజ



నవతెలంగాణ-నంగునూరు

ఆయిల్ ఫామ్ సాగులో నంగునూరు మండలం జిల్లాలో ప్రథమ స్థానంలో ఉంది. సిద్దిపేట జిల్లాలో 8,500 ఎకరాల విస్తీర్ణంలో పామాయిల్ సాగు చేయబడుతుంది. కాగా నంగునూరు మండలంలో 1400 ఎకరాల ఆయిల్ ఫాం సాగు చేయబడి జిల్లాలో మొదటి స్థానంలో ఉంది. గత ఆర్థిక సంవత్సరం సాగు చేయబడిన మొక్కలలో పూత దశ ప్రారంభమైంది. ఈ పూత దశ మొక్క నాటిన 12 నుంచి 14 నెలలో ప్రారంభమవుతుంది. ప్రారంభమైన పూతలను 30 నెలల వరకు తీసివేయాలి. ఈ ప్రక్రియను అబ్యులేషన్..అంటారని ఆయిల్ పామ్ కో-ఆర్డినేటర్ శ్రీదర్ రెడ్డి తెలిపారు. అబ్యులేషన్ చేయడం వల్ల మొక్క మాను బాగా పెరిగి దిగుబడి అధికంగా ఉండడానికి ఆస్కారం వుందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 12,000 ఎకరాల్లో సాగు చేయుటకు ప్రణాళిక చేయబడగా ఆ దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయి. ఆయిల్ సాగును పెంచడం కోసం రాష్ట్ర మంత్రి హరీష్ రావు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు ఇందులో భాగంగా ప్రజాప్రతినిధులు, రైతులతో మాట్లాడుతూ సాగు కోసం ప్రోత్సాహిస్తున్నారు. కాగా మండల పరిధిలోని నర్మెట గ్రామ శివారులో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు ప్రారంభం అవుతున్నాయి. ఆయిల్ పామ్‌లో కోతులు, పందుల బెడద లేక పోవడంతో పాటు లాభాలు ఎక్కువగానే ఉంటాయని సంబంధిత అధికారులు తెలియజేయడంతో పాటు పరిశ్రమ సమీపంలో నిర్మాణం అవుతుండడంతో ఇక్కడి ప్రాంత రైతులు సాగుకోసం ఆసక్తి చూపుతున్నారు. ఆయిల్‌పామ్ సాగుకు ప్రభుత్వం సబ్సిడీపై సూక్ష్మ నీటిపారుదల వ్యవస్థను, మొక్కలు ఇవ్వడంతో రైతులకు సాగు ఖర్చు తక్కువగానే వస్తుంది. అయితే రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. కాన్ఫరెన్స్ కాల్ ద్వారా ఫామాయిల్ తోట పెంపకానికి ముందుకు వచ్చిన నంగునూరు గ్రామానికి చెందిన పెద్ద రైతు వల్లపురెడ్డి వంశీధర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత, ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల శ్రేయస్సు కొరకు రైతులు ఆర్థికంగా ఎదగడానికి ఫామాయిల్ తోటల పెంపకానికి ప్రభుత్వం తరుపున రాయితీలను అందిస్తూ రైతులకు చేయుతనందిస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు సహకారంతో సిద్దిపేట జిల్లా రైతుల కోసం ఫామాయిల్ శుద్ధి కర్మాగారం నంగునూరు మండలంలో ఏర్పాటు చేస్తూ రైతుల అభ్యున్నతి కొరకు పాటుపడుతూ అధికారులతో ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహిస్తూ రైతులకు లాభదాయకం జరిగే ఫామాయిల్ తోటల పెంపకానికి ప్రతి సారి కాన్ఫరెన్స్ కాల్ ద్వారా సలహాలు, సూచనలతో రైతులను ప్రోత్సాహిస్తు న్నారు, వారి ప్రోద్భలంతో నంగునూరు మండలంలో రైతులు ఫామాయిల్ తోటల పెంపకం చేపట్టడం జరుగుతుందన్నారు. నంగునూరు గ్రామంలో రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతు సంక్షేమ సంఘం వైస్ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి హాజరై గ్రామానికి చెందిన వల్లపురెడ్డి వంశీధర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఫామాయిల్ మొక్కలు నాటారు. తక్కువ పెట్టుబడితో చేస్తే అధిక లాభాలు పొందవచ్చని రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డి తెలిపారు. ఈ ఖరీఫ్‌లో మరింత ఎక్కువగా సాగు చేయాలని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి సూచించారు. నంగునూరు మండలం కిందకు నర్మెట గ్రామంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ కోసం రూ.300 కోట్లు మంజూరయ్యాయి. వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు హాజరై ఫ్యాక్టరీ కోసం శంకుస్థాపనను చేశారు.

ఆయిల్ ఫామ్ సాగు చేపట్టాలి

సిద్దిపేట జిల్లాలో నంగునూరు మండలం ఆయిల్ ఫామ్ సాగులో ముందంజలో ఉన్నామని అదే స్ఫూర్తితో ఈ ఖరీఫ్‌లో మరింత ఎక్కువగా సాగు చేయాలని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి సునీత అన్నారు.



పెట్టుబడి సాయాన్ని పాత అప్పు కింద జమ కట్టొద్దు

- ఖాతాలను హోల్డ్‌లో నుంచి తొలగించాలి
- నేరుగా బ్యాంకుకు వెళ్లి అధికారులకు సూచించిన ఎమ్మెల్యే, ఆర్డీఓ ఏడి, ఏఓ



నవతెలంగాణ-వట్‌పల్లి

వితంతు, వద్ధ, ఉపాధి హామీ పనుల డబ్బులు, డ్వాక్రా గ్రూపు మహిళల లోన్స్‌కు సంబంధించిన డబ్బులతో పాటు రైతులకు పెట్టుబడి సాయంగా ప్రభుత్వం అందిస్తున్న డబ్బులను కూడా పాత బాకీల పేరుతో బ్యాంకులు జమ చేసుకోవడం సరికాదని ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. రైతుల ఖాతాలను హోల్డ్‌లో నుంచి వెంటనే తొలగించాలన్నారు. రైతుల పక్షాన ఆర్డీఓ ఏడి, ఏఓలతో కలిసి బుధవారం వట్‌పల్లిలోని ఏపీజీవీబీ బ్యాంకుకు ఎమ్మెల్యే నేరుగా వెళ్లారు. రైతు ఖాతాలను ఎందుకు హెూల్డ్‌లో పెట్టారని.. ప్రభుత్వం అందజేస్తున్న పంట సాయాన్ని ఎందుకు పంపిణీ చేయడం లేదని బ్యాంకు అధికారులను వారు ప్రశ్నించారు. రైతుల ఖాతాలకు లాక్‌వేసి హోల్డ్‌లో పెట్టాలని ఆర్బీఐ నుంచి కానీ, లీడ్ బ్యాంకు ద్వారా గానీ అధికారికంగా ఉత్తర్వులు వచ్చాయా అని ప్రశ్నించారు. అలాంటిదేమీ లేదని బ్యాంకు మేనేజర్ సమాధానం ఇవ్వడంతో.. మరీ రైతుల ఖాతాలను హోల్డ్‌లో పెట్టి.. వంట సాయాన్ని, వద్ధ, వితంతు, ఉపాధి డబ్బులను ఇవ్వకుండా ఎందుకు ఇబ్బందులు పెడుతున్నారని నిలదీశారు. పంట సాయాన్ని పాత రుణాల కింద పట్టుకోకూడదని జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చినప్పటికీ.. ఎందుకు పట్టించుకోవడం లేదని బ్యాంకు మేనేజర్ వైఖరి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్యాంకులో 580 రైతుల ఖాతాలు హోల్డ్‌లో ఉన్నాయని చెప్పడంతో.. వాటిని వెంటనే హోల్డ్ నుంచి తొలగించాలని సూచించారు. మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా చూసుకోవాలన్నారు.

విద్యుత్ షాక్ గురై వ్యక్తి మృతి

నవ తెలంగాణ వెల్దుర్తి



స్టార్టర్ బాక్సులో కరెంటు వైర్లు సరి చేస్తున్న క్రమంలో విద్యుత్ షాక్‌కు గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని చేరిలా గ్రామంలో జరిగింది. ఆ గ్రామానికి చెందిన బండ మైసయ్య(45) వ్యవసాయ పొలానికి నీళ్లు పెట్టేందుకు స్టార్టర్ బాక్స్‌లో విద్యుత్ సరఫరా కాకపోవడంతో వైర్లను సరిచేస్తున్నాడు. ఈ క్రమంలో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య లక్ష్మి ముగ్గురు పిల్లలు ఉన్నారు.

నిమ్జ్ రోడ్డు పనుల పురోగతిపై ఆరా

- త్వరలోనే రోడ్డు పనులు పూర్తి చేయాలి
- టీఎస్ఐఐసీ వైస్ చైర్మెన్ నరసింహారెడ్డి



నవతెలంగాణ-ఝరాసంగం

జాతీయ పెట్టుబడులు, ఉత్పాదక మండలి(నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్) నిమ్జ్‌కు 65వ జాతీయ రహదారి నుంచి రోడ్డు నిర్మాణ పనులను తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ వైస్ చైర్మెన్ నరసింహారెడ్డి స్థానిక అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. హుగ్గేల్లి నుంచి క్రిష్టాపూర్, రంజోల్, మాచునూర్, బర్దిపూర్ వరకు 100 కోట్ల రూపాయలతో 9 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణపు పనులను శరవేగంగా కొనసాగుతున్నాయి. రైతులకు ఇబ్బందులు లేకుండా పనులు కొనసాగించాలని, రైతులకు ఎలాంటి బకాయిలు ఉండకూడదని స్థానిక అధికారులకు ఆదేశించారు. పనులు మరింత వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు వివరాలను, స్థానిక ఆర్డీఓ వెంకట్ రెడ్డి, జోనల్ మేనేజర్ అనురాధను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రాజెక్టులో కోల్పోతున్న రైతుల భూములను పరిశీలించి వాటిని క్లియర్ చేయాలని ఆర్డీవోకు తెలిపారు. ఆయన వెంట ఝరాసంగం నాయాబ్ తాహసిల్దార్ రాజిరెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామారావు, సీనియర్ అసిస్టెంట్ యాసిన్, సర్వేర్లు లాల్ సింగ్, నరసింహులు, కాంట్రాక్టర్ వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

మినీ ట్యాంక్‌బండ్‌పై సమస్యల తిష్ట



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేటలోని ఊబజెరువును అహ్లాదకరంగా మార్చడానికి, సుందరీకరణ పేరుతో అభివృద్ధి పనులు చేశామని చెబుతున్న అధికారులకు చెరువు కట్టపై ఏపుగా పెరిగిన కంప చెట్లు కనిపించడం లేదా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఊబజెరువు చెరువు కట్టను ఆనుకొని వెంచర్లు వెలిశాయి. వీటిలోకి నిత్యం భారీ వాహనాలను రాకపోకలు సాగిస్తుండడంతో చెరువు కట్టపై పూర్తిగా గుంతలు ఏర్పడి చిరు జల్లులకే బురదమయంగా మారింది. పట్టణ ప్రజలు ఉదయం కాలినడకకు వచ్చేవారు కంప చెట్లను చూసి జంకుతున్నారు. సిద్దాపూర్ కాలనీ ప్రజలు ట్యాంక్‌బండ్ మీద నుంచి నిత్యం రాకపోకలు సాగిస్తున్నారు. బురదమయంగా మారిన చట్టపై సిద్దాపూర్ కాలనీ ప్రజలు నడవలేని దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

దళితబంధు ఎంపికలో అవకతవకలు

నవతెలంగాణ వర్గల్



మండలంలోని నాచారం గ్రామంలో దళితబంధు అర్హుల జాబితాలో అవకతవకలు జరిగాయని దళితులు ఆందోళన చేశారు. అర్హులైన వారికి కాకుండా అనర్హులకు దళిత బంధు వర్తించేలా నాయకులు చూస్తున్నారని అన్నారు. నాచారం గ్రామపంచాయతీ నుండి బస్టాప్ వరకు ర్యాలీ నిర్వహించి, నాచారం రోడ్డు పై భైఠాయించి ఆందోళన చేశారు. సుమారు 3 గంటల పాటు ట్రాఫిక్ అంతరాయం కలిగింది. అంతరం పోలీసులు కలగజేసుకొని అధికారులతో ఫోన్లో మాట్లాడి అర్హులకు దళితబందు వర్తించేలా చూస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

దూల్మిట్ట తహసీల్దార్ కార్యాలయం పరిశీలన

నవతెలంగాణ-మద్దూరు



దూల్మిట్ట తహసీల్దార్ కార్యాలయాన్ని హుస్నాబాద్ ఆర్డీవో బెన్ సలోన్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి పోర్టల్ పనితీరును పరిశీలించేందుకు వచ్చినట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్లు సజావుగా జరుగుతున్నాయని తెలిపారు. మండలంలో ఇసుక మాఫియాను అరికట్టాలని తహసీల్దార్ గోపాల్‌ను ఆదేశించారు. అనుమతి లేకుండా ఎలాంటి పర్మిషన్ ఇవ్వకూడదని సూచించారు. హుస్నాబాద్ డిప్యూటీ తహసిల్దార్ అశోక్, తదితరులు ఉన్నారు.

ట్రిబుల్ ఐటీ బాసరకు గజ్వేల్ విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



మనసు పెట్టి క్రమ శిక్షణ తో చదివితే ప్రతి విద్యార్థిని,విద్యార్థులు ఉన్నత శిఖరాలను ఎదుగుతారని జిల్లా వెనక బడిన తరగతుల అధికారి మురళి అన్నారు. బుధవారం ప్రభుత్వ బాలికల వసతి గృహం గజ్వేల్ లో చదివే జాహ్నవి అనే విద్యార్థిని ట్రిపుల్ ఐటీ కి ఎంపిక కైంది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ హబ్ లో ఉంటూ పదవ తరగతి చదివిన జాహ్నవి 9.7 జిపిఎ సాధించడం సంతోషకరమైన విషయమన్నారు. బాసర ట్రిబుల్ ఐటీ కి ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ జాహ్నవి ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా అమ్మాయిని వసతి గృహ అధికారి,సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ అధికారి లక్ష్మీ ,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

49వ జాతీయ వాటర్ పోలో క్రీడలకు అల్లే తన్మయి చంద్ర ఎంపిక

నవ తెలంగాణ - సిద్దిపేట



49వ నేషనల్ జూనియర్ వాటర్ పోలో గేమ్స్ కి సికింద్రాబాద్ స్విమ్మింగ్ పూల్ లో సెలక్షన్ ట్రయల్స్ నిర్వహించగా సిద్దిపేట జిల్లాకు చెందిన అల్లే తన్మయి చంద్ర ప్రతిభ చాటారు. చెన్నైలో జరగబోయే వాటర్ పోలో నేషనల్ గేమ్స్‌కు తెలంగాణ రాష్ట్రం తరపున ఎంపిక కావడం జరిగిందని కోచ్ ప్రవీణ్ తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత, మొట్టమొదటిసారిగా 49వ జాతీయ జూనియర్ వాటర్ పోలో గేమ్స్ కి క్రీడాకారిణి ఎంపిక కావడం పట్ల ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు అభినందించారని తెలిపారు. జిల్లా స్పోర్ట్స్ క్లబ్ కన్వీనర్ పాల సాయిరాం, డి.వై.ఎస్.ఓ. నాగేందర్, సిద్దిపేట జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు బర్ల మల్లికార్జున్, వివిధ క్రీడా సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మరియు కోచ్ లు హర్షం వ్యక్తం చేసి, ఆమెను అభినందించారు.

మహిళా గురుకులంలో బోధన సిబ్బంది పోస్టు కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ వర్గల్

వర్గల్ మండలంలోని మహాత్మా జ్యోతి బా పూలే గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో వివిధ సబ్జెక్టులలో విద్యాబోధనకు తాత్కాలిక పద్ధతిలో నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. భాస్కర రావుగారు కోరారు. ఇంగ్లీష్, కామర్స్, బాటనీ, కెమిస్ట్రీ కోర్సుల్లో విద్యాబోధనకు సంబంధిత సబ్జెక్టులలో కనీసం 55% శాతంతో పీజీ పూర్తి చేసిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పీహెచ్. డి., నెట్, స్లెట్, ఎం. ఫిల్, డిగ్రీ కళాశాలలో పనిచేసిన అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం ఇస్తామన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 15వ తేదీలోగా కళాశాలలో నిర్ణీత ఫారమ్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

పని ఎక్కువ..జీతం తక్కువ

- రెగ్యులర్‌కు నోచని మోడల్ స్కూల్ టీచర్లు
- సమాన పనికి సమాన జీతమియ్యాలి
- 120 పీరియడ్స్ జీతం చెల్లించాలి
- బదిలీల ప్రక్రియలో గెస్ట్ టీచర్లకు అన్యాయం చేయొద్దు
- మంత్రులకు ఎన్నో సార్లు విన్నవించాం: రెడ్డబోయిన నాగరాజు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం మోడల్స్ స్కూల్స్‌ను ఏర్పాటు చేసింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం వాటిని నిర్వహిస్తుంది. విద్యార్థులకు చదువులు చెప్పేందుకు అవసరమైన టీచర్లను నియమించేందుకు 2013లో టీచర్ల నియామక పరీక్షలో సరిపడ మంది చేరలేదు. దీంతో 2016లో గంటల ప్రాతిపదిక ఉపాధ్యాయులను నియమించారు. రాష్ట్రంలో 194 మోడల్ స్కూల్స్ ఉన్నాయి. వీటిల్లో రెగ్యులర్ ఉపాధ్యాయుల ఖాళీల మేరకు హెచ్‌బీటీ పద్ధతిలో 1242 మంది టీచర్లను నియమించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 33 మోడల్ స్కూల్స్ ఉండగా వీటిల్లో 110 మంది గెస్ట్ టీచర్లు పనిచేస్తున్నారు. టెట్ క్యాలిఫై అయి ఇతర విద్యా అర్హతల్లో మెరిట్ ఉన్న వారిని గెస్ట్ టీచర్లుగా నియమించారు. ఏడుగురితో కూడిన స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ, ప్రిన్స్‌పాల్స్ ఇంటవ్యు, డెమో క్లాసులు నిర్వహించి నియమించారు. గెస్ట్ టీచర్లకు విద్యా సంస్థల పని దినాల్లో నెలకు 100 పీరియడ్స్ మాత్రమే లెక్కించి జీతం చెల్లించే పద్ధతి పెట్టారు. మొదట్లో రూ.6500 వేతనం ఇచ్చిన ప్రభుత్వం ఆ తర్వాత రూ.18200 జీతమిస్తుంది. రోజువారిగా స్కూల్స్‌లో గెస్ట్ టీచర్లు 120 నుంచి 150 గంటల పాటు పనిచేస్తున్నారు. ప్రభుత్వం మాత్రం 100 గంటలకు పరిమితి విధించి వాటికి మాత్రమే వేతనం చెల్లిస్తుంది.

ఏడేళ్లుగా పనిచేస్తున్నా రెగ్యులర్ కాలే

ఏడేళ్లుగా పనిచేస్తున్నా హెచ్‌బీటీ టీచర్లను ప్రభుత్వం రెగ్యులర్ చేయలేదు. ఏనాడైనా ప్రభుత్వం రెగ్యులర్ చేస్తుందన్న నమ్మకంతో టీచర్లు పనిచేస్తున్నారు. వివిధ శాఖల్లో తాత్కాలిక పద్ధతిలో పనిచేస్తూ వచ్చిన ఉద్యోగుల్ని ప్రభుత్వం రెగ్యులర్ చేస్తుం ది. పేస్కేల్ వర్తింప చేస్తుంది. మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న హెచ్‌బీటీలను కూడా రెగ్యులర్ చేయాలని కోరుతున్నారు. లేదంటే అప్పటి వరకు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించి చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. విద్యా అర్హతలలోనే నియమించబడినందున ఎందుకు రెగ్యులర్ చేయడంలేదని ప్రశ్నిస్తున్నారు.

మోడల్ స్కూల్స్ గంటల ప్రాతిపదికన నియమించిన గెస్ట్ టీచర్లను రెగ్యులర్ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది. ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్నా పేస్కేల్ వర్తింప చేయకపోవడం, కనీసం ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తక్కువ జీతంతోనే ఎక్కువ పనిచేస్తున్న గెస్ట్ టీచర్లను రెగ్యులర్ టీచర్ల బదిలీల పేరిట ఇంటికి పంపే ప్రయత్నం జరుగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న వేలాది మంది గెస్ట్ టీచర్లు తమ సమస్యల్ని పరిష్కరించాలని అనేక సార్లు మంత్రుల్ని కలిసి విన్నవించినా పరిష్కారం కాలేదు.



మోడల్ గెస్ట్ టీచర్లపై వివక్ష ఎందుకు?

రాష్ట్రంలో మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న గెస్ట్ టీచర్ల పట్ల ప్రభుత్వం వివక్ష చూపుం దని పలువురు వాపోతున్నారు. బీసీ గురుకులాల్లో రెండు రకాల గెస్ట్ టీచర్ల పనిచేస్తు న్నారు. ట్రైనుడ్ గ్రాడ్యువేట్ టీచర్స్(టీజీటీ)లకు రూ.24 వేల జీతం, పోస్ట్ గ్రాడ్యువేట్ టీచర్లకు రూ.27 వేల జీతం ఇస్తున్నారు. వాటిని ఇటీవల పెంచడంతో టీజీటీలకు రూ.30 వేలు, పీజీటీలకు రూ.36 వేల వేతనాలిస్తున్నారు. మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న గెస్ట్ టీచర్లు కూడా హైస్కూల్‌తో పాటు ఇంటర్మీడియట్ క్లాసులు కూడా చెబుతున్నారు. వారికి మాత్రం రూ.18200 జీతం మాత్రమే చెల్లిస్తున్నారు. గతంలో పనిచేసిన ఎడీ స్థాయి అధికారి గెస్ట్ టీచర్ల పీరియడ్లను 100 నుంచి 120కి పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. అట్టి సర్క్యులర్ అమలు చేయలేదు. పీరియడ్స్ సంఖ్యను పెంచడం ద్వారా గెస్ట్ టీచర్లకు వేతనాలు పెరిగితే కొంత ఊరట లబి స్తుందని కోరుతున్నారు.

రెగ్యులర్ టీచర్ల బదిలీల ప్రక్రియలో నష్టం చేయొద్దు



రెగ్యులర్ టీచర్ల బదిలీల ప్రక్రియ ద్వారా గెస్ట్ టీచర్లకు అన్యాయం చేయొద్దు. గెస్ట్ టీచర్లు పనిచేస్తున్న పోస్టుల్ని ఖాళీలుగా చూపుతున్నందున అట్టి స్థానంలో రెగ్యులర్ టీచర్లు చేరనున్నారు. దీంతో అక్కడ ఎంతో కాలంగా పనిచేస్తున్న గెస్ట్ టీచర్లు ఖాళీ కావల్సి వస్తుంది. అలా ఖాళీ అయ్యే గెస్ట్ టీచర్లకు సమీపంలో ఉన్న స్కూల్స్‌లో పోస్టింగ్ ఇవ్వాలి. సుదూర ప్రాంతాలకు బదిలీపై పంపడం వల్ల తీవ్రంగా నష్టపోతాం. తక్కువ వేతనాలతో పనిచేస్తున్న మమ్ముల్ని రెగ్యులర్ టీచర్ల బదిలీల పేరుతో దూర ప్రాంతాలకు పంపడం వల్ల వేలాది కుటుంబాలు వీధిన పడతాయి. ప్రభుత్వం, రాష్ట్ర విద్యా శాఖ సానుకూలంగా ఆలోచించి గెస్ట్ టీచర్లకు అన్యాయం జరగకుండా చూడాలి. ఇప్పటికే గెస్ట్ టీచర్ల సమస్యల్ని పరిష్కరించాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి, ఆర్థిక మంత్రి హరీశ్‌రావు, విద్యాశాఖ ఉన్నతాధికారులైన ఎడీలను కలిసి విన్నవించుకున్నాం.

– రెడ్డిబోయిన నాగరాజు, రాష్ట్ర అధ్యక్షులు, మోడల్ స్కూల్స్ గెస్ట్ టీచర్స్ అసోషియేషన్

సఫాయి కార్మికుడి అవతారమెత్తిన సర్పంచ్‌లు





- సఫాయి కార్మికుల సమ్మెతో గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం
- రోజువారీ కూలి రూ.700 నుంచి రూ.వెయ్యి డిమాండ్ చేస్తున్న తాత్కాలిక కూలీలు

నవ తెలంగాణ-దౌల్తాబాద్: గ్రామ పంచాయతీలో పనిచేసే సఫాయి కార్మికులు నిరవదిక సమ్మెలో పాల్గొనడంతో మండల పరిధిలోని ఉప్పర్‌పల్లి గ్రామ వీధుల్లో చెత్త పేరుకుపోయింది. బుధవారం సర్పంచ్ కళాలి చిత్తారిగౌడ్, ఉప సర్పంచ్ ఎర్రోళ్ల రేణుక కార్మికులుగా మారి చెత్తా చెదారాన్ని తొలగించారు. వర్షాకాలం కావడంతో ప్రజలకు పారిశుధ్యం వల్ల ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని సర్పంచ్ చిత్తార్ గౌడ్ ట్రాక్టర్ నడిపారు. ఉప సర్పంచ్ వీధుల్లోని చెత్తను ట్రాక్టర్‌లో వేశారు. ప్రజలు చెత్తాచెదారాన్ని రోడ్లపై వేయకుండా పరిసరాల పరిశుభ్రత పాటించాలని సర్పంచ్ కోరారు. సర్పంచ్, ఉప సర్పంచ్‌లను ప్రజలు ప్రశంసించారు.

నవతెలంగాణ-నంగునూరు: నంగునూరు మండలం పాలమాకుల గ్రామ సర్పంచ్ పంగ కుమార్ బుధవారం జీపీ కార్మికుల పనులు చేపట్టారు. గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏడు రోజుల నుంచి సమ్మె చేపట్టారు. సఫాయి కార్మికుల సమ్మె కారణంగా గ్రామంలో చెత్తాచెదారం పేరుకుపోయింది. దీంతో ఇంటింటికీ గ్రామపంచాయతీ ట్రాక్టర్ నడుపుతూ చెత్త సేకరించారు. ప్రభుత్వం స్పందించి సమ్మె విరమణ చేసేలా కృషి చేయాలని కోరారు.

అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత

- నలుగురి అరెస్టు
- రూ.25 లక్షల ఎండు గంజాయి, ఒక వాహనం స్వాధీనం



నవతెలంగాణ-పటాన్‌చెరు

గుట్టు చప్పుడు కాకుండా సాగు చేస్తూ.. ముంబైకి అక్రమంగా ఎండు గంజాయి తరలిస్తున్న అంతరాష్ట్ర ముఠాను యాంటి నార్కోటిక్స్ అధికారులు, పటాన్‌చెరు పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్‌తో పట్టుకున్నారు. నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌లో నార్కోటిక్స్ బ్యూర్ ఎస్పీ చక్రవర్తి, సీఐ లాల్ నాయక్‌లు బుధవారం వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ జిల్లా చింతపల్లి ఏజెన్సీలోని ఇంటీరియర్ వ్యవసాయ ప్రాంతంలో గంజాయిని సాగుచేసి.. మంగళవారం రాత్రి అక్రమంగా శాంట్రో కారులో ముంబైకి తరలించడానికి ఈ ముఠా ప్రయత్నించింది. ఈ క్రమంలో పటాన్‌చెరు మండలంలోని ముత్తంగి ఔటర్ రింగురోడ్డు సమీపంలోని జాతీయ రహదారిపై యాంటి నార్కోటిక్స్ అధికారులు, పటాన్‌చెరు పోలీసులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి ముఠాను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి దాదాపు రూ.25 లక్షల విలువ చేసే 90 కిలోల ఎండు గంజాయి, ఒక శాంట్రో కారును స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. రాజారావు(35), వంతల బాబ్జీ(25), అనుపోజు సాయి శివకుమార్ (28), రాథోడ్ వెంకట్ (34) అనే నలుగురు నిందితలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు. ప్రజలకు ఎవరికైనా మదకద్రవ్యాలు అమ్ముతున్నట్టు సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వ్యక్తుల పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ ఎన్ ఏబి రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

నవ తెలంగాణ - సిద్దిపేట



విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ బుధవారం వామపక్ష విద్యార్థి సంఘాలు ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర విద్యాసంస్థల బంద్ సిద్దిపేట జిల్లాలో విజయవంతం అయిందనీ ఎస్ఎఫ్ఐ, పిడిఎస్ యు, ఏఐఎస్ఎఫ్, ఏబిపీఎస్ యు, ఏఐఎస్ బి సంఘాల నాయకులు తెలిపారు. జిల్లాలో విద్యాసంస్థల బంద్ నిర్వీర్యం చేసేందుకు బంద్ నిర్వహిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు ఉదయమే ఎక్కడికక్కడ అక్రమ అరెస్టులు చేశారు. విద్యార్థి సంఘాల నాయకుల అక్రమ అరెస్టును ఖండిస్తూ సిద్దిపేట పాత బస్టాండ్ చౌరస్తా లో లెఫ్ట్ విద్యార్థి సంఘాల అధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఐకాసా నాయకులు దాసరి ప్రశాంత్, ఎస్.వి.శ్రీకాంత్, మన్నె కుమార్, జనార్ధన్, వేణు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని మండిపడ్డారు. ప్రైవేటు విద్యాసంస్థలు లక్షలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, పీడీఎస్ యు, ఏఐఎస్ఎఫ్, ఏ ఎస్ బి, ఏబిపీఎస్ యు నేతలు విద్యానాథ్, సంజీవ్, మధు, రమేష్, రాజు, ప్రణయ్, నవీన్, తిరుపతి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు: వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన బంధు విజయవంతం అయిందని ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు. వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈరోజు మద్దూరు దూల్మిట్ట ప్రైవేట్ మరియు ప్రభుత్వ విద్యా సంస్థలు సంపూర్ణ బంధు తెలపడం జరిగింది ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కార్యదర్శి సుద్దాల భాస్కర్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు గొర్ల సంజీవ్ యాదవ్ గారు కాలి ఆంజనేయులు హర్షవర్ధన్ రంజిత్ శ్రీకాంత్ ఎం.డి యాకూబ్ అలీ వామపక్ష విద్యార్థి సంఘాలు ఏఐఎస్ఎఫ్ పి డి ఎస్ యు ఏ ఎస్ బి తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ జగదేవపూర్: జగదేవపూర్ మండల కేంద్రం లో విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని మండల ఎస్ ఎఫ్ ఐ మండల అధ్యక్షులు పులి శివ కృష్ణ అన్నారు. బంద్‌లో పాల్గొన్న ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, గవర్నమెంట్ విద్యాసంస్థల విద్యార్థులకు, యాజమాన్యులకు మేధావులకు ధన్యవాదాలు చెప్పారు. ఈ బంద్ కార్యక్రమంలో మండల నాయకులు తేలు అభిలాష్, జంగం రవి తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ ములుగు: ములుగు మండల కేంద్రంలో విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని మండల అధ్యక్షులు తాడెం నరేశ్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ములుగు మండలం, గ్రామాల్లో అన్ని విద్యాసంస్థల బంద్ వియవంతమైందన్నారు.









కార్యక్రమంలో మండల నాయకులు సాయి, కార్తిక్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ వర్గల్: వర్గల్ మండల కేంద్రం లో విద్యాసంస్థల బంద్ విజయవంతంగా జరిగిందని మండల కార్యదర్శి సంపత్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బంధును రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, కేజీ టు పీజీ ఉచిత విద్యను అమలు చేయాలని,పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని,ప్రభుత్వ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని లని బంద్ నిర్వహించి విజయవంతం చేశామన్నారు, వర్గల్ మండలంలో గ్రామాల్లో ఉన్న ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, గవర్నమెంట్ విద్యాసంస్థలు బంద్‌లో పాల్గొన్న విద్యార్థులకు యాజమాన్యులకు మేధావులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు శివ, అంజి, ఆనంద్, కరుణాకర్, వైష్ణవి, అక్షయ తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-నంగునూరు: రాష్ట్రవ్యాప్త విద్యా సంస్థల బంద్ పిలుపు మేరకు బుధవారం నంగునూరు మండలంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల, కళాశాలల తరగతులను బహిష్కరింపజేశారు. ప్రైవేట్ పాఠశాలలు ముందుగానే పాఠశాలలకు సెలవు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలో విద్యార్థులకు సరైన సమయంలో పుస్తకాలు అందేలా చూడాలని, మౌలిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. అనుమతి లేకుండా పాఠశాల నిర్వహిస్తున్న ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.మన ఊరు మనబడి పనులను తక్షణమే సమీక్ష జరిపి ఆ పనులను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

రిచ్ చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో ఉచిత గుండె వైద్య శిబిరం విజయవంతం



నవ తెలంగాణ - సిద్దిపేట: పట్టణంలోని రిచ్ చిల్డ్రన్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో 0-18 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు గుండె సంబంధిత వ్యాధులకు ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించినట్లు హాస్పిటల్స్ డాక్టర్లు రవితేజ గౌడ్, సంతోష్ కుమార్ తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ కిమ్స్ సన్ షైన్ సికింద్రాబాద్ ఆస్పత్రి కి చెందిన పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్, ఇంటర్ వెన్షనల్ కార్డియాలిజిస్ట వైద్యులు డీ. లింగస్వామి వ్యాధి గ్రస్థులకు 2డి ఈకో పరీక్ష ఉచితంగా చేస్తూ, వ్యాధిని బట్టి సలహాలను, సూచనలను తెలియజేయడం జరిగిందని తెలిపారు. సిద్దిపేట చుట్టుపక్కల 60, 70 కిలోమీటర్ల దూరం నుండి వచ్చి తమ సమస్యలకు పరిష్కారం తెలుసుకున్నారని తెలిపారు. భవిష్యత్‌లో పిల్లలకు సంబంధించిన, ఉపయోగకరమైన ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు పారదర్శక పరిపాలనే సీసీఆర్ కృషి

- సీసీఆర్ జిల్లాధ్యక్షుడు గుండ్ల శివచంద్రం
- దాచారం గ్రామ పంచాయతీలో రికార్డుల తనిఖీలు

నవతెలంగాణ-బెజ్జంకి



ప్రభుత్వాల ద్వార ప్రజలకు పారదర్శక పరిపాలన అందించడం కోసమే కౌన్సిల్ ఫర్ సీటీజన్ రైట్స్ (సీసీఆర్) కృషి చేస్తుందని సీసీఆర్ జిల్లాధ్యక్షుడు గుండ్ల శివచంద్రం అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దాచారం గ్రామ పంచాయతీ కార్యలయంలో ఉదయం నుండి రాత్రి వరకు పంచాయతీ రికార్డులను సీసీఆర్ జిల్లాధ్యక్షుడు శిలీంద్రం,కేంద్ర కమిటీ సభ్యులు శ్రీనివాస్ తనిఖీలు నిర్వహించారు. బుధవారం శిశచంద్రం విలేకరులతో మాట్లాడారు. అవినీతి రహిత సమాజ నిర్మాణమే సీసీఆర్ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రభుత్వాలు పారదర్శక పరిపాలన అందించాలనే సదుద్దేశంతోనే పంచాయతీ రికార్డుల తనిఖీలు నిర్వహించామని..రికార్డుల తనిఖీలకు గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు,అధికారులు సహకరిచడం ఆనందనీయమన్నారు.రికార్డుల్లో అవకతవకలు జరిగితే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నివేదిస్తామన్నారు. సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవశ్యకత చాల ఉందని సూచించారు. ఎక్కడైనా అవినీతి జరుగుతుందని దృష్టికి వస్తే ప్రజలు సీసీఆర్ 9949120690 సంప్రదించాలని తెలిపారు. రాష్ట్ర మీడియా కో ఆర్డినెటర్ సాజిద్,జిల్లా మీడియా కో ఆర్డినెటర్ ఇలియాస్, సభ్యులు భాస్కర్,ఎర్ర బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదంలో పడిపోతున్న దేశం

- ప్రశ్నించే గొంతుకలను నొక్కిస్తున్నారు
- పునాది కలిగిన పార్టీలు వామపక్షాలు
- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్



బిజెపి పరిపాలనలో దేశం ప్రమాదంలో పడిపోతుందని, ప్రశ్నించే గొంతుకలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నొక్కిస్తున్నాయని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. బుధవారం హుస్నాబాద్‌లోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ బిజెపికి వ్యతిరేకంగా లౌకిక ప్రజాతంత్రం కోసం పని చేద్దామని మాట మార్చారన్నారు. కెసిఆర్ వైఖరిలో స్పష్టత లేదన్నారు. పునాదులున్న పార్టీలు వామపక్ష పార్టీలన్నారు. ప్రజలతో కలిసి ప్రజా సమస్యలపై పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. వామపక్ష పార్టీలు బలంగా ఉన్న కేంద్రాలలో బరిలో ఉంటామని తెలిపారు. రాష్ట్రాల విభజనలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. దేశంలో ప్రజల హక్కులను హరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధరణిలో తొమ్మిది లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, దరఖాస్తు చేసుకున్న తొమ్మిది లక్షల కుటుంబాలు ఆవేదనలో ఉన్నాయన్నారు. తెలంగాణలో బిజెపి పీఎం మోడీని, కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీని తీసుకువచ్చి ప్రచారం చేస్తున్నారని అన్నారు. వామపక్షాల వద్ద ఇతర పార్టీలలా డబ్బులు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. వామపక్షాలు ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామన్నారు. రాజ్యాంగం అమలు కావాలంటే ప్రజలు ఆలోచన చేయాలన్నారు. ఓటు ఒక ఆయుధం లాంటిదని ప్రజల కోసం పనిచేసే నాయకులను ఎన్నుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మంద పవన్, మండల కార్యదర్శి గడిపి మల్లేష్, జాగిరి సత్యనారాయణ, సుదర్శన చారి, వీరస్వామి పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



నవతెలంగాణ-పటాన్‌చెరు

దేశంలోనే మొట్టమొదటిసారిగా గొల్ల కురుమల ఆర్థిక స్వావలంభన కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టారని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. రెండో విడత గొర్రెల పంపిణీలో భాగంగా బుధవారం సాయంత్రం మండల పరిధిలోని నందిగామ గ్రామంలో గొల్ల కురుమలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా 12 గొర్రెల యూనిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 20 మేకలు ఒక పొట్టేలుతో కూడిన యూనిట్ ధర ఒక రూ.1.75 లక్ష కాగా.. సభ్యుడు రూ.43,750 చెల్లిస్తే, ప్రభుత్వం ఒక లక్ష 31 వేల 350 రూపాయలు సబ్సిడీ చెల్లిస్తోందని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, లక్ష్మణ్, గోపాల్, స్థానిక ప్రజాప్రతినిధులు, గొల్ల కురుమ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం



నవతెలంగాణ-సదాశివపేట

స్థానిక బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం సదాశివపేట మార్కెట్ కమిటీ పాలక వర్గం ప్రమాణోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ చేనేత కార్పొరేషన్ చైర్మెన్ చింతా ప్రభాకర్, డీసీసీబీ వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం పాల్గొని మాట్లాడారు. రైతు శ్రేయస్సు కోసం మార్కెట్ కమిటీ పనిచేస్తూ, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. జిల్లాలోని సదాశివపేట మార్కెట్ కమిటీని ఓ మోడల్ మార్కెట్ కమిటీగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. కాగా సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా కృపా కుమార్, వైస్ చైర్మెన్‌గా శ్రీధర్‌రెడ్డితో పాటు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మెన్ కాసాల బుచ్చిరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నరహరి రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ చింతా గోపాల్, ఎంపీపీ తొండ యాదమ్మ కిష్టయ్య, మండల అధ్యక్షుడు ఆంజనేయులు, కౌన్సిలర్లు విశ్వనాథం, సాతాని శ్రీశైలం, పులిమామిడి రాజు, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌ను కలిసిన టీఎస్ టీపీసీ చైర్మెన్ బిక్షపతి



నవతెలంగాణ-జోగిపేట

రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌ను రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మెన్ భిక్షపతి బుధవారం హైద్రాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పదవి వచ్చిన నేపథ్యంలో మంత్రిని కలిసి పుష్ప గుచ్చాన్నిచ్చి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

అందరికీ వైద్య పరీక్షలు చేయిస్తాం



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం డివిజన్ పరిధిలో ఉన్న అన్ని కాలనీల్లోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తామని కార్పొరేటర్ పుష్ప నగేష్ తెలిపారు. డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీలో ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రిటైర్డ్ ఉద్యోగులు తమకు వైద్య పరీక్షలు ప్రతినెల నిర్వహించే విధంగా చేయాలని కోరడంతో, వెంటనే వైద్యశాఖ అధికారులతో సంప్రదించి ప్రతినెల ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో బీపీ, షుగర్ తదితర వైద్య పరీక్షలు చేసేందుకు ఏర్పాటు చేశామన్నారు. వయస్సు పైబడిన వారికి తరచూ వైద్య పరీక్షలు చేయించినట్లయితే రోగాలు అధికం కాకుండా ప్రాథమికంగానే గుర్తించవచ్చు అన్నారు. వైద్య పరీక్షలతో పాటు ఉచితంగా మందులను సైతం ప్రతినెల సమకూరుస్తామన్నారు. తమ స్థాయిలో ప్రజలకు ఏ విధమైన సహాయం కావాలన్నా తప్పకుండా ముందుండి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు శంకరం గౌడ్, రాములు, నాగభూషణం, శ్రీనివాస్ రెడ్డి, శంకర్ మయూరి నగర్ కాలనీ అధ్యక్షులు రాజు గౌడ్, డాక్టర్ రజిత, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెరుకు రైతుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి



నవతెలంగాణ-జహీరాబాద్

చెరుకు రైతులకు చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలను, ఉద్యోగస్తులకు చెల్లించాల్సిన వేతనాలను ట్రైడెంట్ పరిశ్రమ వెంటనే చెల్లించాలని ఎంపీపీ గిరిధర్ రెడ్డి అన్నారు. బకాయిలను చెల్లించడంతో పాటు.. పరిశ్రమ యజమాన్యం లేదా ప్రభుత్వం ఈసారి చెరుకును గానుగ ఆడించాలని కోరుతూ ఎంపీపీ గిరిధర్‌రెడ్డికి చెరుకు రైతులు, పరిశ్రమ కార్మికులు బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. చెరుకు రైతులకు సంబంధించిన రూ.12 కోట్ల పై చిలుకు చెరుకు బిల్లు బకాయిలను, కార్మికుల పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. క్రషింగ్ సీజన్ ముంచుకొస్తుంది కనుక త్వరగా కర్మాగార మరమ్మతులు చేపట్టి క్రషింగ్ ప్రారంభించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడప్పుడు ఇలాంటి ఇబ్బందులు ఎదురైతే.. స్థానిక నాయకులు అధికారుల చొరవ తీసుకుని చర్యలు చేపట్టే వాళ్లన్నారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోయిందని వాపోయారు. కంపెనీ యాజమాన్యం మరియు క్రేన్ కమిషనర్ చొరవ తీసుకుని రైతుల బిల్లులు చెల్లించాలని, కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించి లాకౌట్ ఎత్తేసి వేసి కార్మికులకు విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సరియైన సమయంలో కర్మాగారాన్ని ప్రారంభించాలన్నారు. లేనియెడల కాంగ్రెస్ పార్టీ తరపున కంపెనీ ముందల పెద్ద ఎత్తున దర్నా చేస్తామన్నారు. కార్యక్రమంలో జహీరాబాద్ మండల పట్టణ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి, కాండం నర్సిములు, శ్రీనివాస్‌రెడ్డి, రామలింగారెడ్డి ఎంపీపీ ఉపాధ్యక్షులు రాములు, జెడ్పీటీసీ నాగిశెట్టి రాథోడ్, మొగుడంపల్లి ఎంపీపీ ప్రియాంక గుండారెడ్డి, రైతు నాయకులు వెంకటరెడ్డి మల్లికార్జున్ రెడ్డి, నాగిషెట్టి కోష్షన్ సభ్యులు మైనొద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

హెటిరో పరిశ్రమ కెమిస్ట్ మృతి



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

గడ్డపోతారం పారిశ్రామికవాడలోని హెటిరో పరిశ్రమ కెమిస్ట్ బుధవారం ఛాతిలో నొప్పితో అకస్మాత్తుగా మృతి చెందాడు. బొల్లారం సీఐ నయముద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం.. హెటిరో పరిశ్రమలో పనిచేస్తున్న పవన్‌కుమార్(25) నైట్ షిఫ్ట్ డ్యూటీ బుధవారం ఉదయం 6 గంటల ముగించు కున్నాడు. ఈ సమయంలో అతనికి ఒక్కసారిగా ఛాతీలో నొప్పి వస్తుందని చెప్పగా.. కంపెనీ అంబులెన్స్‌లో మల్లారెడ్డి హాస్పిటల్‌కి తరలిస్తుండగా.. మార్గమధ్యలో మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

కార్మికులను మోసం చేస్తున్న ప్రభుత్వాలు



నవతెలంగాణ-జహీరాబాద్

కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ ఆరోపించారు. జహీరాబాద్ ప్రాంతంలో అనేక పరిశ్రమలు, సంస్థలు కనీస వేతనాలు, చట్ట ప్రకారం ఇవ్వాల్సిన సౌకర్యాలు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయని, తక్షణమే రూ.26వేల కనీస వేతనాలు ఇవ్వాలని, ప్రభుత్వాలు చేస్తున్న మోసాలు ఆపాలని, పెండింగ్‌లో ఉన్న జీవోలను సవరించాలనే సమస్యలపై సీఐటీయూ ఆధ్వర్యంలో ఏఎల్ఓ ఆఫీస్ ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది మంది కార్మికులను కాదని పెట్టుబడిదారుల పక్షాన ఉంటూ కార్మికులకు అన్యాయం చేస్తున్నాయన్నారు. కనీస వేతనాలను సవరించకుండా పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్నాయని, తక్షణమే 73 రకాల కనీస వేతనాలను సవరించి 26వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచకుండా నిర్లక్ష్యం చేయడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మహీంద్రా,రాక్ వూల్, పిరామిల్, మహీంద్రా ట్రాక్టర్స్ తదితర పరిశ్రమలు, రంగాల నాయకులు నారాయణ, బాబు, బల్ రాజ్, శ్రీధర్, విజయ్, గోపాల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఫలక్‌నామా రైలు బాధితుడికి ఆనంద్ కృష్ణారెడ్డి చేయూత



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

ఇటీవలే ఫలక్‌నామా ఎక్స్‌ప్రెస్‌లో మూడు బోగీలు మంటలు చెలరేగిన విషయం విధితమే. అయితే ఆ మంటలను ముందుగా గమనించిన రాజు అనే వ్యక్తి వెంటనే ట్రైన్ చైన్ లాగి.. పెద్ద ప్రమాదాన్ని తప్పించాడు. ఆ సమయంలో అతడు స్పృహ కోల్పోయాడు. ఈ విషయం తెలుసుకున్న బొల్లారం బీజేపీ పార్టీ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద క్రిష్ణారెడ్డి దగ్గరలో వున్న మల్లారెడ్డి హాస్పిటల్‌లో అతన్ని జాయిన్ చేయించారు. రాజుకి అయ్యే వైద్య చికిత్స ఖర్చును తానే భరిస్తానన్నారు. అయితే స్కాన్ చేసిన డాక్టర్.. ట్రైన్ లో 45 నిమిషాల పా టు పొగ పీలుచుకోవడంతో లంగ్స్‌లో కొద్దిగా పట్టేసిందన్నారు. అయితే కేజేఆర్ ఆనం ద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఇంతకుముందే అతడు చేసిన పనిని గుర్తించి రాజును సన్మానించి.. తగిన పారితోషకం కూడా ఇచ్చాని.. ఇంతలోనే రాజుకి ఇ లా జరగడం చాలా దురదృష్టకరమన్నారు. కాగా రాజుకి హాస్పిటల్‌లో ఎంత ఖర్చు అయిన తానే భరిస్తానని చెప్పి.. రూ.10000ను ఆసుపత్రి ఖర్చులకు ఇచ్చాడు.

సొంత నిధులతో విద్యార్థులకు షూలు అందజేత



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని మల్లారెడ్డిపేట ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్‌కుమార్ విద్యార్థులకు తన సొంత నిధులతో షూస్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, అంగన్వాడీ కార్యకర్త శివలీల తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ అవసరం లేదని.. మూడు గంటలు సరిపోతుందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. వ్యవసాయంపై కనీస అవగాహన లేకుండా రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారని దుయ్యబడుతూ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుతో బుధవారం జిల్లా వ్యాప్తంగా నిరసనలు తెలిపారు. రేవంత్‌రెడ్డి వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. పలు చోట్ల ఈ నిరసనల్లో ఎమ్మెల్యేలు కూడా పాల్గొన్నారు.


జహీరాబాద్


వట్‌పల్లి


సదాశివపేట


రామచంద్రాపురం


జిన్నారం


గుమ్మడిదల


న్యాల్‌కల్


జిన్నారం


పుల్కల్


మునిపల్లి

నవతెలంగాణ-జహీరాబాద్

టీపీసీసీ అధ్యక్షుడి మాటలతో.. రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీ వద్ద ఉన్న 'హిడెన్ ఎజెండా' బయటపడిందని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆరోపించారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలంలో గల దనసిరి గ్రామ చౌరస్తాలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశానికి అన్నం పెట్టేలా రైతులు ఎదగాలని సీఎం కేసీఆర్ కృషి చేస్తుంటే.. వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంట్ అవసరం లేదని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం సిగ్గుచేటన్నారు. మొదటినుంచి కాంగ్రెస్‌కు రైతులంటే చిన్న చూపే ఉన్నదని ఎద్దేవా చేశారు. ప్రజలు ఈ విషయాలను దృష్టిలో పెట్టుకుని వచ్చే ఎన్నికల్లో రేవంత రెడ్డిని ఓడించి బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మెన్ పెంటారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ గుండప్ప, బీఆర్ఎస్ మొగుడంపల్లి మండలాధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు నారాయణ యాదవ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బంగారు సురేష్, నాయకులు ఢిల్లీ వసంత్, ఇజ్రాయిల్ బాబి, మిథున్ రాజ్, ప్రతాప కుల్కర్ణీ, ఓంకార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వట్‌పల్లి : మండల కేంద్రమైన వట్‌పల్లిలో అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అబద్దాలతో ప్రజలను నమ్మించి అధికారం కోసం ఆరాటపడుతున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మూడు గంటల విద్యుత్ సరిపోకపోవడంతోనే భూములన్నీ బీడులుగా మారి.. రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ఆ పరిస్థితులను చూసే సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవ తీసుకుని రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్‌ను ఇస్తుంటే.. కనీస అవగాహన లేకుండా రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో వరం చైర్మెన్ వీరారెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అశోక్ గౌడ్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శివాజీరావు, రేగోడ్ మండల మాజీ ఎంపీపీ పత్రివిటల్, బీఆర్ఎస్ నాయకులు బసవరాజ్, నర్సింలు, తాజా మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అబ్దుల్ మహమ్మద్ గని తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట : సదాశివపేట పట్టణంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. రైతు వ్యతిరేకిగా పేరుగాంచిన చంద్రబాబుకు రేవంత్ రెడ్డి వారసుడు అని అన్నారు. రేవంత్ రెడ్డి తక్షణమే రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. డీసీసీబీ వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం మాట్లాడుతూ.. గతంలో టీడీపీ విధానాలనే చంద్రబాబు వారసుడిగా రేవంత్ రెడ్డి మాట్లాడారని, తెలంగాణలో చంద్రబాబు ఏజెంట్‌గా రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ చింతా గోపాల్, ఎంపీపీలు తోట యాదమ్మ కిష్టయ్య, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నరహరి రెడ్డి, సీడీసీ చైర్మెన్ కసాల బుచ్చిరెడ్డి, రైతుబంధు కొండాపూర్ మండల అధ్యక్షుడు మల్లేశం, కౌన్సిలర్ పులిమామిడి రాజు, మండల అధ్యక్షుడు పెద్ద గొల్ల ఆంజనేయులు, మున్సిపల్ కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం : తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని తెల్లాపూర్ లో బుధవారం బీఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు రాగం దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ లలిత సోమిరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ రైతులకు వ్యతిరేకంగా మాట్లాడడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ రాములు గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ మల్లేపల్లి బుచ్చిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మెన్ మల్లారెడ్డి, కౌన్సిలర్లు బాబ్జి, లచ్చిరాం, నాగరాజు నాయకులు ఐలేష్ యాదవ్, శ్రీపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సాగర్, ఇంద్రారెడ్డి, రాజు, శ్రీపాల్ రెడ్డి, నాగిరెడ్డి, సునీల్, ఉమేష్, రవీందర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పుల్కల్ : స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద బీఆర్ఎస్ నాయకులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్ రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు నర్సింహారెడ్డి, పుల్కల్ ఎంపీటీసీ శ్రీనివాస్ చారి, పీఏసీఎస్ డైరెక్టర్ మహేష్ బాబు, మైనార్టీ సెల్ మండల యూత్ అధ్యక్షులు మొహమ్మద్ అబిక్, రాయపాడు రాజు తదితరులు పాల్గొన్నారు

గుమ్మడిదల : మండల కేంద్రంలోని కానుకుంట చౌరస్తా వద్ద బీఆర్ఎస్ మండలాధ్యక్షులు షేక్ హుస్సేన్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, సద్ది విజయభాస్కర్ రెడ్డి, తిరుమల వాసు, ఎం నరేందర్ రెడ్డి, నక్క వెంకటేష్ గౌడ్, నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, జడ్పీటిసి కుమార్ గౌడ్, సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ మొగులయ్య, సంజీవరెడ్డి, కొండల్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం : మండల కేంద్రమైన జిన్నారంలో బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఓ భారీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జిన్నారం వెంకటేశం గౌడ్, పార్టీ మండలాధ్యక్షులు నాయికోటి రాజేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీగా జిన్నారానికి తరలి వచ్చి.. ప్రధాన వీధుల్లో నినాదాలు చేస్తూ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మతో ఊరేగింపు నిర్వహించారు. తదనంతరం అంబేద్కర్ చౌరస్తాలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ నిరసనలో సర్పంచులు ప్రకాశం చారి, చిట్ల సత్యనారాయణ, సరిత సురేందర్ గౌడ్, ఆంజనేయులు, ఖాజిపల్లి మాజీ సర్పంచ్ గద్దె నరసింహ,మండల పార్టీ అధ్యక్షులు నాయికోటి రాజేష్, జిన్నారం మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ నీలం సంజీవ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం ఎన్ఎంఆర్ యువసేన బృందం జిన్నారం మండలం పారిశ్రామిక ప్రాంతమైన గడ్డపోతారంలోని చత్రపతి శివాజీ చౌరస్తాలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు గడ్డపోతారం నారబోయిన శ్రీనివాస్, మహేష్, రాము ముదిరాజ్, మంగంపేట గణేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మునిపల్లి : బీఆర్ఎస్ మండలాధ్యక్షులు విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి శశికుమార్ మునిపల్లి మండల కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు శివకుమార్ నాగేష్ సర్పంచులు వీరన్న నాయకులు శివశంకర్, రామచంద్రరావు,కార్యకర్తలు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : మండలంలోని హద్నూర్, మామిడ్గి, న్యాల్‌కల్‌తో పాటు పలు గ్రామాల్లోని రైతు వేదికల వద్ద బీఆర్ఎస్ నాయకులు, సర్పంచ్‌లతో కలిసి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ నిరసనల్లో నాయకులు, సర్పంచులు రవి కుమార్, చంద్రప్ప, రాజ్‌కుమార్, ప్రవీణ్, షబ్బీర్‌ఖాన్, అప్పారావు పాటిల్, తుక్కారెడ్డి, మాణిక్‌రెడ్డి, నర్సారెడ్డి, రమేష్ తదితరులు ఉన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి





నవతెలంగాణ-ఝరాసంగం, కొండాపూర్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించి వెంటనే వారిని ఆదుకో వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాలం ఎదుట గత ఏడు రోజుల నుంచి పంచాయతీ కార్మికులు చేప డుతున్న సమ్మెకు బుధవారం ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఝరాసంగంలో సాయిలు, అలాగే కొండాపూర్ మండల కేంద్రంలో పంచాయతీ కార్మికుల సమ్మెలో రైతు సంఘం నాయకులు రాజయ్య, నరసింహారెడ్డి మాట్లాడుతూ.. గత ఆరేండ్లుగా ఎండనక, వాననక, చలి అనక వీధి వీధిన తిరుగుతూ వాటిని పరిశుభ్రం చేయడమే కాకుండా తడి, పొడి చెత్తను వేరుచేసి పం చాయతీ కార్మికులు పనులు నిర్వహిస్తున్నారన్నారు. వెంటనే వారికి రాష్ట్ర ప్రభుత్వం పే స్కేలు కల్పించాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వారికి వేతనాలు పెరగడం లేదని ప్రభుత్వం పై మండి పడ్డారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జో క్యం చేసుకొని గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న సఫా యి కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హె చ్చరించారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహా నికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఝరాసంగంలో సీఐటీయూ నాయకులు మైపాల్, క్రిష్ణ, సత్తన్న, సంగమేష్, కొండాపూర్‌లో నాయకులు బాబురావు, మండలాధ్యక్షులు వెంక యస్య, ఉపాధ్య క్షులు సంజీవులు, శ్రీనివాస్, సహాయ కార్యద ర్శి భాస్కర్, మోహన్,సుశీల, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ పూర్వ వైభవానికి కలిసికట్టుగా కృషి చేయాలి



నవతెలంగాణ-రామచంద్రాపురం

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవానికి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఐలయ్య యాదవ్, గంగాధర్‌లు పిలుపునిచ్చారు. రామచంద్రాపురంలోని భారతినగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజి కమ్యూనిటీ హాల్లో బుధవారం టీడీపీ మెదక్ పార్లమెంటరీ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడారు. తెలుగుదేశం పార్టీలో ఓనమాలు నేర్చుకొని మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా, నాయకు లుగా ఎన్నో పదవులు అలంకరించి నేడు కన్నతల్లి లాంటి టీడీపీని వదిలి ఇతర పార్టీలోకి కొందరు స్వలాభం కోసం పోయారన్నారు. పార్టీని నమ్ముకున్న వారు ఏండ్లు గడుస్తున్నా నేటికీ టీడీపీనే నమ్ముకొని కొనసాగుతున్నారన్నారు. కీర్తిశేషులు ఎన్టీఆర్ స్థాపించిన టీడీపీని నమ్ముకున్నవారు అసలు సిసలైన టీడీపీ వాదులు ఎన్నడూ ఇతర పార్టీలకు వెళ్లారన్నారు. కీర్తిశేషులు ఎన్టీఆర్, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టీడీపీని తెలుగువారి ఆత్మగౌరవాన్ని దేశంలో, ప్రపంచ దేశాల్లో చాటి చెప్పారన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో మరియు దేశంలో టీడీపీ ప్రధాన భూమిక వ్యవహరిస్తుందన్నారు. టీడీపీ హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ఇతర పార్టీ వారు కూడా కొనసాగిస్తున్నారన్నారు. కష్టపడి పనిచేసి తెలుగుదేశం పార్టీని పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. నూతనంగా ఎన్నికైన నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. అంతకుముందు నూతనంగా ఎన్నికైన నాయకుల చేత టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగాధర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మెదక్ పార్లమెంటరీ అధ్యక్షులు రమేష్, పటాన్చెరు నియోజకవర్గ అధ్యక్షులు కరికె సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు రాజు, సంగారెడ్డి జిల్లా మాజీ జడ్పీ చైర్మెన్ శ్రీనివాస్ గౌడ్, స్వామి గౌడ్, నాయకులు ఎల్లందు యాదవ్, వెంకటరమణ, సత్యనారాయణ రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ సంపూర్ణం

వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ సంపూర్ణంగా విజయవంతం అయింది. పలు చోట్ల విద్యార్థులు తరగతులను బహిష్కరించి విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ ర్యాలీ చేపట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని విజ్ఞప్తి చేశారు.



సంగారెడ్డి


నారాయణఖేడ్



జోగిపేట



సదాశివపేట



జహీరాబాద్

నవతెలంగాణ-సంగారెడ్డి, నారాయణఖేడ్, సదాశివపేట, జోగిపేట, జహీరాబాద్

ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, ఏఐడిఎస్ఓ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలో విద్య సంస్థల బంద్ నిర్వహించగా.. విద్యార్థులు తరగతులు బహిష్కరించి ఉమెన్స్ జూనియర్ కాలేజ్ నుంచి తహసీల్దార్ ఆఫీస్ వరకు ర్యాలీ చేపట్టారు. సంగారెడ్డి, నారాయణఖేడ్, సదాశివపేట, జోగిపేట, జహీరాబాద్‌లో ఆయా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా సంగారెడ్డిలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నల్లవల్లి రమేష్, పీడీఎస్ యూ జిల్లా అధ్యక్షులు ఎం.సురేష్, నారాయణఖేడ్‌లో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కిండిదొడ్డి సతీష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమార్, సదాశివపేటలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్, జోగిపేటలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ జహీరాబాద్‌లో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి రాజేష్, మాట్లాడుతూ..

ఈ రాష్ట్ర ముఖ్యమంత్రికి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న విద్య రంగ సమస్యలు పరిష్కరించకుండా పక్క రాష్ట్రంలో తిరగడం సిగ్గుచేటున్నారు. ఎలక్షన్ మీద ఉన్న సోయి చదువులు మీద లేదన్నారు. రాష్ట్రంలో కార్పొరేట్, ప్రైవేట్ ఫీజుల దందా కొనసాగుతున్నప్పటికీ.. ప్రభుత్వం వాటి నియంత్రణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. మంత్రులు ఉపసంఘం, తిరుపతిరావు కమిటీ రిపోర్ట్ బహిర్గతం చేయకపోవడం చూస్తే.. ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనూకులంగా వ్యవరిస్తున్నట్లుగా ఉందన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా యూనిఫామ్ ఇవ్వలేదని.. కొన్ని టైటిల్స్ పాఠ్యపుస్తకాలు పంపలేదన్నారు. పాఠశాల్లో టీచర్లు లేరని, పారిశుద్ధ్య కార్మికులు లేరని.. ఇలా అనేక సమస్యలతో విద్యాసంవత్సరం ప్రారంభమైనా.. నిర్దిష్టమైన చర్యలను ప్రభుత్వం తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాగునీరు, మధ్యాహ్న భోజనం బిల్లుల పెండింగ్, మూత్రశాలలు, సరైన మౌళిక సదుపాయాలు లేక ప్రభుత్వ విద్యారంగం గొల్లుమంటుందన్నారు. మన ఊరు-మనబస్తీ-మనబడి నిధులు గుత్తేదారులు తూతూమంత్రంగా మాత్రమే పనులు జరిగాయిగానీ.. ఎక్కడా సరిగ్గా పాఠశాలలకు ఉపయోగపడింది లేదని ఆరోపించారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం హామీ అందని ద్రాక్షగా మారిందన్నారు. ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇంకా అందివ్వలేదన్నారు. లెక్చరర్స్ లేక విద్యార్థులు కు పాఠాలు ఎలా అర్థమవుతాయని ప్రశ్నించారు. ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయన్నారు. రాష్ట్రంలో గత నాలుగేళ్ల నుండి ఫీజు రీయంబర్స్‌మెంట్స్ అండ్ స్కాలర్ షిప్స్ రూ.5,177 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని.. వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గురుకులాలు, కెజిబివిలు, ఇంటర్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేసిన కేజీబీవీలకు భవనాలు లేక.. అరకొర సౌకర్యాలతో అద్దె భవనాల్లో నడుస్తున్నాయన్నారు. రాష్ట్రంలో భారీ సంఖ్యలో టీచర్,లెక్చరర్స్ ఖాళీలు ఉన్నాయి. వాటి భర్తీ చేయడం లేదన్నారు. ఒక్క డీఎస్సీ ఇప్పటివరకు వేయలేదన్నారు. అందుకే ఈ సమస్యలను పరిష్కారం చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను కదిలించి బంద్ నిర్వహిస్తున్నామని ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కారం చేయా లని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాల్లో సంగారెడ్డిలో నాయకులు (పీడీఎస్‌యూ) ఉపాధ్యక్షులు గంజా హర్షత్, సాయి, కార్యదర్శి శ్రీకాంత్, నాయకులు ప్రవీణ్, ఆనంద్, ఎస్ఎఫ్ఐ నాయకులు రజినీకాంత్,రవి, పుండలిక్, రాజు, ఏఐడీఎస్ఓ నాయకులు సాయి, నారాయణఖేడ్‌లో ఎస్ ఎఫ్ఐ నాయకులు శ్రీనివాస్, పవన్, శ్రీరామ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు సురేష్, రాజు ఏఐఎస్ ఎఫ్ జిల్లా కుమార్, ఏఐ ఏస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి అశోక్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపా ధ్యక్షులు సతీష్, శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు ఇసాక్, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, శ్రీమన్, ప్రవీణ్, సదాశివపేటలో డీవైఎఫ్ఐ నాయకులు యూసుఫ్, అబ్దుల్, మతిన్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రజనీకాంత్, నాయకులు రమేష్, రవి, పాండు, జహీరా బాద్‌లో విష్ణువర్ధన్, హరీష్ దుర్గప్రసాద్, జోగిపేటలో మం డల కార్యదర్శి రేణుకుమార్, మండల ఉపాధ్యక్షుడు శ్రీనివా స్, ఎస్ఎఫ్ఐ నాయకులు పండు, శ్రీకాంత్ తదతరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-వెల్దుర్తి : యావత్ దేశంలోనే కళ్యాణ లక్ష్మి పథకం తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారని నర్సాపూర్ శాసనసభ్యులు మదన్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ఆవరణములో ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి అధ్యక్షతన 38 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే మదన్ రెడ్డి చేతులమీదుగా అందజేశారు. అందులో భాగంగానే గతంలో రెండు పడక గదుల పంపిణీ చేయగా లబ్ధిదారులకు ఇండ్ల పట్టా సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం డబుల్ బెడ్ రూమ్ కట్టించి అందజేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలను అందజేయడం జరిగిందన్నారు. కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే 24 గంటల విద్యుత్తును సరఫరా చేస్తుంటే కాంగ్రెస్ నాయకులు ఓర్వలేక అభివృద్ధిని చూసి తట్టుకోలేక ఓర్వలేక లేనిపోని అబండాలు ప్రజలకు కల్పిస్తున్నారన్నారు. అనంతరం చర్లపల్లి చర్లపల్లి రామయపల్లి పలు గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు అధికారులు అన అధికారులు పాల్గొన్నారు

అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం



నవతెలంగాణ-నార్సింగి

పంచాయితీ కార్మికులు తమ డిమాండ్ల సాధన కోసం గత ఏడు రోజులుగా సమ్మె కొనసాగిస్తున్నారు. తమ న్యాయ బద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని ఎన్నో సార్లు ప్రభుత్వాన్ని కోరినా తమ గోడు వినకపోవడం వల్లనే తాము సమ్మె బాట పట్టామన్నారు. అయినా తమను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని నిరసన తెలుపుతూ నార్సింగి పట్టణం అంగడి బజార్ చౌరస్తాలో గల డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పంచాయితీ కార్మికులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నార్సింగి గ్రామ పంచాయితీ కార్మికులతో పాటు మండలంలోని వివిధ గ్రామాల పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

విద్యుత్ సిబ్బందిపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

ఎలక్ట్రిసిటీ యూనియన్ జిల్లా అడ్వయిజర్ స్వామి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్) 3

విద్యుత్ అధికారులు సిబ్బందిపై దాడులకు పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అడ్వయిజర్ బి. స్వామి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ విద్యుత్ సిబ్బంది రంగాయిపల్లి గ్రామ శివారులోని స్టీల్ పరిశ్రమ పక్కన చెట్లను నరుకుతుండగా విద్యుత్ ఏడీతో పాటు సిబ్బందిపై దాడికి పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. దిడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం, మరియు విద్యుత్ మేనేజ్‌మెంట్ స్పందించి విద్యుత్ ఉత్యోగులకు భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. తిరిగి ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్వామి తెలిపారు.

వైన్ షాపులను తనిఖీ చేసిన ఎక్సైజ్ అధికారులు

నవతెలంగాణ- నిజాంపేట



నిజాంపేట మండల కేంద్రంలోని లాస్య రేణుక , వైన్ షాపులను రామయంపేట ఎక్సైజ్ ఎస్సై విజయ్ సిద్ధార్థ సాధారణ తనిఖీలో భాగంగా బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైన్ షాప్‌లలో రిజిస్టర్లను తనిఖీ చేశారు. సంతృప్తికరంగానే ఉందన్నారు. ఎలాంటి కల్తీ మద్యం అమ్మిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వైన్ షాప్ యజమానులకు తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ దుర్గారెడ్డి, శ్రీకాంత్, స్వామి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

టీచర్ల పదోన్నతులు, నియామకాల ప్రక్రియ ప్రారంభించాలి



టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సంగయ్య, వెంకట్రామిరెడ్డి

నవతెలంగాణ - మెదక్

ఉపాధ్యాయుల బదిలీలపై హైకోర్టులో కేసు పరిష్కారం ఆలస్యమయ్యే అవకాశం ఉన్నందున నియామకాల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని టిపిటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సంగయ్య, వెంకట్రామిరెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మెదక్ పట్టణంలోని టిపిటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ పోస్టులు, ఎస్జీటీ పోస్టులు ఏండ్ల తరబడి ఖాళీగా ఉండటంతో సబ్జెక్టు టీచర్లు లేక విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వేసవికి ముందే పూర్తి కావాల్సిన బదిలీలు ప్రభుత్వ నిర్లక్ష్యం, కోర్టు స్టే కారణంగా నిలిచిపోయినందున విద్యా సంవత్సరం ప్రారంభమైనా బదిలీల వివాదం పరిష్కారం కాలేదన్నారు. ఇప్పటికైన ఉపాధ్యాయుల సర్దుబాటు వివరాలు తెప్పించుకొని, విద్యా రంగ పరిస్థితిని సమీక్షించి,ఉపాధ్యాయుల నియామకం నోటిఫికేషన్ ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టిపిటీఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండల్ రెడ్డి, ఉపాధ్యాయ దర్శిని ఎడిటర్ శశిధర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు యాదగిరి, విట్టల్ రెడ్డి, గోపాల్, భాగ్యలక్ష్మి, జిల్లా కార్యదర్శిలు నసీరుద్దీన్, కొమ్మ శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్లు హీరాలాల్, సత్యనారాయణ, యాదగిరి పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం







నవ తెలంగాణ-నర్సాపూర్

విద్యాసంస్థలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన బంద్ నర్సాపూర్‌లో విజయవంతమైంది. నర్సాపూర్ పట్టణంలో కొన్ని విద్యాసంస్థలు ముందస్తుగా బందు పాటించగా. మరికొన్ని విద్యాసంస్థలను ఎస్ఎఫ్ఐ నాయకులు బందు చేయించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా రాస్తారోక్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్ ,డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్ ,నాయకులు రాజేష్, నరేందర్, మోహన్ ,సాయికుమార్, భాను ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-టేక్మాల్

విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను తక్షణమే పంపిణీ చేయాలని. విద్యార్థులకు రెండు జతల యూనిఫాం అందించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి విజయ్ డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాలలు బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అందించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాయకులు రాజేష్ నరేందర్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-మెదక్ టౌన్

విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం తలపెట్టిన విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ చేయాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ లెక్చరర్స్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు. విద్యాసంస్థలు ప్రారంభమై 25 రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలను పూర్తిస్థాయిలో పంపిణీ చేయలేదన్నారు. అలాగే రెండు జతల యూనిఫాం అందజేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న అక్షయపాత్ర భోజనాన్ని రద్దుచేసి మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు కేటాయించాలని కోరారు. జిల్లాలో ఉన్నా ప్రభుత్వ బడులను మన ఊరు మనబడి పథకం కింద చేర్చి పాఠశాల అన్నిటినీ అభివృద్ధి చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలన్నారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలకు కిట్స్ పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్లను నియమించాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అందించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తూ చలో హైదరాబాద్ కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి అజయ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి దినాకర్, పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి మహేష్, నాయకులు నవీన్, రాకేష్, కృష్ణ, మణికాంత్, రమేష్, పోచయ్య తదితులున్నారు.

పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి బస్వారాజ్
- తూప్రాన్‌లో కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన
- అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం







నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలనీ సీఐటీయూ జిల్లా కార్యదర్శి బస్వరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెలో భాగంగా పెద్దశంకరంపేటలో మాట్లాడారు. పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె ఏడవ రోజుకు చేరుకుందన్నారు. ప్రభుత్వం పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలన్నారు. పంచాయతీ కార్మికులకు జి ఒ నంబర్ 60 ప్రకారం జీతాలు పెంచి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు సంఘం అధ్యక్షులు పల్లెబోయిన రాములు. బాధ్యులు దాసు సురేందర్ చాకలి రాములు సంగయ్య మల్లేశం సాయిలు లచ్చమ్మ సాయమ్మ అధిక సంఖ్యలో ఆయా గ్రామాల పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్‌తో జాక్ ఇచ్చిన పిలుపు మేరకు గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె నేటికి ఏడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మనోహరాబాద్‌లో గ్రామపంచాయతీ కార్మికులు కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. అలాగే తూప్రాన్‌లో సీఐటీయూ గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు గత ఏడు రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించక పోవడం సిగ్గుచేటన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శేఖర్, మహేష్, వెంకట్, స్వామి, నర్సింలు, శ్రీకాంత్, నర్సింగరావ్, రాజు, సరిత, లక్ష్మి, సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-టేక్మాల్

గ్రామపంచాయతీ కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటామని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మర రమేష్ అన్నారు. బుధవారం ఎంపీపీ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాను ఆయన సందర్శించి మద్దతు తెలిపారు. అనంతరం రమేశ్ మాట్లాడుతూ రోజు గ్రామ గ్రామాన చెత్తను ఉడిసి వారు మైల బడిపోతున్న వారి బతుకులు మరుగున పడుతున్నాయని గుర్తు చేశారు. కార్మికుల కష్టాన్ని గుర్తించలేని కేసీఆర్ ముఖ్యమంత్రిగా కొనసాగే అర్హత లేదన్నారు. సబ్బులు బట్టలు బూట్లు బ్లౌజులు అందివ్వడంలో విఫలమైపోతున్నారన్నారు. మల్టీపర్పస్ విధానాన్ని ప్రవేశపెట్టి కార్మికులకు అయోమయానికి గురి చేస్తున్నారన్నారు. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. మాన్ కిషన్, సుధాకర్ , మోహన్, కిషోర్, మజహార్, మహేష్ రెడ్డి, సాగర్, మల్లారెడ్డి, సత్యనారాయణ, కడుపు వెంకయ్య, దుబ్బగాళ్ల భూమయ్య, నాగయ్య, సంగమేశ్వర్, కాజా, సిద్దు, వెంకట్ గౌడ్, గోపాల్, అశోక్ గౌడ్, శ్రీనివాస్‌లు పాల్గొనారు.

రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం





నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

కాంగ్రెస్ ప్రభుత్వంలో రోజుకు ఏడు గంటల విద్యుత్ ఇవ్వడంతో పంటలు పండక రైతుల ఆత్మహత్యలు జరిగేవని ఎఫ్‌డీసీ చైర్మెన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ హయాంలో వ్యవసాయం దండగ అన్న సమయం నుంచి నేడు కేసీఆర్ పాలనలో వ్యవసాయాన్ని పండగ చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. తెలంగాణ పీసీసీ ప్రసిడెంట్ ఉచిత విద్యుత్‌పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మనోహరాబాద్‌లో చేపట్టిన కార్యక్రమంలో వంటేరు ప్రతాప్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వాల కాలంలో రైతులు సాగునీటి కోసం యూరియాల కోసం ఉద్యమాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్‌ముదిరాజ్, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు బాషబోయిన చంద్రశేఖర్‌ముదిరాజ్, నాయకులు పురం రవిందర్‌ముదిరాజ్, రంగాయిపల్లి సర్పంచ్ నాగభూషణం, కాళ్ళాకల్ ఉపసర్పంచ్ తుమ్మల రాజుయాదవ్, ఎంపీటీసి పొట్టొల్ల లత వెంకట్‌గౌడ్, నాయకులు బడికోలు ప్రభాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పంచమి రేణుకుమార్, మన్నె ధర్మేందర్, జావీద్‌పాషా, పంజా భిక్షపతిలతో అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట : మండల కేంద్రంలోని నూతన బస్టాండ్ సమీపంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను డప్పు చప్పులతో ఊరేగింపుగా ఎదుర్కొని దహనం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ దేశెట్టి సిద్ధరాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ రాష్ట్ర ప్రభుత్వం అందించినప్పటికీ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మూడు గంటల కరెంటు సరిపోతదనడం అతని మూర్ఖత్వానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల మహేష్ మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ సంపత్, నిజాంపేట పిఏసిఎస్ చైర్మన్ పప్పుల బాపిరెడ్డి, రామాయంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ వై వెంకటేశం, మెదక్ నియోజకవర్గ ఇన్చార్జి రంజిత్ గౌడ్ ,నిజాంపేట ఉపసర్పంచ్ బాబు గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు చలిమేటి నాగరాజు, యూత్ అధ్యక్షుడు మావురం రాజు, రైతు సమన్వయ సమితి సభ్యులు కొమ్మాట చంద్రయ్య, బిఆర్ఎస్ నాయకులు లక్ష్మీ నరసింహులు వార్డ్ మెంబర్ తిరుమల్ గౌడ్, ,ఎల్ రాములు గౌడ్, నగేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-పెద్దశంకరంపేట : ఉచిత విద్యుత్ అవసరం లేదని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పెద్దశంకరంపేట బీఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎంపీటీసీ బి దత్తు సుభాష్ గౌడ్ రాములు అశోక్ అంజయ్య శంకర్ గౌడ్ పున్నయ్య మోహన్ కోటయ్య రాజు పిఏసిఎస్ చైర్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-రేగోడు : ఉచిత విద్యుత్ అవసరం లేదని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖలపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బుచ్చయ్య, పిఏసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, ఎంపీటీసీ నర్సింలు, బీఆర్ఎస్ పార్టీ రేగోడు గ్రామ అధ్యక్షులు రా చోటి సుభాష్, సర్పంచ్ నర్సింలు, మాజీ కోఆప్షన్ మొయిజోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-మెదక్ టౌన్ : రైతుల ఉసురు పోసుకుంటే పుట్టగతులు లేకుండా పోతారని కాంగ్రెస్ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు ఎం గంగాధర్ మండిపడ్డారు. గురువారం మెదక్ పట్టణం రాందాస్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ వ్యవసాయ రైతు వ్యతిరేక ఆలోచనల విధానానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణ పార్టీ అధ్యక్షులు ఏం గంగాధర్, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ రైతును రాజు చేయాలని తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక విధాలుగా చేయూతను అందిస్తున్నది. వ్యవసాయానికి 24 గంటల పాటు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం పంట పెట్టుబడి, రైతుబీమా వంటి కార్యక్రమాలతో రైతులకు అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గడ్డమీద కృష్ణ గౌడ్, కౌన్సిలర్లు ఆకిరెడ్డి కృష్ణారెడ్డి , నర్వ లక్ష్మీనారాయణ గౌడ్ ,వంజరి జయరాజ్, మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, మధు, నాయకులు లింగారెడ్డి, మోచి కిషన్, ఉమర్ సోహెల్, పెరికె కిషన్, బత్తుల ప్రసాద్, కసాపురం కిరణ్, సురేష్ సోను, భువన చంద్ర, శివ, నగేష్, రుక్మాచారి, శ్రీరాములు, ముకుందం, గట్టేశ్, గుండు బాలరాజ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొల్చారం : వ్యవసాయానికి 3 గంటల కరెంటు సరిపోతుందని పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అమెరికాలో చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని తెలంగాణ రైతాంగానికి క్షమాపణ చెప్పాలని మండల బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రం కొల్చారంలో మెదక్- హైదరాబాద్ జాతీయ రహదారిపై పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను మండల బీఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గౌరీ శంకర్, యువత అధ్యక్షుడు సంతోష్ రావు, జిల్లా నాయుడు ముత్యంగారి సంతోష్ కుమార్‌లు మాట్లాడారు. వ్యవసాయానికి 3 గంటల కరెంటు సరిపోతుందని, 24 గంటల కరెంటులో బీఆర్ఎస్ ప్రభుత్వం కమీషన్లు తీసుకుంటుందని రేవంత్ రెడ్డి చేసిన తప్పుడు ఆరోపణలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాల హయాంలో విడతల వారిగా రాత్రి వేళ కరెంటు ఇచ్చేవారని దీంతో ఎంతోమంది రైతులు పాము కాటు, విద్యుత్ షాక్‌లతో మరణించిన సంఘటనలు ఉన్నాయని గుర్తుచేశారు. పోరాటాల ఫలితంగా ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతుల పక్షపాతిగా సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం 24 గంటల కరెంటును అందించడం పట్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్ గౌడ్, అంజనేయులు, దేవన్నగారి శేఖర్, యాదాగౌడ్, కాశీనాథ్, రమేష్, రవీందర్ గౌడ్, దుర్గేష్ పాల్గొన్నారు.











నవ తెలంగాణ-నర్సాపూర్ : వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అవసరం లేదని టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో. గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు భోగచంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు పంబల బిక్షపతి, నాయకులు హబీబ్ ఖాన్, కుమ్మరి నాగేష్, సూరారం నరసింహులు సత్యం గౌడ్, ఆంజనేయులు గౌడ్, సాగర్, దావూద్, తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేటలో... : టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి వ్యవసాయానికి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్ విషయంలో అనుచిత వాక్యాలు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం మండల కేంద్రమైన శివంపేటలోని ప్రధాన రోడ్డుపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు. రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం రేవంత్ రెడ్డి రైతులకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, శివంపేట మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, గూడూరు గ్రామ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నవ తెలంగాణ-నర్సాపూర్

మండల కేంద్రమైన శివంపేటలోని ఎంపీడీవో కార్యాలయం ముందు పంచాయతీ కార్మికుల సమ్మె బుధవారం 7వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా మెదక్ జిల్లా సీఐటీయూ ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ పంచాయతీ కార్మికులకు మద్దతు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ కార్మికులకు చెల్లించవలసిన వేతనాలతో పాటు, పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికుల విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు రూ.19 వేల వేతనం చెల్లించాలని పంచాయతీ కార్మికులకు పర్మిట్ చేయాలి బీమా సౌకర్యం ఆరోగ్యం హెల్త్ కార్డు కల్పించాలలన్నారు.. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికుల అధ్యక్షుడు శివకుమార్, ఉపాధ్యక్షులు బాలకృష్ణ, వెంకటేష్, మాణిక్యం, చంద్రయ్య, కాంతమ్మ సత్యమ్మ, నరసమ్మ పద్మ తదితరుల ఉన్నారు

నర్సాపూర్‌లో 2.30 కిలోల గంజాయి పట్టివేత



నవ తెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలో డిస్టిక్ ఎక్సైజ్ ట్రాన్స్‌పోర్టు ఆధ్వర్యంలో 2 కిలోల 30 గ్రాముల గంజాయిని బుధవారం పట్టుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డిస్టిక్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ ఎంఎ రజాక్ నర్సాపూర్ ఎక్సైజ్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. నమ్మదగిన సమాచారం మేరకు నర్సాపూర్ పట్టణంలోని విగ్నేశ్వర కాలనీకి చెందిన మహమ్మద్ సమీరోద్దీన్ అనే వ్యక్తి ఇంటిపై దాడులు నిర్వహించగా 2 కిలోల 30 గ్రాముల గంజాయి దొరికిందన్నారు. నిందితుడి నుంచి వివరాలు సేకరించగా దూల్ పేట్ నుంచి కిలోకు రూ.14 వేలు వెచ్చించి తీసుకువచ్చినట్లు తెలిపారు. 15 గ్రాముల చొప్పున ఒక్కో ప్యాకెట్‌ను తయారుచేసి ఒక్క ప్యాకెట్ కు రూ.700 లకు అమ్ముతున్నాడని తమ విచారణలో తేలిందన్నారు. నిందితుడి సెల్ ఫోన ఆధారంగా గంజాయిని కొనుగోలు చేసిన వారి వివరాలు సేకరించామని, వారిని కూడా అదుపులోకి తీసుకుంటామని తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి కేసు నమోదు చేశామని కోర్టులో హాజరు పరుస్తామని తెలియజేశారు. ఈ దాడులో డీటీఎఫ్ సీఐ నరేందర్,హెడ్ కానిస్టేబుల్ చంద్రయ్య, ఎల్లయ్య, కానిస్టేబుల్స్ రాజు, నరేష్ ,రవి, హరీష్, నవీన్, యశోదలు ఉన్నారు.



సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు కృషి మరువలేనిది



నవతెలంగాణ- గజ్వేల్

ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి హరీష్ రావు కృషి మరువలేని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. బుధవారం సీఎం మిని క్యాంప్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళితో కలిసి యువతకు ఉచిత లైసెన్సులను పంపిణీ చేశారు. బుధవారం సీఎం మినీ క్యాంప్ కార్యాలయంలో యువతి యువకులకు లైసెన్స్ స్లాట్ బుక్ అయిన 250 మందికి బుకింగ్స్ స్లాట్స్ పత్రాలను అందజేశామన్నారు. కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ ఎన్సి రాజమౌళి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, గజ్వేల్ జెడ్పిటిసి పంగా మల్లేశం గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా కౌన్సిలర్లు గుంటుకు శిరీష రాజు, గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, ఉపేందర్ రెడ్డి,నాయకులు తోట శ్రీనివాస్, ఆర్కే శ్రీనివాస్, అహ్మద్ స్వామి చారి, తదితరులున్నారు.

నాగసముద్రాలలో వికలాంగుల గ్రామ కమిటీ



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని నాగసముద్రాల గ్రామంలో బుధవారం వెన్నెల వికలాంగుల మండల సమాఖ్య మండల అధ్యక్షుడు చిట్టెల సంపత్ ఆధ్వర్యంలో వికలాంగుల గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా అప్పీస రాజయ్య, ఉపాధ్యాక్షుడిగా యాల రాజేశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పారునంది జ్ఞానేశ్వరి, సహాయ కార్యదర్శులుగా బోయిని మల్లయ్య, కడారి శ్రీనివాస్, కోశాధికారిగా చిట్యాల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా అన్నబోయిన రవి, బోయిని సహదేవ్, పస్తం మనవ్వ పర్వతం సారవ్వ, జుట్టు రాజవ్వ గ్రామ కార్యదర్శి శ్రీకాంత్, వార్డు సభ్యుడు శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జూటామాటల రేవంత్



నవతెలంగాణ-అక్కన్నపేట

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చే ఉచిత కరెంటుపై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పెసరి సాంబరాజు ఆధ్వర్యంలో బుధవారం దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ద్రోహి రేవంత్ రెడ్డి అని ఆరోపించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ పచ్చగా వర్ధిల్లుతుంటే ఓర్వలేని రేవంత్ రెడ్డి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ రైతును రాజు చేయాలని ముందుకు పోతుంటే, కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాత్రం రైతన్నలపై తుపాకీ ఎక్కుపెడుతున్నారని అన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేసి సంపాదించుకునే ఆయనకు, వ్యవసాయం గురించి ఏమీ తెలుసని ఎద్దేవ చేశారు.. రాబోవు ఎన్నికల్లో రైతన్నలు కాంగ్రెస్ కు కరెంట్ షాక్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి భూక్యా మంగా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అశోక్ బాబు, ఎస్సీ సెల్ అధ్యక్షులు యాస శ్రీనివాస్, గుడాటిపల్లి ఎంపీటీసీ రవి, యూత్ నాయకులు సంపత్, శ్యామ్, ఇతర పార్టీ పెద్దలు కార్యకర్తలు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మతో శవయాత్ర నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-కోహెడ

రైతులకు 24 గంటల విద్యుత్ అవసరం లేదని పార్లమెంటరీ సభ్యుడు రేవంత్‌రెడ్డి చేసిన వాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ మండల నాయకుల ఆధ్వర్యంలో బుధవారం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మతో పాత బస్టాండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు శవయాత్ర నిర్వహించి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కరెంట్ ఎప్పుడు వచ్చేదో, పోయేదో తెలియకుండా ఉండేదని బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేక కరెంట్ కొరత లేకుండా ఉంటుందన్నారు. రైతుల సంక్షేమాన్ని కోరె ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. రైతులకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తుందన్నారు. రేవంత్‌రెడ్డి చేసిన మాటలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రశ్రీహరి, పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, వైస్ఎంపీపీ తడకల రాజిరెడ్డి, సీనియర్ నాయకులు కొక్కుల సురేష్, ఎంపీటీసీ జాగిరి కుమారస్వామి, కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ ఖదీర్, చిగురుమామిడి మండల ఇంఛార్జీ కర్ర రవీందర్, మాజీ జెడ్పీటీసీ పొన్నాల లక్ష్మణ్, భీంరెడ్డి రాజిరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు జాలిగం శంకర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేల్పుల శంకర్, సోషల్ మీడియా నాయకుడు గుగ్గిళ్ల కార్తిక్, యూత్ ఉపాధ్యాక్షుడు తోట రాజ్‌కుమార్, గ్రామశాఖ అధ్యక్షుడు బండ వెంకటస్వామి, కార్యదర్శి బబ్బురి శ్రీనివాస్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతో బీఆర్ఎస్ చిల్లర రాజకీయాలు

నవతెలంగాణ-నంగునూరు

ఓటమి భయంతో కేటీఆర్, హరీష్‌రావులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి మండిపడ్డారు. బుధవారం నంగునూరు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. 24 గంటల ఉచిత విద్యుత్ పైన రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరించి సిగ్గులేకుండా బీఆర్ఎస్ నాయకులు చిల్లర మల్లర రాజకీయాలకు తెగించారాని విమర్శించారు. నాడు ఉచిత విద్యుత్ కు పునాది వేసిందే కాంగ్రెస్ అనే సంగతి మర్చిపోయిన సన్నాసులకు కాంగ్రెస్ గొప్పతనం కనపడదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ నిండు సభలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైస్ రాజశేఖర్ రెడ్డిని పొగిడిన సంగతి గుర్తు చేశారు. ఉచిత విద్యుత్ పేరుతో కేసీఆర్ రైతులను మోసగిస్తూ రాష్ట్ర సంపదను కొల్లగొట్టి జేబుల్లో నింపుకుంటున్న నిజాన్ని చెబితే దానికి రైతులకు వ్యతిరేకంగా మాట్లాడరని కట్టుకథలు అల్లిన పింకు మీడియా చెవిటిదని దుయ్యబట్టారు. నాణ్యమైన విద్యుత్ ను అందించడం లేదని పేర్కొన్నారు. ఇదే విషయమే రేవంత్ రెడ్డి అమెరికాలో వ్యాఖ్యలు చేయగా దానిని బీఆర్ఎస్ పార్టీ నాయకులు వక్రీకరించి దుష్ప్రచారం చేయడం సిగ్గుమాలిన తనమన్నారు. విద్యుత్ సంస్థల వద్ద కమిషన్ల కక్కుర్తి కోసమే ఉచిత విద్యుత్ పేరుతో విద్యుత్ సంస్థలను దాదాపు 60 వేల కోట్ల రూపాయలను అప్పుల్లో ముంచారని ఆరోపించారు.అప్రకటిత కోతల కరెంట్ ఇస్తున్న ప్రభుత్వం రైతులకు పేరుకు మాత్రం ఉచిత విద్యుత్ అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. చిన్న, సన్న కారు రైతులకు ఒక ఎకరా నీరు పారించడానికి ఒక గంటపాటు నాణ్యమైన కరెంట్ అందిస్తే సరిపోతుందన్నారు. ఇలా ఎనిమిది గంటల పాటు నాణ్యమైన విద్యుత్ అందిస్తే రైతులకు సరిపోతుందని రేవంత్ రెడ్డి మాటాలలో తప్పు ఎక్కడ ఉందో బీఆర్ఎస్ నాయకులు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. చిల్లర రాజకీయాలు చేస్తున్న కేసీఆర్ పార్టీని వచ్చే ఎన్నికల్లో రైతుల కోపాగ్నికి తప్పదని హెచ్చరించారు.ఈ సమావేశంలో నంగునూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు అనరాజు నాగరాజు, దేవులపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతి స్టేట్.. చెప్పేది సీబీఎస్‌సీ

- అధిక ఫీజులు వసూలు చేస్తున్న వైన్యం
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-ములుగు

కార్పొరేట్ విద్యా సంస్థలు అధిక ఫీజుల పేరిట నిలువు దోపిడీకి పాల్పడుతున్నాయి. అనుమతుల్లేకున్నా అధిక ఫీజులు దండుకుంటున్నాయి. ఇంటర్నేషనల్, సీబీఎస్ఈ పేర్లతో ప్రచారం చేస్తూ తల్లిదండ్రులు, విద్యార్థుల్ని ఆకర్షిస్తున్నాయి. డిస్ట్రిక్ట్ ఫీ రెగ్యులేషన్ కమిటీ ఉనికి ప్రశ్నార్థకమైంది. ఒక స్కూల్కు స్టేట్ అనుమతులు పొంది సీబీఎస్‌సీ నడుపుతున్నారు. ప్రయివేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీ, అనుమతులు, అదనపు తరగతుల నిర్వాహణ విషయంలో విద్యాశాఖ తనిఖీ చేసి ఆదేశాలు జారీ చేసిన వారి ఆదేశాలను సైతం తుంగలో తొక్కుతున్నారు. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అక్షర జ్ఞానం అభివృద్ధికి సోపానం. విద్యనందించడం అనేది సామాజిక బాధ్యతగా ఉండాలి. ఇవేవీ కార్పొరేట్ విద్యా సంస్థలకు పట్టలేదు. విద్యను వ్యాపారం చేశారు. నిబంధనల్ని తుంగలోతొక్కి ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. కార్పొరేట్ స్కూల్స్ చదివితే తమ పిల్లలకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఆశపడుతున్న తల్లిదండ్రుల ఆశల్ని ఆసరాగా చేసుకుంటున్న ప్రయివేట్ విద్యా సంస్థలు దోపిడీకి పాల్పడుతున్నాయి. ములుగు మండలంలోని తునికి బొల్లారంలో గోల్డ్ స్టోన్ అకాడెమీ పాఠశాలను ఇటీవలే ప్రారంభించారు. సీబీఎస్‌సీ పేరిట వెలిసిన స్కూలుకు ఇంకా అనుమతిరాలేదు. అయినా వేసవి నుంచే అడ్మిషన్లు తీసుకుంటున్నారు. ఈ పాఠశాలకు సీబీఎస్‌సీ పేరుతో అనుమతుల్లేకున్నా అడ్మిషన్లు తీసుకుంటూ స్కూల్ నడుపుతున్నారు. సిబిఎస్‌సి పాఠ్యాంశాలు పేరుతో విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు. ఈ



స్కూల్లో ఫీజుల పట్టిక చదివితేనే గుబులు పుడుతుంది. 7వ తరగతి రూ.65 వేలు, ఎల్‌కేజీ ఒకటో తరగతికైతే రూ.50 వేల పైనే ఫీజులున్నాయి. వందలాది మంది విద్యార్థుల్ని పదుల సంఖ్యలో బస్సులు పెట్టి తరలిస్తున్నారు.

నిబంధనలు భేఖాతరు

ఇటీవల మండల విద్యాధికారి ఉదయ భాస్కర్‌రెడ్డి తన సిబ్బందితో గోల్డ్ స్టోన్ పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల అనుమతులు తరగతి గదులు తనిఖీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ స్టేట్ నియమ నిబంధనలను పాటించాలని, ఒకవేళ పాటించకుంటే పాఠశాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయినా పాఠశాల యాజమాన్యం తీరు మారలేదు. తమ స్కూలు సీబీఎస్సీ సిలబస్ మాత్రమే చెప్తుందని విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు. హాస్టల్స్, బస్సులకు సంబంధించి అనేక నిబంధనలున్నాయి. 2010 తర్వాత ప్రతి పాఠశాలలో పేరెంట్స్, టీచర్స్, అసోషియేషన్ ఏర్పాటు చేసి విద్యార్థుల తల్లిదండ్రుల్ని భాగస్వామ్యంతో ఫీజుల్ని నియంత్రించాల్సి ఉంది. ఇది జిల్లాలో ఎక్కడా అమలు కావడంలేదు. డిస్ట్రిక్ట్ ఫీ రెగ్యులేషన్ కమిటీ ఉనికే ప్రశ్నార్థకమైంది. ప్రతి స్కూల్లో అడ్మిషన్ ఫీజు రూ.100, రిజిస్ట్రేషన్ ఫీజు రూ.500, రిఫండబుల్ కాషన్ డిపాజిట్ రూ.5 వేలకు మించకూడదని చట్టం ఉన్నా అడ్మిషన్ ఫీజు రూ.10 వేలు, రిజిస్ట్రేషన్ ఫీజు రూ.వెయ్యి వసూలు చేస్తున్నారు. జీవో ఎంఎస్ 246 ప్రకారం ప్రయివేట్ పాఠశాల నిర్వాహణలో సమాజాన్ని భాగస్వామ్యం చేయాలని ఉన్నా ఎక్కడా అమలు కావడంలేదు. 2013 తర్వాత స్కూల్స్ బోర్డులపై ఈ టెక్నో, ఒలింపియాడ్స్, కాన్సెప్ట్ వంటి పేర్లు పెట్టకూడదని ఉన్నా వాటిని పెట్టుకుంటున్నారు. అనుమతుల్లేకపోయినా స్కూల్స్ నడుపుతున్నా వసూలు చేస్తున్నా, అధిక ఫీజులు వసూలు చేస్తున్నా రు. 'అనుమతుల్లేని స్కూల్ను మూసే యాలి. జిల్లా వ్యాప్తంగా ఇంటర్నేషనల్, సీబీఎస్ పేరిట స్కూల్స్ వెలుస్తున్నాయి. కొన్ని తరగతులకే అనుమతులన్నా పైతరగతుల్ని నడుపుతున్నారు' అని విద్యార్థి సంఘాలు హెచ్చరిస్తున్నా పట్టించుకునేవారే కరువయ్యారు.

అడ్మిషన్ వాపస్

నా పేరు మహేష్ గ్రామం క్షీర సాగర్. నా కూతురు ఎల్కేజీ చదువుతోంది. ఎల్కేజీ కోసం గోల్డ్ స్టోన్ స్కూల్లో రూ.45 వేలు ఫీజు చెల్లించమన్నారు. ట్రాన్స్పోర్టేషన్ కోసం రూ.9,500 అదనంగా వసూలు చేస్తున్నారు. ఈ స్కూలకు సీబీఎస్సీ రిజిస్ట్రేషన్ లేదని, మాకు సీబీఎస్ఈ స్కూల్ అని చెప్పి మోసం చేశారు. అందుకే నా కూతురును ఈ స్కూల్ నుండి తీసుకెళ్తున్నా. రూ.5 వేలు అడ్మిషన్ కోసం ఇస్తే అందులోనుంచి రూ.3,500 మాత్రమే తిరిగి ఇచ్చారు.

చర్యలు తీసుకుంటాం



తునికిబొల్లారంలోని గోల్డ్ స్టోన్ స్కూల్‌కు స్టేట్ రిజిస్ట్రేషన్ మాత్రమే ఉంది. స్టేట్ సిలబస్ మాత్రమే బోధించాలి. సిబిఎస్‌సి సిలబస్ చెబితే చర్యలు తీసుకుంటాం.

- ఉదయ భాస్కర్ రెడ్డి, ఎంఈఓ

గ్రామపంచాయతీ కార్మికులపై వేధింపులు ఆపాలి

- సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య









నవతెలంగాణ-వర్గల్ : గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె ఏడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వం యూనియన్ నాయకత్వంతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఏడు రోజులు జరుగుతున్న సందర్భంగా ప్రభుత్వ అధికారులు గ్రామపంచాయతీ కార్మికులపై వేధింపులు పాల్పడుతున్నారని విమర్శించారు ప్రజల శ్రేయస్సు కోసం పనిచేసిన గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ప్రభుత్వం నియమించిన పిఆర్సి కమిటీ ప్రకారం కనీస వేతనం రూ.19,500 అమలు చేయాలని, ఈఎస్ఐ పిఎఫ్ అమలు జరపాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీలో 99 శాతం మంది దళితులే పనిచేస్తున్నారని వారి కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రంగారెడ్డి గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు, చెన్నయ్య చంద్రం యాదగిరి ఎల్లం కరుణాకర్ నారాయణ యాదమ్మ లక్ష్మీ కుమార్ స్వామి పాల్గొన్నారు

నవతెలంగాణ-రాయపోల్ : గ్రామపంచాయతీ పారిశుద్ధ్య, కారోబార్, బిల్ కలెక్టర్లు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు రాయపోల్ మండల కేంద్రంలో బుధవారం బహుజన సమాజ్ పార్టీ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా దుబ్బాక నియోజకవర్గం అధ్యక్షులు జింక సంజీవ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 19 వేలు వేతనం ఇవ్వాలని, ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబానికి ప్రభుత్వమే 10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవో నంబర్ 51 ని సవరించి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఆదివారం, పండుగ సెలవులు జాతీయత సెలవు దినాలలో అమలు చేయాలన్నారు. అదేవిధంగా బీఎస్పీ అధికారంలోకి వచ్చిన వెంటనే కాంట్రాక్టు పారిశుద్ధ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తిస్తామని అన్నారు. ఈరోజు గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేయడంతో గ్రామాలన్నీ అపరిశుభ్రంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల యొక్క డిమాండ్లను నెరవేర్చలన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ అనాజిపూర్ సంజీవ్, ప్రధాన కార్యదర్శి బొల్లం రాజేష్, కోశాధికారి శంకర్, రాయపోల్ మండల అధ్యక్షులు సొక్కం స్వామి, ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల కృష్ణ, దౌల్తాబాద్ మండల అధ్యక్షులు నల్క నర్సింహులు, ఉపాధ్యక్షులు ఉడుత స్వామి, వివిధ గ్రామాల నాయకులు నర్సింలు, సాయికుమార్, నవీన్, పారిశుద్ధ్య భరత్, ఎల్లం, నరసయ్య, లక్ష్మి, స్వామి, బాలరాజ్, బిక్షపతి, కార్మికులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట : గ్రామాలను పరిశుభ్రంగా చేస్తున్న కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్కం స్వామి అన్నారు.బుధవారం మండల కేంద్రంలో కొనసాగు తున్న 7వ రోజు గ్రామ పంచాయతీ కార్మికులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం అనంతరం రాష్ట్ర ప్రజలకు అన్ని విధాలుగా న్యా యం చేకూరుతుందని సీఎం కేసీఆర్ జూట మాట లు చెప్పారని ఆరోపించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోసం ఎన్నో ఉచిత హామీలు ఇచ్చారని ఎద్దేవా చేశారు. గ్రామ పంచాయతీ లో సపాయి, విద్యుత్, వాటర్ మెన్ ఇలా ఎన్నో రకాల పనులు చేస్తున్న కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరిం చాలని కోరారు. మద్దతు తెలిపిన వారిలో ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి, భూపాల్ రెడ్డి,బాల మల్లు,కృష్ణ,గ్రామ పంచాయతీ కార్మికులు నారా యణ, శంకర్,నాగరాజు,స్వామి, చంద్రయ్య తది తరులు ఉన్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట: అక్కనపేట మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఎదుట 7 రోజుల నుండి నిరవధిక సమ్మె చేస్తున్న పారిశుద్ధ కార్మికుల నిరసనకు సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చి 9ఏళ్ళు గడుస్తున్నా గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండ ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. కార్మికులకు అండగా సీపీఐ పార్టీ ఉంటుందని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జాగిరి సత్య నారాయణ, ఎడల వనేష్, కోహెడ మండల కార్యదర్శి ముంజ గోపి, నాయకులు మడిశెట్టి శ్రీధర్, బొజ్జపురి రాజు, బైరగొని శ్రీనివాస్, కిన్నెర కొమురయ్య, గంగయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ-జగదేవపూర్ : జగదేవపూర్ మండల కేంద్రంలో గల స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల సపాయి కార్మికుల సమ్మె బుధవారం ఏడవ రోజు కొనసాగింది. తమ యొక్క న్యాయమైన డిమాండ్లు పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగుతుందని కార్మికులు తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉండాలని అన్నారు.ఇన్ని రోజుల నుంచి సమ్మె చేస్తున్న పట్టించుకున్న పాపాన పోవడం లేదు అన్నారు.

నవతెలంగాణ-కొమురవెల్లి : గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులను క్రమబద్ధీకరించాలని గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల జేఏసీ అధ్యక్షులు బ్రహ్మాండ్లపల్లి పరశురాములు డిమాండ్ చేశారు. బుధవారానికి గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికుల సమ్మె ఏడో రోజుకు చేరింది ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నాయని పనికి తగిన వేతనాన్ని భద్రతను కల్పించడంలో విఫలమయ్యాయని విమర్శించారు. గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్లు కారోబార్లను సహాయ పంచాయతీ కార్యదర్శిగా నియమించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ చట్టాలను వెంటనే రద్దు చేయాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పంచాయతీ పారిశుద్ధ కార్మికులను క్రమబద్ధీకరించాలన్నారు. జీవో నెంబర్ 51ను వెంటనే సవరించాలని, పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా వంటి సౌకర్యాలు కల్పించి గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు ఆదివారాలు పండుగ సెలవులు జాతీయ అంతర్జాతీయ సెలవు దినాలు అమలు చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు తాడూరి రాజలింగం, దొంతరబోయిన సాయిలు,సార్ల శ్రీనివాస్,లకమల్లు ఉప్పలమ్మ,లింగంపల్లి పుష్ప,రొడ్డ నర్సింలు,మహేష్,రాజు పలు గ్రామాల పంచాయితీ ఉద్యోగ, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట : జీవో నెంబర్ 60 ప్రకారం గ్రామపంచాయతీ సిబ్బందికి రూ.15,500 నుండి రూ.19 వేలు పెంచాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న నిరసనకు బీఎస్పి అక్కన్నపేట మండల పార్టీ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రమాదంలో మరణించిన కార్మిక కుటుంబానికి పది లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కార్డులను తక్షణమే రద్దు చేయాలని కోరారు. పీఎఫ్, ఈఎస్ఐ ప్రభుత్వ బీమా గుర్తింపు కార్డులు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి ఎనగందుల శంకర్ నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రాజు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తోందుర్ సాయి తేజ, మండల ఉపాధ్యక్షుడు రాయికుంట మహేష్, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి ప్రభంజన్, అజయ్, నరేష్ పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం






నవతెలంగాణ-దుబ్బాక : కేజీ టు పీజీ ఉచిత విద్యను అందించి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దుబ్బాక మండల వ్యాప్తంగా చేపట్టిన విద్యాసంస్థల బంద్ కార్యక్రమం విజయవంతమైంది.ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అరవింద్ మాట్లాడుతూ, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లు, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలన్నారు. కార్పొరేట్ సంస్థల్లో ఫీజుల నియంత్రణ కోసం ప్రత్యేక చట్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమండ్ చేశారు.ఎస్ఎఫ్ఐ పిలుపుమేరకు బందును పాటించిన పాఠశాలలు, కళాశాలల యాజమాన్యానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు స్వామి,నాయకులు ప్రశాంత్,శివకుమార్,రవి ఉన్నారు.

నవతెలంగాణ-చేర్యాల : వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ చేర్యాల మండలంలో విజయవంతమైంది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ అధ్యక్షులు ఆముదాల రంజిత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వ పాఠశాలలు మూతపడుతున్న పరిస్థితుల్లో పుట్టగొడుగుల్లా ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని,ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్ట్ లను భర్తీ చేయాలని, ఫీజుల ని నియంత్ర చట్టాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘం నాయకులు ఎస్ఎఫ్ఐ పాల్గొన్నారు.

నవతెలంగాణ-దౌల్తాబాద్ : వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో దౌల్తాబాద్ మండలంలో ఉన్నటువంటి ప్రైవేట్ మరో ప్రభుత్వ విద్యాసంస్థలు సంపూర్ణ బంధు తెలపడం జరిగింది దాని అనంతరం ఎస్ఎఫ్ఐ దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు డి.ఆనంద్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపుమేరవు రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలను మూతపడుతున్న పరిస్థితుల్లోని పుట్టగొడుగుల ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు పెరుగుతున్నాయని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టను భర్తీ చేయాలని ఫీస్ అన్ని అంత చట్టాన్ని అమలు చేయాలని వారు తెలిపారు ఖాళీగా ఉన్న ఎం యు డి ఓ పోస్టులను భర్తీ చేయాలని కేజీ టు పీజీ ఉచిత విద్య నామాలు చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చందు, శివతేజ, మహమ్మద్ షాహిద్, అమన్ మధు పాల్గొన్నారు.

రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదు



నవతెలంగాణ-మిరు దొడ్డి

వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తుందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంజిరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కర చారి అన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా ఆయన దిష్టిబొమ్మను బిఆర్ఎస్ నాయకులు దగ్ధం చేశారు. వ్యవసాయానికి కేవలం మూడు గంటల సమయం సరిపోతుందని రేవంత్ రెడ్డి మాట్లాడడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు సాగునీరు, తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. మళ్లీ కాంగ్రెస్ పార్టీ అన్నదాతలపై విషం కక్కే విధంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని రైతులే ఓడిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు బాలరాజు, వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, జెడ్పిటిసి సుకూరి లక్ష్మీ లింగం, ఏఎంసి చైర్మన్ సత్యనారాయణ, సర్పంచులు బాల నరసింహులు ,సిద్ధి భారతి భూపతి గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు లింగం, బాపురెడ్డి పలువురు పాల్గొన్నారు.

గజ్వేల్ మండలంలో బంద్ విజయవంతం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణం మరియు మండలంలో బంద్ విజయవంతం అయిందని గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు నాచారం శేఖర్ తెలిపారు. అనంతరం శేఖర్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలు బంద్ కి పిలుపునిచ్చిందన్నారు. గజ్వేల్ డివిజన్ వ్యాప్తంగా అన్ని మండలాల్లో, గ్రామాల్లో బంద్ విజయవంతం జరిగిందన్నారు. ఈ బంద్ ఉద్దేశం రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యను పరిష్కరించాలని, కేజీ టు పీజీ ఉచిత విద్యను అమలు చేయాలని,పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని,ప్రభుత్వ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని చేయాలని వారు అన్నారు. ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించడం లో పూర్తిగా విఫలం అయిందని అన్నారు, విద్యా సంవత్సరం ప్రారంభమైనా నేటికీ ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్య పూర్తి స్థాయిలో పాఠ్యపుస్తకలు, యూనిఫాం మౌలిక సదుపాయాల కల్పన జరగలేదని వారు చెప్పారు. ప్రభుత్వ విద్యసంస్థలు బలోపేతం చేస్తున్నము అన్న ప్రకటనలు చేస్తున్నా ఏ ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నయని వ్యక్తంచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ,అధ్యాపక, నాన్ టీచింగ్ పోస్టులను, ఎంఈఓ,డీఈవో పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని,ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ కమిటీ సిఫార్సులను అన్ని విద్యాసంస్థలు అమలు చేయాలనే ప్రధాన డిమాండ్ల సాధనకోసం బంద్ నిర్వహించామన్నారు.గజ్వేల్ డివిజన్ వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు గవర్నమెంట్ విద్యాసంస్థలు, విద్యార్థులు, మేధావులు బంద్ లో పాల్గొని బంద్ ని విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కరుణాకర్, భారత్, కార్తిక్, రాకేష్, ప్రణయ్,ప్రవీణ్, బన్నీ వికాస్ పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో జర్నలిస్టు ఆత్మహత్య



నవతెలంగాణ-మిరు దొడ్డి

ఆర్థిక ఇబ్బందులతో పాటు కుమారుడు మృతి చెందాడని మనోవేదన గురై ఓ జర్నలిస్టు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని రుద్రారం గ్రామ శివారులో చోటు చేసుకుంది. మిరుదొడ్డి సీఐ శ్రీధర్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. అక్బర్‌పేట బొంపల్లి మండల పరిధిలోని ఖాజిపూర్ గ్రామానికి చెందిన మద్దుల కృష్ణారెడ్డి(50) రుద్రారం గ్రామ శివారులో గల అతని వ్యవసాయ పొలం దగ్గర ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆరు సంవత్సరాల క్రితం మృతుని కుమారుడు మృతి చెందడంతో మనోవేదనకు గురయ్యాడు. మంగళవారం పొలం దగ్గరికి వెళ్లి వస్తానని భార్య విజయలక్ష్మికి చెప్పి వెళ్లాడు. సాయంత్రం వరకు రాకపోవడంతో ఫోన్ చేసినా లిఫ్ట్ చేయకపోవడంతో అనుమానం వచ్చి పొలం దగ్గరికి వెళ్లి చూశారు. రేకుల షెడ్డులో చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పరామర్శ

మిరుదొడ్డి మండలంలో జర్నలిస్టుగా పనిచేసిన కృష్ణారెడ్డి తన వ్యవసాయ పొలం వద్ద మృతి చెందడం బాధాకరమని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, డిసిసిబి జిల్లా డైరెక్టర్ బక్కి వెంకటయ్య అన్నారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం అండగా ఉంటామన్నారు. కిష్టారెడ్డి మృతిచెందడం గ్రామంలో విషాద ఛాయాలు అలుముకున్నాయి.

మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి



నవతెలంగాణ-సిద్ధిపేట్ కలెక్టరేట్

మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలను ఏరియర్స్‌తో సహా చెల్లించాలని, గుడ్లకు అధిక బడ్జెట్ కేటాయించాలని తదితర డిమాండ్లతో కలెక్టర్ కార్యాలయం ముందు బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ ముజీమిల్ ఖాన్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన పథకం కార్మికులకు 2022 మార్చి 15న ముఖ్యమంత్రి గారు అసెంబ్లీలో రూ.2 వేలు పెంచుతున్నట్లు ప్రకటించారు. నేటికీ చెల్లించలేదన్నారు. అప్పటి నుండి ఈరోజు వరకు ఏరియర్స్ తో సహ చెల్లించాలన్నారు.అందుకు బడ్జెట్ కేటాయించాలన్నారు. పెండింగ్లో ఉన్న బిల్లులను తక్షణమే ఇవ్వాలన్నారు. గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలన్నారు. ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. అదనంగా బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాన్సయ్య, మధ్యాహ్న భోజన కార్మికులు గజ్వేల్ లక్ష్మినక్క లక్ష్మి శాంతమ్మ, లీల తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్‌కు దీటుగా విద్యాబోధన

- సెల్ ఫోన్లకు పిల్లలను దూరంగా ఉంచండి
- విద్యా కమిటీ చైర్మన్ జోడు నరసింహులు



నవతెలంగాణ - దౌల్తాబాద్

మండల పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థుల ప్రగతి,హాజరు మెరుగుదల,వ్యక్తిగత పరిశుభ్రత గురించి తల్లిదండ్రులతో చర్చించారు. అనంతరం విద్యా కమిటీ చైర్మన్ జోడు నరసింహులు, ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల చదువు పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, స్మార్ట్ ఫోన్ వినియోగంపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందిస్తున్నామన్నారు. సమావేశంలో ఉపాధ్యాయులు రవి,శ్రీనివాస్ , విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేకి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



నవతెలంగాణ-మద్దూరు: వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ సరిపోతుందని వివాదాస్పద రహిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ పార్టీ టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను మద్దూరు, దూల్మిట్ట మండల కేంద్రంలో ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, మంద యాదగిరిల ఆధ్వర్యంలో దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేకన్నారు. రేవంత్ రెడ్డి వాక్యాలను వెంటనే ఉపసంహరించుకొని రైతులకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రేబర్తి పిఎసిఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, సర్పంచులు జనార్ధన్ రెడ్డి, దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి, సుందరగిరి స్రవంతి పరుశరాములు గౌడ్, బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి, ఎంపీటీసీ నందన బోయిన నర్సింలు, కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్లు చెట్క్యారి తిరుపతి, కాసర్ల కనకరాజు, కో ఆప్షన్ మెంబర్ ఎండి జిలాని, మాజీ జెడ్పిటిసి నాచగోని పద్మ వెంకట్ గౌడ్, సోషల్ మీడియా ఇంచార్జ్ పాకాల కిరణ్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు రాచకొండ సాయిలు, బోయిని మనోహర్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి అండగా ఉంటాం

- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లు సరైనవని సమస్యల పరిష్కారానికి అండగా ఉంటామని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. బుధవారం హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయం ఎదుట కొనసాగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు ముందుండి పోరాడుతామన్నారు. గ్రామాలలో వెట్టి చాకిరీ చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు సీఎం కేసీఆర్‌కు కనబడుట లేదని ప్రశ్నించారు. కార్మికుల సమస్యలతో సీఎం కేసీఆర్‌కు లేఖ రాస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మంద పవన్, జాగిరి సత్యనారాయణ, గడిపే మల్లేష్, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పట్టించుకోరా..?

- 7 రోజున జీపీ కార్మికుల అర్ధ నగ్న ప్రదర్శన
- కార్మికులందరికీ న్యాయం చేయాలని డిమాండ్

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

గ్రామ పంచాయతీ కార్మికులు ఏడు రోజులుగా సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధకరమని గ్రామ పంచాయతీ కార్మికులన్నారు. దుబ్బాక మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె 7వ రోజుకు చేరిన సందర్భంగా కార్మికులంతా మోకాళ్ళపై అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం మండల నాయకులు ప్రశాంత్, రవీందర్, శ్రీనివాస్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీపి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తమకు జీవో ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. ఉమ్మడి దుబ్బాక మండల పరిధిలోని 30 గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులపై సెక్రటరీలు, ప్రజా ప్రతినిధులు వేధింపులు మానుకోవాలని హెచ్చరించారు. ఏళ్ల తరబడి గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించక పోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. నిద్రలేచిన నుంచి మొదలు గ్రామాల్లో సేవలు చేస్తున్న మా బాగోగులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలను పెంచి , మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కార్మికులందరికీ న్యాయం చేసే వరకు తాము సమ్మె కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు ప్రశాంత్, శ్రీను,రవి, శ్రీకాంత్, దుర్గవ్వ, ఎల్లవ్వ, బాబాయి, లచ్చవ్వ తదితరులు పాల్గొన్నారు.



సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-సిద్దిపేట



దశాబ్ది ఉత్సవాల సందర్భంలోనైనా ఆర్టీసి గురించి, ఆర్టీసి కార్మికులు, వారి కుటుంబాల గురించి ఒక్కమాట ప్రసావించకపోవడంతో కార్మికుల కుటుంబాలు తీవ్ర నైరాశ్యానికి లోనయ్యా రని ఆర్ టి సి మెదక్ రీజియన్ జాయింటు యాక్షన్ కమిటీ రీజినల్ కార్యదర్శి శేషు తెలిపారు. ఆర్టీసి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొనిపోయి, పరిష్కారం చేయాలని కోరుతూ బుధవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం జేఏసీ ఆధ్వర్యంలో అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ పరిధిలో ఏర్పడి పని చేస్తున్న ట్రేడ్ యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేసి, ప్రజాస్వామ్య వాతావరణం కల్పించి, ఆర్టీసిలో కార్మిక సంఘ ఎన్నికలు నిర్వహించాలని, ప్రజల అవసరాల మేరకు ఆర్టీసి బస్సులు పెంచాలని, కొత్తగా నియామకాలు చేపట్టాలన్నారు. కార్మికుల చేత నిర్వహించుకుంటున్న సిసిఎస్ సంస్థకు ఇవ్వవలసిన డబ్బులు ఆర్టీసి యాజమాన్యం తక్షణమే చెల్లించాలన్నారు. నెలవారీ చేస్తున్న రికవరీలను క్రమం తప్పకుండా చెల్లించాలన్నారున. 136 నెలల డిఎ ఆలవెన్సు తక్షణమే చెల్లించాలన్నారు. కార్మికులపై పని భారం తగ్గించి, అన్ని రకాల వేధింపులు ఆపాలేని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి ఎల్ రావు, కే డి రెడ్డి, డి వై రెడ్డి, రాజయ్య కనకయ్య, మల్లేశం, రవి, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకి తక్షణమే క్షమాపణ చెప్పాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్

నవతెలంగాణ-నంగునూరు



గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్న వారిపై బెదిరింపుల గురి చేస్తూ, దుర్భాషలాడిన గట్ల మల్యాల సర్పంచ్ తిప్పని రమేష్ కార్మికులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపీడీవోకి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంలో నంగునూరు మండలంలో కూడా గత ఏడు రోజులుగా సమ్మె నిర్వహిస్తున్నారని ఈ సమ్మెలో పాల్గొనవద్దని నంగునూరు మండలంలోని గట్ల మల్యాల చెందిన సర్పంచ్ తిప్పని రమేష్ బెదిరింపులకు గురి చేస్తూ ఇష్టం వచ్చిన పద్ధతిలో తిట్టడం జరిగిందన్నారు. అలాగే సమ్మె చేస్తున్న వారిని దిక్కుమాలిన సమ్మె చేస్తున్నారని హేళన చేస్తూ మాట్లాడడం తన సిగ్గుమాలిన తనానికి నిదర్శమన్నారు. కార్మికులు తమ న్యాయమైన కోరికల కోసం పోరాడుతుంటే అడ్డుకొని పెత్తందారి పోకడలు చూపించడం సరైన చర్య కాదని వెంటనే బేషరతుగా కార్మికులకు క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో చట్టపరంగా చర్య తీసుకునేందుకు ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు మల్లయ్య, రాజమౌళి, రవి, నరసింహులు, దేవరపల్లి నరసవ్వ, మండలంలోని అన్ని గ్రామాల కార్మికులుపాల్గొన్నారు.

సఫాయి కార్మికుల సమ్మె కు బీఎస్పీ సంఘీభావం

నవతెలంగాణ- దౌల్తాబాద్



రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె ఏడు రోజులు గడిచిన తెలంగాణ ప్రభుత్వం ఉలుకు పలుకు లేకపోవడం సిగ్గుచేటని దుబ్బాక నియోజవర్గ బహుజన సమాజ్ పార్టీ తరపున మద్దతు తెలిపారు. అనంతరం కార్మికులను దేశించి బహుజన సమాజ్ పార్టీ ఇంచార్జి అనాజీపూర్ సంజీవులు మాట్లాడుతూ సఫాయి కార్మికులు వారి ప్రాణాలను లెక్కచేయకుండా గ్రామాల ప్రజలకు సేవలు చేస్తూ ప్రజల ప్రాణాలను కాపాడుతున్న గ్రామ సేవకులను తెలంగాణ ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనం రూ.19 వేల వరకు అలాగే వారికి ప్రమాద బీమా కింద పది లక్షల బీమా కూడా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బహుజన సమాజ్ పార్టీ కార్మికులకు పక్షాన నిలబడతామని అధికార పార్టీ నాయకులు , అధికారి ప్రాంగం కలిబొల్లి మాటలు చెప్పి సమ్మెను విరమించే ప్రయత్నం చేస్తారు కాబట్టి మీకు రావలసిన కలిసి వేతనాలను అమలు చేసేంతవరకు సమ్మెను సాగిమచాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నల్క నర్సింలు, ఉపాధ్యక్షులు ఉడత స్వామి,అధ్యక్షులు జింక సంజీవ్,ప్రధాన కార్యదర్శి బొల్లం రాజేష్, ఎడ్ల శంకర్ కోశాధికారి, రాయపోల్ మండల అధ్యక్షులు సొక్కం స్వామి, ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల కృష్ణ, గ్రామ అధ్యక్షులు నక్క నవీన్, చామంతి నర్సింహులు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయితీ కార్మికుల చేస్తున్న సమ్మె పై అధికారుల వేధింపులు ఆపాలి

- సిద్దిపేట సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్



గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గత 7 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదు పైగా జిల్లా వ్యాప్తంగా కార్మికులపై అధికారుల ప్రజా ప్రతినిధుల వేధింపులు అధికం అయ్యాయని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాల స్వామి మాట్లాడుతూ సమ్మె చేస్తున్న పంచాయితీ కార్మికుల పై అధికారుల వేధింపులు ఆపాలని కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని తదితర డిమాండ్లతో డీపీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట బద్దంగా సమ్మె చేస్తున్న కార్మికులను వేధింపులకు గురిచేయడం తగదని అన్నారు జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వంలో ఉన్నతాధికారులు స్పందించి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చర్చలు జరిపి సమస్యలు పరిష్కారం చేయాలి అని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జేఏసీ చైర్మన్ తునికి మహేష్, నాయకులు శంకర్,యాదగిరి, పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

- మండలంలో ప్రశాంతంగా విద్యా సంస్థల బంద్

నవతెలంగాణ-బెజ్జంకి



నిరుపేద,మధ్య తరగతి విద్యార్థులు వారంతట వారే చదువులకు స్వస్తి పలికేలా ప్రభుత్వం కుట్రపూరితంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కంచడంలో విఫలమైందని ఏఐవైఎఫ్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కంచాలని రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన విద్యాసంస్థల బంద్ బుధవారం మండలంలో ప్రశాంతగా జరిగింది. ఏఐఎస్ఎఫ్ అధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థలను బంద్ చేయించారు.విద్యార్థుల ఫీజు రీయంబర్స్ మెంట్,కేజీ టు పీజీ ఉచిత విద్య,ప్రభుత్వ పాఠశాలల్లో బోధన సిబ్బంది కొరత వంటి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ప్రభుత్వ విద్యా వ్యవస్థ భ్రష్టుపట్టిపోయిందని..వెంటనే విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన విద్యాసంస్థల బంద్‌కు సహకరించిన ప్రభుత్వ,ప్రయివేట్ విద్యాసంస్థల బోధన సిబ్బంది,యాజమాన్యాలకు ఏఐఎస్ఎఫ్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు దొంతరవేణీ మహేశ్,బోనగిరి రూపేశ్,కట్కూరి నరేశ్,రొడ్డ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల నిరసన

నవతెలంగాణ కొండపాక



సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె బుధవారం ఏడవ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా కార్మికులు కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. అలాగే వంటా వార్పు చేశారు. కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ లక్ష్మణ్, నాయకులు ప్రభాకర్, బాల నారాయణ,ఆంజనేయులు, నర్సింలు పాల్గొన్నారు.

20న తిమ్మాపూర్ దళితుల పోరాట సంఘిబావ సదస్సు



నవతెలంగాణ-సిద్దిపేట

జగదేవపూర్ మండలం తిమ్మాపూర్ దళితుల పట్ల కుల వివక్ష, అంటరానితనానికి వ్యతిరేకంగా దళితులు చేస్తున్న పోరాటానికి సంఘీబావ సదస్సు 20న సిద్దిపేటలో సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా దళిత సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ప్రకటించింది. సిద్దిపేటలో మంగళవారం దళిత సంఘాలు సమావేశమయ్యాయి. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, తెలంగాణ యంఆర్ పి ఎస్ జాతీయ వర్కింగ్ అధ్యక్షుడు గుర్రాల శ్రీనివాస్, ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి వెంకటేశం, తెలంగాణ మాలమహనాడు రాష్ట్ర కార్యదర్శి ఎలుక దేవయ్యలు మాట్లాడుతూ ఆధునిక యుగంలో అంటరానితనం పాటించడం సిగ్గు చేటన్నారు. తిమ్మాపూర్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటి చట్టం కింద మరిన్ని సెక్షన్లను యాడ్ చెసి ఎఫ్ఐఆర్‌ను చేయాలన్నారు. నిందితులకు 41 సిఆర్పి కింద స్టేషను బెయిల్ ఇవ్వడం మానుకొవాలన్నారు. వివక్ష, అంటరానితనం వెలుగులోకి వచ్చిన తర్వాత నిందితులను అరెస్టు చేయకుండా కలిసి వుండాలని పోలీసులు చెప్పడం తగదన్నారు. ఇప్పటి వరకు బాధితుల సాక్ష్యాలను నమోదు చేయకపావడంలో అంతర్యమేమిటన్నారు. సహపంక్తి భోజనాలు, గుడిలోకి ప్రవేశం సాముహికంగా చెసెందుకు రెవెన్యూ, పోలీసు అధికారులు చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేశారు. పోలీసులు నిర్లక్ష్యం, వివక్షను విడకపోతే జిల్లా ఉద్యమం చేపడుతామన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటి ప్రత్యేక చట్టం స్పూర్తిని ఉల్లంఘిస్తే చూస్తూ ఊరుకొబొమని హెచ్చరించారు. 20న సిద్దిపేటలో జరిగే సదస్సుకు బాధితులు, సాక్షులు, దళిత బహుజనులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో డిబిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్ల శంకర్, మాల మహనాడు రాష్ట్ర కార్యదర్శి తుమ్మ శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం నాయకులు చిప్పల యాదగిరి, మాల మహనాడు నాయకులు రాచురి మల్లికార్జున్, జిల్లా అధ్యక్షుడు ఎల్లేష్, రాజు, డిబిఎఫ్ రాష్ర నాయకులు దాసరి ఎగొండ, ముత్యాల భూపాల్ , జిల్లా అధ్యక్షుడు బి.వినయ్ కుమార్ నాయకులు , పి.కిరణ్, బీమ్ శెఖత తదితరులు పాల్గొన్నారు.

తుక్కాపూర్ సబ్ స్టేషన్ ముందు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-తొగుట



రైతులకు ఇచ్చిన అన్ని హామీలను సీఎం కేసీఆర్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి ఆరోపించారు. బుధవారం టిపిసిసి పిలుపు మేరకు,దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీని వాస్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని తుక్కా పూర్ సబ్ స్టేషన్ ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మంత్రులు నిన్న రేవంత్ రెడ్డి పైన చేసిన విమర్శలు అర్ధరహితమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉచిత కరెంటు ప్రారంభించి రైతుల బిల్లులను మాఫీ చేసిందని పేర్కొన్నారు.కెసిఆర్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన అన్ని హామీలను తుంగల తొక్కిం దని విమర్శించారు.2018 ఎన్నికలకు ముందు రైతు రుణమాఫీ రైతులకు ఉచిత ఎరువులు ఇస్తానని వాగ్దానం చేసిన సీఎం ప్రభుత్వం ఏర్పటయ్యాక వాటిని మర్చిపోయారని ఎద్దేవా చేశారు. రైతులు వరివేస్తే ఉరి అని చెప్పి, రైతులకు ఉరితాళ్లు గతి అని చెప్పిన ముఖ్యమంత్రి దేశంలో కేసీఆర్ ఒక్కడే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల కోసం ప్రాజెక్టులు కట్టి ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసి న చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికె దక్కుతుందన్నారు. మరొకసారి బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీపై అవాకులు, చివాకులు పేలుతే చూస్తూ ఊరుకోబో మని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు యెన్నం భూపాల్ రెడ్డి,మండల ప్రధాన కార్య దర్శి ఉప్పలయ్య, ఐఎన్టీయూసీ దుబ్బాక నియో జకవర్గం ఇంచార్జ్ చిక్కుడు బాలమల్లు,మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు శ్రీనాకర్ రెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగాల కృష్ణ,వివిధ గ్రామాల అధ్యక్షులు కుంభాల రవి, కొండల్ రెడ్డి, నాయకులు అన్వర్, సుధాకర్ రెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

మర్మములలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని మర్మముల గ్రామంలో 42 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణం పనులను వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, సర్పంచ్ సుందరగిరి స్రవంతి పరుశరాములు గౌడ్‌తో కలిసి బుధవారం ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్డు వేసేందుకు జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఎమ్మెల్యే కోటా నుంచి 25 లక్షలు. ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి 15 లక్షల రూపాయలు, మండల పరిషత్ నుంచి 2 లక్షల రూపాయలు. కేటాయించడంతో మొత్తం 42 లక్షల నిధులతో సిసి రోడ్లు వేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దూరు మండల కో ఆప్షన్ నెంబర్ ఎండి జిలాని, ఉపసర్పంచ్ నిమ్మల కర్ణాకర్, వార్డు మెంబర్లు, బీఆర్ఎస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు, యువజన సంఘాలు, తదితరులు, పాల్గొన్నారు.

మోకాళ్ళపై నిరసన వ్యక్తం చేసిన జీపీ కార్మికులు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



గ్రామ పంచాయతీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం గ్రామపంచాయతీ కార్మికులు మోకాళ్ళపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ గ్రామ పంఛాయితి కార్మికుల నిరవధిక సమ్మె ఏడవ రోజుకు చేరుకుందన్నారు. ప్రభుత్వం కార్మికుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గంగారం దుర్గయ్య మామిడి సంపత్, తాడూరి లక్ష్మి, వెంకటేశం, కాసర్ల సదానందం, నాగరాజు, కార్తీక్ నరసవ్వ, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

ఈత వనాల పెంపకంతో జీవానోపాధి మెరుగు

- లక్ష్మీపూర్‌లో ఈత మొక్కల నాటిన అబ్కారీ సీఐ దామోదర్
- సర్పంచ్‌ను అభినందించిన సీఐ

నవతెలంగాణ-బెజ్జంకి



ఈత వనాల పెంపకంతో గ్రామంలోని గౌడ కులస్తులకు జీవానోపాధి మెరుగుపడుతుందని అబ్కారీ శాఖ హుస్నాబాద్ డివిజన్ సీఐ దామోదర్ అన్నారు. బుదవారం మండల పరిదిలోని లక్ష్మీపూర్ గ్రామ ముక్కీస చెరువు కుంట అనకట్టపై సర్పంచ్ ముక్కీస తిరుపతి రెడ్డి, ఎంపీటీసీ ముక్కీస పద్మ, వార్డ్ సభ్యులు,గౌడ కులస్తులతో కలిసి అబ్కారీ శాఖ సీఐ దామోదర్ ఈత మొక్కలు నాటారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు, గౌడ కులస్తులు పరస్పర సహకారం తో నాటిన ఈత మొక్కలను సంరక్షించాలని సీఐ సూచించారు. ఈత మొక్కల పెంపకానికి కృషి చేసిన సర్పంచ్ ముక్కీస తిరుపతి రెడ్డిని సీఐ అభినందించారు. కో ఆప్షన్ సభ్యులు మహిపాల్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ పల్లే శారధ, మాజీ ఎంపీటీసీ ముక్కీస తిరుపతి రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముక్కీస రాజిరెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖాధ్యక్షుడు ముక్కీస తిరుపతి రెడ్డి,అబ్కారీ శాఖాధికారులు,గౌడ కులస్తులు పాల్గొన్నారు.

కార్మికుల నిరవధిక సమ్మెకు సీపీఐ సంపూర్ణ మద్దతు

- సమ్మె శిబిరంలో సీపీఐ మండల కార్యదర్శి రూపేశ్

నవతెలంగాణ-బెజ్జంకి



గత ఏడు రోజులుగా గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు సీపీఐ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని మండల కార్యదర్శి బోనగిరి రూపేశ్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ అవరణం వద్ద ఏడవ రోజు కొనసాగుతున్న గ్రామ పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె శిభిరాన్ని బుధవారం సీపీఐ మండల నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు.గ్రామ పంచాయతీ కార్మికుల సేవలు వేలకట్టలేనివని..దీర్ఘకాలిక సమస్యల పరిష్కరించేల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ద చూపాలని రూపేశ్ డిమాండ్ చేశారు. సీపీఐ నాయకులు, మండలంలోని అయా గ్రామాల పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

దళితబంధులో సమన్యాయం కల్పించాలని రేపు దీక్షలు

నవతెలంగాణ-చేర్యాల

దళితబంధులో సమన్యాయం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 14న 119 నియోజకవర్గ కేంద్రాలలో నిర్వహించే దీక్షలను జయప్రదం చేయాలని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన దళిత బందులో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండో విడత దళిత బందులో మాలలకు సమన్యాయం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అన్ని నియోజకవర్గ కేంద్రాలలో దీక్షలతో స్థానిక ఎమ్మెల్యేలకు వినతిపత్రం అందజేయాలని కోరారు.

నర్సింహులకు ఘనంగా సన్మానం

నవ తెలంగాణ -గజ్వేల్



బిఆర్‌టియు రాష్ట్ర కార్యదర్శి మంచె నర్సింలుకు తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి మేంబరుగా వచ్చిన సందర్భంగా ఘనంగా సన్మానించినట్లు ప్రజా సంఘాల నాయకులు తుమ్మ శ్రీనివాస్, చిప్పల యాదగిరి, ఎల్లేష్ అన్నారు. బుధవారం గజ్వేల్ లో వారు మాట్లాడుతూ కార్మిక నాయకునిగా దాదాపుగా 20 సంవత్సరాలు కార్మికుల శ్రేయస్సుకోసం అహర్నిశలు పనిచేస్తూ ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ హరీష్ రావు సూచనలు సలహాలు తీసుకుంటూ కార్మికుల హక్కుల కోసం భవిష్యత్తులో మరిన్ని పదవులు పొందాలని తాము కోరుకుంటున్నట్లు చెప్పారు.

ఎమ్మెల్యే సమక్షంలో బీజేపీలో చేరిక

నవతెలంగాణ-దుబ్బాక



దుబ్బాక మండల పరిధిలోని అచ్చుమాయి పల్లి గ్రామానికి చెందిన సుమారు 50 మంది యువకులు ఎమ్మెల్యే రఘునందన్ రావు సమక్షంలో బిజెపిలో చేరారు. ఎమ్మెల్యే రఘునందన్ రావు బీజేపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ,దుబ్బాక లో కలిసికట్టుగా పనిచేసి బిజెపి గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.బిజెపి నాయకులు మంద అనిల్ రెడ్డి పలువురున్నారు.

పంచాయతీ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

నవతెలంగాణ-చేర్యాల



రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం ఏడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కార్మికులు అర్ధ నగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు పంతం రాజు, సాయి, బిక్షపతి, మనోజ్, పరమేశ్వరి, మల్లవ్వ పాల్గొన్నారు.

వెదసాగు బహు బాగు



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం జనగాం గ్రామంలో వెద సాగు చేస్తున్న పుదరి వీరయ్య పొలాన్ని ఏఈఓ శ్రీలత బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెద సాగు వల్ల నారు మడి పద్దతిలో ఎకరానికి 25 నుంచి 30 కిలోల విత్తనం అవసరం ఉంటుందని, నారు పెరగడానికి 30 రోజుల సమయం పడుతుందని నారు మడికి రూ"2000 పైగా ఖర్చు అవుతుందని తెలియజేశారు. అలాగే కూలీలకు ఎకరానికి 5000 నుంచి 6000 ఖర్చవుతుందని అన్నారు. వెద జల్లే పద్దతిలో వరీ సాగు చేస్తే కూలీల ఖర్చు అసలే ఉండదని ఒక వ్యక్తి ఒక రోజుకి 3 ఎకరాల వరకు విత్తనం వేసుకోవచ్చు అన్నారు.దీంతో ఎకరాకు రూ: 6000–8000 వరకు ఖర్చు ఆదా చేసుకోవచ్చన్నారు.

రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్



రైతులతో రాజకీయం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణ పిసిసి రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బుధవారం హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రైతులకు ఉచిత కరెంట్ వద్దన్న కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో కాలం చెల్లిందన్నారు. ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఆదేశాల మేరకు రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజిని తిరుపతిరెడ్డి, ఎంపీపీ లకావత్ మానస, పట్టణ అధ్యక్షుడు అన్వర్, మండల అధ్యక్షుడు వంగ వెంకట్రామిరెడ్డి సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ టెండర్ ద్వారా ఇసుక వేలం

నవతెలంగాణ మిరు దొడ్డి



మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద ఓపెన్ టెండర్ ద్వారా ఇసుక వేలం తహసీల్దార్ ఉదయశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఉదయశ్రీ మాట్లాడుతూ, అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వాహనాలను పట్టుకుని తహసిల్దార్ కార్యాలయంలో ఇసుకను నిల్వ చేయడం జరిగిందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిల్వ ఉంచిన ఇసుక డంపును ఓపెన్ టెండర్ వేయడం జరిగిందని తెలిపారు. మండలానికి చెందిన ఏడుగురు వేలంపాటలో పాల్గొనడం జరిగిందన్నారు. ఒక లక్ష 91 రూపాయలకు కొండాపూర్ గ్రామానికి చెందిన జిగిరి అమర్ ఇసుకను వేలం పాట ద్వారా దక్కించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రాజ్ కుమార్, కొండల్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

జీలుగతో అధిక దిగుబడి

నవతెలంగాణ-నంగునూరు



పచ్చి రొట్టె ఎరువులైన జీలుగా వేయడం వలన ఒక ఎకరానికి ఒక యూరియా బ్యాగ్ ను తగ్గించవచ్చని వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్ సూచించారు. బుధవారం నంగునూరు మండలం ముండ్రాయి గ్రామంలో రాగుల కనకయ్య పొలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీలుగా వేయడం వల్ల భూమి సారవంతం అవుతుందన్నారు. నేల భౌతిక స్థితి మెరుగుపడుతుందన్నారు.వాన పాములు అధిక సంఖ్యలో వృద్ధి చెంది మొక్కకు పోషకాలను అందిస్తాయని తెలిపారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు.

నవతెలంగాణ-తొగుట



మృతుని కుటుంబాన్ని పరామర్శించామని జిల్లా కాంగ్రెస్ నాయకులు యెన్నం భూపాల్ రెడ్డి తెలి పారు. బుధవారం జప్తి లింగారెడ్డి పల్లి గ్రామంలో గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణిం చిన పెద్దమాతరి గోపవ్వ కుటుంబాన్ని పరామర్శించి దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు 50 కేజీల బియ్యం అందజేశామని అన్నారు. మృతుని కుటుంబ సభ్యులకు మనో ధైర్యం చెప్పి అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు కొండల్ రెడ్డి,నాయకులు నాగ రాజు, మల్లయ్య పాల్గొన్నారు.

14న ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ జగదేవపూర్

మండలంలోని ఆర్యవైశ్య యువజన విభాగం సిద్దిపేట, జగదేవపూర్ మండల శాఖల ఆధ్వర్యంలో ఈ నెల 14న నిర్వహించనున్న నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇటిక్యాల సర్పంచ్, సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగం అధ్యక్షులు రావికంటి చంద్రశేఖర్ గుప్త తెలిపారు. శుక్రవారం రోజున జగదేవపూర్ అంగడి బజార్లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ అసోసియేట్ కార్యవర్గ సభ్యులు బుద్ధ మహేందర్, నాచారం దేవస్థానం డైరెక్టర్ బుద్ధ నాగరాజు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చంద్ర శేఖర్,బుద్ధ చిన సత్యం, జగదేవపూర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొండల్, అమర రాము, రామ్ నివాస్, వల్లాల వెంకటేష్, పాల్గొన్నారు.

యువతకు ఉచిత లర్నింగ్ లైసెన్స్ అందించిన ఎంపీపీ



నవతెలంగాణ-మద్దూరు

జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి నియోజకవర్గంలో డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి ఉచిత లైసెన్స్ లు ఇప్పిస్తుండడంతో. దూల్మిట్ట మండల కేంద్రంలో యువతకు ఉచిత డ్రైవింగ్ లెర్నింగ్ లైసెన్సులను ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగాం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి నియోజకవర్గంలోనీ ప్రజలకు ఉచితంగా టు వీలర్. ఫోర్ వీలర్. డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పిస్తున్నాడని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని ఉన్న ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, రైతుబంధు మండల కోఆర్డినేటర్ మేక సంతోష్ కుమార్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మంద యాదగిరి, రేబర్తి పిఎసిఎస్ చైర్మన్ నాగిళ తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి నాచగోని పద్మ వెంకట్ గౌడ్, బైరాన్ పల్లి ఎంపీటీసీ నందన బోయిన నర్సింలు, బిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు కర్ర అరుణ, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు చొప్పరి సాగర్, కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ కాసర్ల కనకరాజు, యూత్ మండలాధ్యక్షుడు బదుగు సాయిలు, ఎర్ర సాయి కుమార్, తదితరులు, పాల్గొన్నారు

రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-నంగునూరు



కొత్త పాసు పుస్తకాలు పొందిన రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వి.గీత గౌడ్ కోరారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడారు.జూన్ 18 వరకు పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన రైతులు మాత్రమే రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు.18 నుండి 59 సంవత్సరాల రైతులు మాత్రమే అర్హులన్నారు. అలాగే ఇదివరకే రైతు బీమా చేయించుకున్న రైతులు ఆధార్ కార్డులు ఏమైనా మార్పులు ఉన్నా లేదా మీ నామినిని మార్చాలనుకున్న వారు క్లస్టర్ కార్యాలయాల్లో సంప్రదించాలన్నారు.

కుట్టు మిషన్ శిక్షణ అద్భుత అవకాశం

నవతెలంగాణ-నంగునూరు



ఉచిత కుట్టు మిషన్ శిక్షణ మహిళలకు అద్భుతమైన అవకాశమని, శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో కుట్టు శిక్షణ కేంద్రాన్ని జడ్పీటీసీ తడిసిన ఉమతో కలిసి ప్రారంభించారు. శిక్షణ అనంతరం మీరంతా స్వశక్తితో ఎదగాలన్నారు. కార్యక్రమంలో సొసైటి చైర్మన్ కోల రమేష్ గౌడ్, ఉప సర్పంచ్ దాసరి చంద్రకళ, ఐకేపీ ఏపీఎం ఆంజనేయులు, వార్డు సభ్యులు ఆరె స్వప్న, దేవులపల్లి శోభ, నాయకులు కోల మహేందర్ గౌడ్, దేవులపల్లి కనకయ్య, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, మహిళా సమైక్య నాయకురాలు, ఐకెపి సీఏలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

























నవతెలంగాణ - చిన్నకోడూరు

తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా ఉత్త మాటే అని సిద్దిపేట జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ అన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ విషయంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బిఆర్ఎస్ నాయకుల వక్రీకరిస్తున్నరని, ఇలాంటి దుష్ప్రచారన్ని తీవ్రంగా ఖండిస్తూ సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం లోని మైలారం సబ్ స్టేషన్ ముందు సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అమెరికాలో ఎన్నారైలు అడిగిన పలు ప్రశ్నలకు టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమాధానం ఇస్తూ తెలంగాణలో 80-90శాతం రైతులు సన్నచిన్నకారు రైతులే ఉన్నారని, 24 గంటల ఉచిత విద్యుత్ పేరుతో రైతులను కెసిఆర్ సర్కార్ మోసం చేస్తుందని, ఎప్పుడొస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని దుస్థితి ఏర్పడిందని అన్నారు. రాష్ట్రంలో విద్యుత్ సరఫరాపై ప్రతీ విద్యుత్ సబ్ స్టేషన్ లాగ్ బుక్ రికార్డు చూస్తే తెలుస్తుందని అన్నారు. ఏనాడు రైతులకు గానీ, గృహ వినియోగదారులకు 24 గంటలు విద్యుత్ ఇవ్వలేదని చెప్పారు. ప్రజలను మభ్యపెట్టి, పారిశ్రామిక రంగానికి 24గంటల విద్యుత్ ఇస్తూ ఇతర రాష్ట్రాలలో తక్కువ ధరకు కొనుగోలు చేసి పరిశ్రమలకు ఎక్కువ ధరకు అమ్ముతూ కమిషనులు తీసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కోతలు లేకుండా రైతులకు ఎనిమిది గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తే బాగుంటుందని మాత్రమే అభిప్రాయం వ్యక్తం చేశారని తప్ప ఎక్కడ ఉచిత విద్యుత్ ఇవ్వము, ఉచిత విద్యుత్ రద్దు చేస్తామని చెప్పలేదని స్పష్టం చేశారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. రైతులను తప్పు దోవ పట్టించడానికే కేటీఆర్, బిఆర్ఎస్ ఇలాంటి చీప్ పాలిటిక్స్ చేస్తున్నాయని, బిఆర్ఎస్ ఎన్ని కుయుక్తులు పన్నినా తెలంగాణలో రైతులు కాంగ్రెస్ పార్టీధరుతోనే ఉంటారన్నారు .ఈ కార్యక్రమంలో మండల నాయకులు మీసం మహేందర్, సందబోయిన పర్శరామ్, ఉడుత జయంత్, బత్తిని గణేష్, జక్కుల నాగరాజు, కోర్రి శంకర్, ప్రశాంత్, కల్లూరి నర్సయ్య, మాసం శేషు, చిన్న మహేందర్ కోడెల నాగరాజ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

రైతులకు ఉచిత విద్యుత్తును ప్రవేశపెట్టింది కాంగ్రెస్ అని టిపిసిసి ఫిషర్మెన్ సెక్రెటరీ గౌటి భావేష్ అన్నారు. బుధవారం నారాయణరావుపేట మండల కేంద్రంలో విద్యుత్ సబ్ స్టేషన్ ముందు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తొమ్మిదేళ్లలో విద్యుత్ సంస్థలను 60 వేల కోట్ల అప్పుల్లో ముంచి తన అవినీతికి బలిపెట్టిన ఘనుడు కేసీఆర్ అన్నారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి అమెరికా లో ప్రెస్ మీట్ లో మాట్లాడిన వ్యాఖ్యలని వక్రీకరించారని,కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల, ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఉత్తేజాన్ని చూసి బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక పోతున్నారని బిఆర్ఎస్ పార్టీ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని రాబోవు రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ కనుమరుగు కానుందని అన్నారు. కాంగ్రెస్ రైతు పక్షపాతి ఉచిత విద్యుత్ ప్రవేశపెట్టింది కాంగ్రెస్ ఘనత అన్నారు.రేవంత్ రెడ్డి నాణ్యమైన విద్యుత్ రైతులకు అందట్లేదని వాక్యానించారని దానిని బిఆర్ఎస్ వాళ్ళ వక్రీకరించారని, ఇది సమంజసం కాదని అన్నారు . రాబోవు రోజుల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బీట్లశ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బాగన్న కరుణాకర్,మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖలీల్ బొజ్జ, రాజ్ కుమార్,నాయకులు వేణు, వంశీ ,వేణు, పాల్గొన్నారు.

నవ తెలంగాణ -గజ్వేల్

పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన వాక్యాలను బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు వక్రీకరించారని పిసిసి అధికార ప్రతినిధి నాయన యాదగిరి అన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను సబ్ స్టేషన్ ముందు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ప్రతి రైతుకు ఎకరాకు మూడు గంటల కరెంటు సరిపోతుందని రేవంత్ రెడ్డి చెప్పారని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రుణమాఫీ, గిట్టుబాటు ధర తో పాటు 24 గంటల కరెంటును అందిస్తామని ఆయన చెప్పారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లారెడ్డి, నక్క రాములు, మొనగారి రాజు, శివారెడ్డి, గోపాల్ రావు, గౌడ్,యువజన అధ్యక్షులు హనుమండ్ల నాగరాజు నేత, మండల అధ్యక్షులు ఏర్ల రాజశేఖర్ రెడ్డి, నాయిని తిరుపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ మన్నే కృపానందం, %ంఎ% సెల్ మండల అధ్యక్షులు అక్కరం యాదగిరి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి టిల్లు రెడ్డి, దేవులపల్లి అంజనేయులు యాదవ్, జహంగీర్, క్యాసరం బాబా,కాళ్ళ సాయి,కొత్తపేట కర్ణకార్ రెడ్డి, శీవులు,దయ్యాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల:

టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి విద్యుత్ పై చేసిన వాక్యలను బీఆర్ఎస్ నాయకులు వక్రీకరించి కాంగ్రెస్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం చేర్యాల పట్టణ కేంద్రంలోని సబ్ స్టేషన్ వద్ద పార్టీ మండల అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చింది మొదట కాంగ్రెస్ పార్టీయే అని గుర్తు చేశారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వటమే కాంగ్రెస్ పార్టీ విధానం అని తెలిపారు. కాంగ్రెస్ రైతుల పక్షాన పోరాడుతుందని,బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసే పార్టీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చెవిటి లింగం,పార్టీ సీనియర్ నాయకుడు ముస్త్యాల యాదగిరి,పీఏసీఎస్ డైరెక్టర్ కొమ్ము రవి, ఎంపిటిసి సుంకరి శ్రీధర్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల చిరంజీవిలు, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బుడిగే రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ కొంగరి వెంకటస్వామి, మాజీ ఎంపిటిసి లింగాల వెంకటయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాటం శ్రీనివాస్,కూరేళ్ల యాదగిరి, శ్రీనివాస్ గౌడ్, బాలస్వామి, కమలాపురం కిష్టయ్య, అంబటి బుచ్చి రాములు గౌడ్, యాదయ్య నాయకులు బొమ్మాలి బాలరాజు, చింతల మల్లేశం, బియ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కోహెడ

పార్టీ అధ్యక్షుడు, పార్లమెంటరీ సభ్యుడు రేవంత్‌రెడ్డి మాటలను బీఆర్ఎస్ నాయకులు వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ ఆవరణలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు 24 గంటల విద్యుత్ ఇస్తున్నామని చెప్పుకునే ప్రభుత్వం విద్యుత్‌లో అనేక స్కాంలు చేస్తున్నారని, ఉచిత విద్యుత్‌లో లోపాలు బయటపడుతాయనే ఉద్దేశంతోనె రేవంత్‌రెడ్డిపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఉచిత విద్యుత్ పేరుతో ఇప్పటికి 60 వేల కోట్ల రూపాయలు అవినీతి జరిగిందన్నారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. రైతులకు రుణమాఫీ చేయక రైతులకు ఎరువులు ఉచితంగా ఇస్తామని మాయ మాటలు చెప్పి మోసం చేశారన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే ఇటువంటి ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చింతకింది శంకర్, మైనార్టీ అధ్యక్షుడు మహ్మద్ అంకూస్, సీనియర్ నాయకులు బందెల బాలకిషన్, నంగునూరి శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు దూలం శ్రీనివాస్‌గౌడ్, సముద్రాల గ్రామశాఖ అధ్యక్షుడు పూనం సత్తయ్య, ఉప్పుల వెంకట్, వంగర మల్లారెడ్డి, ఎలిమెట్ల సుధాకర్‌రెడ్డి, యూత్ గ్రామశాఖ అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్‌రెడ్డి, వంగ సత్తయ్య, జంగం రాజు, మౌటం పర్శరాములు, ఉప్పరపల్లి రాజు, చింతకింది మహేష్, వేల్పుల శంకర్, రవి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ రాయపోల్

తెలంగాణ రాష్ట్రంలో రెండు పర్యాయలు అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నో హామీ ఇచ్చిందని, హామీలను నెరవేర్చకుండా మాయమాటలు చెబుతూ పేదల పక్షాన నిలబడే కాంగ్రెస్ పార్టీని, రేవంత్ రెడ్డి మాటలు వక్రీకరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్ అన్నారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసి,నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ టిపిసిసి పిలుపుమేరకు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు రాయపోల్ మండలం కేంద్రంలోని సబ్ స్టేషన్ ముందు రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, మంత్రులు రేవంత్ రెడ్డి పైన చేసిన విమర్శలు అర్ధరహితమని అన్నారు. ఉచిత కరెంటు ప్రారంభించి రైతుల బిల్లులను మాఫీ చేసింది కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన అన్ని హామీలను తుంగలో తొక్కిందని మండిపడ్డారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సిద్దంకి దయాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఇప్ప మల్లేశం, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు యాదగిరి, సీనియర్ నాయకులు సత్తు గారి కిష్టారెడ్డి, ముత్యంరెడ్డి, ముత్యాలు, యూత్ నాయకులు దయాకర్, కరుణాకర్, ప్రభు, సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ ములుగు

రైతులకు ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తొలి సంతకం చేసిన ఘనత ఆనాటి కాంగ్రెస్ పార్టీదని కాంగ్రెస్ మండల అధ్యక్షులు ములుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా అన్నారు. 24 గంటలు కరెంటు ఉచితంగా ఇస్తున్నామని కనీసం 6 గంటలు కూడా నాణ్యమైన కరెంట్ ఇవ్వడంలేదని, కల్లబొల్లి మాటలు చెప్పి బీఆర్ఎస్ తెలంగాణ రైతాంగాన్ని మోసం చేస్తోందని ఆరోపిస్తూ మండల కేంద్రంలో ని సబ్ స్టేషన్ దగ్గర కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా గారి ఆధ్వర్యంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజ్వేల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే అదేశాల మేరకు కాంగ్రెస్ శ్రేణులు కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఇప్పటికైనా 24 గంటలు నాణ్యమైన విద్యుత్ ఆటంకం లేకుండా ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ గాజ్వెల్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి కర్ణాకర్ గౌడ్ నర్సిములు గణేష్, నాయమోద్దీన్, సత్తి రెడ్డీ బాబు ప్రవీణ్ రెడ్డి సురేష్ కనకయ్య అర్జున్ భుజంగా రెడ్డీ, రవి ,మహేందర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

కాంగ్రెస్ తోనే రైతులకు మేలు జరుగుతుందని రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక మండల అధ్యక్షులు కొంగరి రవి, పట్టణ అధ్యక్షుడు నర్మేట ఏసు రెడ్డి, సీనియర్ నాయకులు అనంతుల శ్రీనివాస్ అన్నారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు దుబ్బాక మండల కేంద్రంలోని 33 కేవి సబ్ స్టేషన్ వద్ద బుధవారం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. రూ.60 వేల కోట్ల డబ్బును ఉచిత కరెంటు పేరుతో రైతుల వద్ద వసూలు చేస్తున్నారని, ఇక బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల కరెంటు ఎక్కడ ఇచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. కల్లబొల్లి మాటలు చెప్పి రైతులను మోసం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రజలు త్వరలో గద్ద దింపే కాలం ఆసన్నమైందని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి,దేవ స్వామి, ఆకుల భరత్ తదితరులున్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

రైతులకిచ్చిన రూ.లక్ష రుణమాఫీ, ఉచిత ఎరువుల పంపిణీ, పంట నష్టపరిహారం రూ.పది వేలందజేస్తామని హామీలిచ్చి నెరవేర్చకుండా అధికారం కోసం ప్రజలను మభ్యపెడుతూ పబ్బం గడుపుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, రైతులపై కపట ప్రేమను వల్లిస్తోందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి ధ్వజమెత్తారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వాఖ్యలను వక్రికరించి దుష్ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకుల తీరును నిరసిస్తూ బుధవారం మండల కేంద్రంలోని విద్యుత్ కార్యలయం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. రైతు వెన్నెముఖగా నిలిచిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని..24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా బీఆర్ఎస్ ప్రభుత్వ మాటలు ఉత్తవేనని రత్నాకర్ రెడ్డి అగ్రహం వ్యక్తం చేశారు. యాసంగిలో కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన ధాన్యానికి నేటికీ కొంతమంది రైతులకు నగదు అందలేదని..రైతులను మభ్యపెడుతూ పరిపాలన సాగిస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమేనని..రాబోయే ఎన్నికల్లో ఆలోచన చేయాల్సిన ఆవశ్యకత ఉందని రత్నాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు శానగొండ శ్రావణ్,బోనగిరి రాజేందర్,రొడ్డ మల్లేశం,గూడెల్లి శ్రీకాంత్,బండి పెల్లి రాజు,చిలువేరు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మండలంలో 24 గంటల విద్యుత్ వస్తలేదని, కేవలం 12 గంటల కరెంటు మాత్రమే వస్తుందని, బీఆర్ఎస్ ప్రభుత్వం రైతాంగాన్ని మోసం చేస్తుందని రైతు సంఘం రాష్ట్ర నాయకులు జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పోయిన ఎన్నికల్లో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి రైతులను మోసం చేశాడని తెలిపారు. రైతాంగం మీద రాష్ట్ర ప్రభుత్వం కపట ప్రేమ చూపిస్తుందని మండిపడ్డారు. మండలంలో వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రైతులు వరి నాట్లు వేయలేకపోతున్నారని కరెంటు లేక తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కేసీఆర్ కాలేశ్వరం నీళ్ల ఎటు పోతున్నాయని ప్రశ్నించారు. అబద్దాల ముఖ్యమంత్రి రైతు రుణమాఫీ చేయలేదని, 24 గంటల కరెంటు ఎందుకు ఇస్తలేరని నిలదీశారు. అన్ని వర్గాలను మోసం చేస్తూ తొమ్మిది సంవత్సరాలకు పైగా పరిపాలన చేసిన కేసీఆర్ వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదని హెచ్చరించారు. రైతాంగానికి సబ్సిడీలు మొత్తం ఎత్తేసి కేవలం రైతు బంధు ఇస్తూ రైతులను మభ్యపెడుతున్నాడని మండిపడ్డారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు అవస్థలు పడుతున్నారని పండిస్తున్న పంటలకు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ధర చెల్లించాలని డిమాండ్ చేశారు. మండలంలో కోతుల బెడద వల్ల వడ్లు తప్ప మిగతా పంటలు పండించే పరిస్థితులు లేవని అందుకు అనుగుణంగా వ్యవసాయ ప్రణాళిక రూపొందించి సోలార్ ఫెన్సింగ్ సౌకర్యం కల్పించాలని తద్వారా ఆరుతడి పంటలు పండించే అవకాశం ఉంటుందని ప్రభుత్వానికి సూచించారు.వెంటనే మండలంలో 24 గంటల కరెంటు ఇవ్వకపోతే రైతు సంఘాలను ఏకం చేసి స్థానిక సబ్ స్టేషన్ ముందు దీక్ష చేపడతామని ప్రభుత్వాన్ని ,విద్యుత్ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కిష్టారెడ్డి, ఉల్లంపల్లి సాయిలు, నీల బిక్షపతి, సార్లల యాదయ్య అరుట్ల దయానంద్, పాల్గొన్నారు

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని టీపీసీసీ పిలుపుమేరకు బుధవారం సీఎం కేసీఆర్ కేటీఆర్ దిష్టిబొమ్మలను హుస్నాబాద్ మల్లె చెట్టు చౌరస్తా, హుస్నాబాద్ సబ్ స్టేషన్ ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దహనం చేశారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి ,హుస్నాబాద్ సింగల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బంక చందు, వల్లపు రాజు ,కావ్య వెంకటస్వామి జిల్లా మాజీ కన్వీనర్ వెన్నరాజు బీసీ సెల్ పోతుగంటి బాలయ్య ఎస్టీ సెల్. బిక్యా నాయక్, బురుగు కృష్ణస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ మిరు దొడ్డి

ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చడంలో సీఎం కేసీఆర్ పూర్తిగా విఫలం కావడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజేశం అన్నారు. సిద్దిపేట జిల్లా మీరుదొడ్డి మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ముందు కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ 24 గంటల ఉచిత విద్యుత్ అంటూ రైతులను మోసం చేయడం జరుగుతుందన్నారు. దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని సీఎం కేసీఆర్ మాయమాటలు చెప్పి మోసం చేయడం జరిగిందని గుర్తు చేశారు. దళితులకు మూడు ఎకరాల భూమిని ఇస్తానని నేటికి ఇవ్వలేదని విమర్శించారు. మరోసారి ప్రజలను మోసం చేయడానికి సీఎం కేసీఆర్ అసత్య ప్రచారాలు కాంగ్రెస్ పార్టీపై చేస్తున్నారని ఆరోపించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉప అధ్యక్షుడు హర్షత్, కాంగ్రెస్ నాయకులు మహేందర్, హర్షద్, రాజు, కరుణాకర్ రెడ్డి, జాంగిర్, ప్రభాకర్, కిష్టయ్య కుమార్ పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం రామవరం గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు రిక్కల కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయం ముందు బుధవారం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగంపల్లి ఐలయ్య, అక్కన్నపేట్ మండల సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పాంద్రాల దాము, సింగిల్ విండో డైరెక్టర్ బుర్ర ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి సమయంలో రైతులకు రుణమాఫీ ఏకకాలంలో చేయడం జరిగిందని అన్నారు. రైతులకు నాణ్యమైన 9 గంటల ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత కూడా కాంగ్రెస్ దే అని అన్నారు.టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి రైతులకు సంభందించిన ఉచిత కరెంటు పై చేసిన వ్యాఖ్యలను బిఆర్ఎస్ పార్టీ కుట్ర పూరితంగా వక్రీకరిస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నందుకు నిరసనగా టిపిసిసి ఆదేశాల మేరకు ఈరోజు విద్యుత్ సబ్ స్టేషన్ల ముందు కేసీఆర్ దిష్టి బొమ్మ దగ్ధం చేసామన్నారు.ఈ కార్యక్రమంలో రామవరం గ్రామ ఉపసర్పంచ్ షేర్ కనకయ్య, భాస్కర్ నాయక్, సొసైటీ డైరెక్టర్ ముకుంద రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ లింగాల కనకయ్య, అక్కన్నపేట మండల యువజన కాంగ్రెస్ నాయకులు పంగ రాకేష్రా, మవరం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు లింగాల శ్రీనివాస్, లింగాల ఉపేందర్, లింగాల రాజు, సంతోష్, లింగాల సంపత్ కుమార్, ఆరే అశోక్, లింగాల వంశి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో గెస్ట్ ఫ్యాకల్టీని వెంటనే నియమించాలి

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి

నవతెలంగాణ - సిద్దిపేట



జిల్లాలో ఉన్న కేజీబీవీ లలో సబ్జెక్టుల కొరత తీర్చ డానికి తాత్కాలిక పద్ధతిలో గెస్ట్ ఫ్యాకల్టీని వెంటనే నియమించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టీ.యాదగిరి కోరారు. బుధవారం టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సాయంత్రం జిల్లా విద్యాధికారి శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ కస్తూరిబా బాలికల విద్యాలయాల్లో ప్రసూతి మరియు మెడికల్ లీవుల కారణంగా కొన్ని సబ్జెక్టులలో ఉపాధ్యాయుల కొరత ఉన్నందున , వారి స్థానంలో తాత్కాలిక పద్ధతిలో గెస్ట్ ఫ్యాకల్టీని నియమించాలని అన్నారు. గత నెలలో ఖాళీలను పూరించడానికి కొత్త నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని, కొత్త నోటిఫికేషన్ పైన గతంలో కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులుగా ఎంపికైన అభ్యర్థులు కోర్టుకు వెళ్లడం వలన కొత్త నియామకాలు ఆలస్యం అయ్యే అవకాశం ఉందని, ఇప్పటికే జిల్లాలో వివిధ కారణాల రీత్యా సెలవులో ఉన్న సబ్జెక్టు టీచర్ల స్థానంలో సంబంధిత మండలంలోని ఇతర కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయుల ద్వారా పాఠాలు చెప్పించాలని విద్యాశాఖ ప్రణాళికలు రూపొందించడం జరిగిందని అన్నారు. దీనివలన సంబంధిత పాఠశాలలోని విద్యార్థులకు సరైన బోధన జరగకపోగా, రెండు పాఠశాలల విద్యార్థులు నష్టపోయే అవకాశం ఉందని అన్నారు. వెంటనే గెస్ట్ ఫ్యాకల్టీని నియమించి సబ్జెక్టు కొరతను తీర్చి, ఉపాధ్యాయులకు పని భారాన్ని తగ్గిస్తూ, విద్యార్థులకు మేలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కనకరాజు, శివలింగం జిల్లా కమిటీ సభ్యులు శివుడు, రాజనర్సింహ పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తపై మహిళలకు అవగాహన

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని రేబర్తి గ్రామంలో ఎస్ హెచ్ జి మహిళా గ్రూప్ సభ్యులకు పారిశుధ్యం పై పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్త ఇంటి వద్దనే ఏ విధంగా వేరు చేయాలో మహిళలకు వివరించారు. తడి చెత్త వలన వర్మి కంపోస్టు ఎరువులను తయారు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. పొడి చెత్త వలన వచ్చే ఆదాయం గురించి మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సిసి సిద్ది మల్లయ్య, వివో ఏ జయమ్మ, మహిళలు, పాల్గొన్నారు

కార్మికులందరికీ దళితబంధు అమలు చేయాలి


నవతెలంగాణ -గజ్వేల్



గజ్వేల్ నియోజకవర్గం లో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులందరికీ దళిత బంధు అమలు చేయాలని, 11వ పిఆర్సి ప్రకారం వేతనాలు, ఈఎస్ఐపిఎఫ్ చట్టపరమైన సౌకర్యాలు అమలు చేయాలని సీఐటీయు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గజ్వేల్ ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఏవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్మికుల వేతనాలు పెంచాలన్నారు. రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలన్నారు. అర్హులైన వారికి ప్రమోషన్స్ కల్పించాలన్నారు. మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు మల్లేష్ ,వెంకటేష్, యాదగిరి, ఎల్లం మహాలక్ష్మి, శ్రీనివాస్, గాలయ్య, బిక్షపతి, తిరుపతి ,నాంపల్లి, నర్సింలు,స్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్‌కు పునాది వేసిందే కాంగ్రెస్

నవ తెలంగాణ - సిద్దిపేట



రైతులకు ఉచిత విద్యుత్ కు పునాది వేసింది కాంగ్రెస్ పార్టీయే అని పిసిసి సభ్యుడు దరిపల్లి చంద్రం, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సూర్య వర్మ, పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ అన్నారు. సిద్దిపేటలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, విద్యుత్ భవనం ముట్టడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు పేరుకు మాత్రమే ఉచిత విద్యుత్ ను అందిస్తున్నారని అన్నారు. కానీ నాణ్యమైన విద్యుత్ ను అందించడం లేదని అన్నారు. ఇదే విషయమే రేవంత్ రెడ్డి అమెరికాలో వ్యాఖ్యలు చేయగా దానిని టిఆర్ఎస్ పార్టీ నాయకులు వక్రీకరించి దుష్ప్రచారం చేయడం మంచిది కాదని అన్నారు. ఉచిత విద్యుత్ పేరుతో విద్యుత్ సంస్థలను దాదాపు 60 వేల కోట్ల రూపాయలను అప్పుల్లో ముంచారని ఆరోపించారు. విద్యుత్ సంస్థల వద్ద కమిషన్ల కక్కుర్తి కోసమే రైతులకు పేరుకు మాత్రం ఉచిత విద్యుత్ అందిస్తున్నారని అన్నారు. చిన్న , సన్నకారు రైతులకు ఒక ఎకరా నీరు పారించడానికి ఒక గంటపాటు నాణ్యమైన విద్యుత్ అందిస్తే సరిపోతుందని, ఇలా ఎనిమిది గంటల పాటు నాణ్యమైన విద్యుత్ అందిస్తే రైతులకు సరిపోతుందని అన్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో రైతుల కోపాగ్నికి గురి కావద్దని ఉద్దేశంతో టిఆర్ఎస్ పార్టీ రైతులతో రాజకీయాలు చేస్తోందని అన్నారు. శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేస్తుంటే పోలీసులు అడ్డుకొని అరెస్టు చేయడం తగదని అన్నారు. పోలీసుల వైఖరిని నిరసిస్తూ శుక్రవారం మంత్రి హరీష్ రావు క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మీ, మైనార్టీ జిల్లా అధ్యక్షులు మజార్ మాలిక్, మండల అధ్యక్షులు తప్పేట శంకర్, బర్మ రామచంద్రం, రాములు, దాస అంజయ్య, మధు, అశోక్, అజ్జు యాదవ్, భైరి సాయి, రాకేష్, కనకయ్య, బింగి యాదిగిరి, నరసవ్వ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి రాష్ట్రంలో ఉచిత కరెంటు ఇచ్చిన గత కాంగ్రెస్‌దే

- మండల అధ్యక్షుడు ప్రధాన రాములు



నవ తెలంగాణ - దౌల్తాబాద్

రాహుల్ గాంధీపై అనర్హత వేటుకు నిరసనగా సత్యాగ్రహ దీక్ష పిలుపుని నీరుగార్చాలని, బీఆర్ఎస్ ప్రభుత్వం ఉచిత విద్యుత్‌పైకి దృష్టి మరల్చాలని ప్రయత్నిస్తుందని, బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల ఉచిత విద్యుత్ పేరుతో రైతులను మోసం చేస్తుందని దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పడాల రాములు అన్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు మండల కాంగ్రెస్ శ్రేణులు దౌల్తాబాద్ విద్యుత్ సబ్ స్టేషన్ ముందు నిరసన తెలిపి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర రావు దిష్టిబొమ్మను దహనం చేశారు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బండారు లాలు, మండల ఫిషర్మెన్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి యేసు, మాజీ సర్పంచ్లు ఆది వేణుగోపాల్, మాదంశెట్టి భద్రయ్య,పడాల మల్లేశం, మల్లా రెడ్డి, బోళ్ళం యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్, స్వామి, రమేష్, నవీన్, నాయకులు నీరుడి రాజనర్సు, సంపత్ రెడ్డి, యాకటి అంజయ్య తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ- గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ గ్రామంలో పెర్క రాజు నెల రోజుల క్రితం కొమురవెల్లి దేవస్థానం పోయి వస్తుండగా రాజుకు అతని ఇద్దరు కొడుకులకు యాక్సిడెంట్ జరిగిందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు మరికంటి వరలక్ష్మి కనకయ్య అన్నారు. బుధవారం అతని హైదరాబాదులో గాంధీ హాస్పిటల్ లో జాయిన్ చేశారు. కాలు విరిగింది ఆపరేషన్ చేశారని ఆయన చెప్పారు. నెల రోజుల నుండి ఆసుపత్రిలో ఉండడం వల్ల కుటుంబ పరిస్థితి దినస్థితికి వెళ్లిందని ఆయన చెప్పారు.. అతని కుటుంబ పరిస్థితి బాగాలేక మూడవ వార్డ్ కౌన్సిలర్ మరికంటి. వరలక్ష్మి కనకయ్య అమ్మగారైన లక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 4000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశామన్నారు. అతని వెంట స్థానిక మూడో వార్డు.బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీరామ్. మల్లేశం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ టౌన్ పార్టీ ఉపాధ్యక్షుడు కదుల. ఎల్లేశం సీనియర్ కార్యకర్త కోడిమల్ల. కరుణాకర్ మొదలగు వారు కలిసి పరామర్శించారు.

బాధితుడికి అండగా పద్మశాలి సమాజం



నవ తెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట పదో వార్డుకు చెందిన మంగళపల్లి కిషన్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడున్నాడు.ఇటీవలే హైదరాబాదులోని ఓ ప్రైవేటు హాస్పిటల్లో చేరిన కిషన్ కు వైద్య ఖర్చుల కోసం లచ్చపేట పద్మశాలి సమాజం సభ్యులు అండగా నిలిచారు.పద్మశాలి సమాజం అధ్యక్షుడు బడుగు రాజు ,10 వ వార్డు కౌన్సిలర్ కూరపాటి బంగారయ్య,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నందాల శ్రీకాంత్ లతో కలిసి కిషన్ కుటుంబ సభ్యులకు రూ.40 వేలు ఆర్థిక సాయం చేశారు.మానవత్వంతో చేయుతనందించిన పద్మశాలి సమాజాన్ని వార్డు ప్రజలు అభినందించారు.పద్మశాలి సమాజం సభ్యులు,పలువురున్నారు.

ముందుగా ఉచిత కరెంట్ ఇచ్చింది కాంగ్రెస్



నవతెలంగాణ కొండపాక

రైతులకు ముందుగా ఉచిత కరెంటు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆ పార్టీ కుకునూర్ పల్లి మండల అధ్యక్షుడు విరుపాక శ్రీనివాస్ రెడ్డి, కొండపాక మండల అధ్యక్షుడు లింగారావు అన్నారు. పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించి ప్రచారం చేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కుకునూరుపల్లి మండలం మేదినీపూర్ సబ్ స్టేషన్ వద్ద, కొండపాక మండలం దుద్దెడ సబ్ స్టేషన్ వద్ద సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు 24 గంటల కరెంటు ఇవ్వడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం, మల్లికార్జున్, మెదినిపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గోపి, యూత్ అధ్యక్షుడు బోయిన రఘు, కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డికి తగిన గుణపాఠం తప్పదు

















నవతెలంగాణ కొండపాక

రైతుల వ్యతిరేకి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డికి తగిన గుణపాఠం తప్పదని రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవి రవీందర్ అన్నారు. బుధవారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కుకునూరు పల్లి మండల కేంద్రంలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు నిరసిస్తూ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర సభ్యురాలు కోల సద్గుణ , రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ దుర్గయ్యలతో కలిసి మాట్లాడుతూ..రైతులకు ఉచిత కరెంటు దండగా అంటున్న రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందన్న విషయం తెలియదా అని ప్రశ్నించారు. కెసిఆర్ పాలనలో ఉచిత విద్యుత్ ఇవ్వడం వల్ల సాగు పెరిగిందన్నారు. కొండపాక మండలం వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద రేవంత్ రెడ్డి బొమ్మను బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సాయిబాబా, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, సర్పంచులు కోల శ్రీనివాస్, బచ్చలి మైపాల్ దశరథం, కనకయ్య, ఎంపీటీసీ భూములు గౌడ్, బిఆర్ఎస్ నాయకులు పోల్కంపల్లి నరేందర్, మిట్టపల్లి రుషి, కోల రవీందర్ మాజీ ఎంపీటీసీ మహేందర్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు పాల శంకర్, కనకయ్య, చిరంజీవి, కృష్ణారెడ్డి ,గ్రామ కమిటీ అధ్యక్షులు ఐలయ్య,కొంతం రాజు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్: తెలంగాణ ఉద్యమంపై తుపాకీ ఎక్కుపెట్టిన మనిషే, నేడు పచ్చబడ్డ తెలంగాణను చూసి విషం చిమ్ముతున్న పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి ప్రజలు గుణపాఠం చెపుతారని బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన మర్కుక్ లో మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్,జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీటీసి మంద బాల్ రెడ్డితో కలసి టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కృష్ణ యాదవ్, సర్పంచుల ఫోరం అప్పా ల ప్రవీణ్, బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు మ్యాలక కనకయ్య, మర్కుక్ సర్పంచ్ భాస్కర్, ఎంపీటీసీలు నరేందర్, చైతన్య శంకర్ రెడ్డి, కొండపోచమ్మ డైరెక్టర్ మాధవరెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ సంతోష్ రెడ్డి, కటకం ప్రవీణ్ చారి, వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రవీణ్, సర్పంచులు నాగరాజు, భాగ్య బిక్షపతి, మాధవి రాజిరెడ్డి, ప్రసన్న సుధాకర్ రెడ్డి, మంజుల నర్సింలు, బీఆర్ఎస్ నాయకులు సుధాకర్ రెడ్డి,బాపురెడ్డి, తుమ్మల కనకయ్య,అజయ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేష్, స్వామి, సంతోష్, నాగిరెడ్డి, అనిల్, ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ దుబ్బాక , దుబ్బాక రూరల్ : దుబ్బాక పట్టణంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ ను దగ్ధంచేశారు.ఈ సందర్భంగా మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యమాలు చేసి తెచ్చుకున్న తెలంగాణలో 24గంటలు కరెంటు ఇస్తున్న ఘనతే కెసిఆర్ ప్రభుత్వదేనని అన్నారు. రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, రైతులకు 24 గంటల కరెంటు ఇస్తుంది ఓర్వలేక 3 గంటలు సరిపోతదనడం సిగ్గుచేటు అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కరెంట్ ఇస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. రైతుల కోసం అన్ని రకాలుగా కృషి చేస్తూ...వారి కష్టాలను సీఎం ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారనీ అన్నారు .రైతుల గోస తెల్వని కాంగ్రెస్ నాయకులు కేవలం స్కాంలకే పరిమితమయ్యారని ఆరోపించారు.రైతులంటే ఈర్శ్య పడేది కూడా కాంగ్రెస్ పార్టీ దేనన్నారు. రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రైతులు గమనిస్తున్నారని తెలిపారు.ఎవరూ ఏది మాట్లాడినా రైతులకు 24 గంటల కరెంట్ బీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తుందనీ,కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు రైతు వ్యతిరేక పార్టీలేనన్నారు. రానున్న ఎన్నికల్లో దుబ్బాక లో బీఆర్ఎస్ జెండాను ఎగరవేస్తామని ధీమా వ్యక్తంచేశారు.కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు

నవతెలంగాణ-చేర్యాల : తెలంగాణ రాష్ట్రంలో రైతులకు సరఫరా చేస్తున్న ఉచిత విద్యుత్ పై పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా చేర్యాల మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయానికి అప్రకటిత విద్యుత్ అందించడం వల్ల ట్రాన్స్ఫార్మర్స్ పేలి, మోటార్లు కాలి పొలాలు ఎండిపోయేవని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలో రైతులకు 24గంటల విద్యుత్ సరఫరా , రైతు పెట్టుబడి సహాయం,బీమా వంటి సంక్షేమ పథకాలు అమలుచేస్తూ ఉంటే కాంగ్రెస్ నాయకులు మాత్రం రైతులకు మూడు గంటల విద్యుత్ సరఫరా చాలని రైతులపై విషం చిమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. గతంలో ఎరువుల కోసం చెప్పులు లైన్లో పెట్టి ఎదురు చూసేవారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎరువుల కోసం ఇబ్బందులు లేకుండా చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు.దేశ వ్యాప్తంగా ధాన్యం పండించడంలో తెలంగాణ రాష్ట్రం అగ్రభాగాన ఉందని, రైతుల సంక్షేమం కోసం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తుంటే ప్రతిపక్ష పార్టీలు మాత్రం రైతులపై విషం చిమ్మే వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీలు కుట్రలు చేసినా రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చి ముచ్చటగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తంచేశారు.దేశానికి కేసీఆర్,రాష్ట్రనికి కేటీఆర్ నాయకత్వం వహిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో చేర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప,వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, వైస్ ఎంపీపీ తాండ్ర నవీన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు పెడతల ఎల్లారెడ్డి, ఎంపీటీసీ ల ఫోరం మండల అధ్యక్షులు బాలరాజు,పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.నాగేశ్వరరావు, యూత్ నాలుగు మండలాల ఇంచార్జి శివగారి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట: ఉచిత విద్యుత్ వద్దంటున్న పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని తెలంగాణ రైతులు ఉరికించి కొట్టడం ఖాయమని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. బుధవారం వ్యవసాయానికి ఉచిత విద్యుత్ విషయంపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు తొగుటలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన తెలుపుతూ, రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షు డు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు ఉచిత విద్యుత్ అంశం పై కాంగ్రెస్ పార్టీ వైఖరిగానే చూడాలన్నారు. గతం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 7 గంట ల కరెంటు ను రెండు విడతలుగా సరఫరా చేశార ని, రైతులు అష్ట కష్టాలు పడ్డారని, అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయాన్ని పండుగలా మారుస్తున్న ముఖ్య మంత్రి కేసీఆర్ ముందు నీ..ఆటలుసాగవని మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, రైతుబంధు మండల అధ్యక్షులు బోధనం కనక య్యా లు అన్నారు.నీ దండుగమాటలు.. తొండి వేషాలు తెలంగాణ ప్రజలు పట్టించుకోరన్నారు. రైతులకు ఉచిత కరెంట్ బంద్ చెయ్యాలే, అర్ధ రాత్రి అపరాత్రి వచ్చే దొంగ కరెంట్ తో మల్లా రైతు లు చావాలె అని కాంగ్రెస్ నాయకులు కోరుకుం టున్నారని ఆరోపించారు.ట్రాన్స్ ఫార్మర్లు పేలిపోవా లని..మోటర్లు కాలిపోవాలని పంటలు ఎండి రైతు లు ఉరికొయ్యలకు ఎక్కాలనే రైతు ఆత్మహత్యలు మల్లా మొదలు కావాలని కాంగ్రెస్ పార్టీ ఉద్దేశం అని తెలిసిపోయిందన్నారు. కార్యక్రమంలో సర్పం చ్ ల ఫోరం మండల అధ్యక్షులు సిరినేని గోవర్ధన్ రెడ్డి, సర్పంచ్ బొడ్డు నర్సింలు, ఎంపీటీసీ వేల్పుల స్వామి,మాజీ మండల పార్టీ అధ్యక్షులు చిలువేరి మల్లారెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బక్క కన కయ్య మండల యూత్ అధ్యక్షుడు మాదాసు అరుణ్ కుమార్,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ- గజ్వేల్: పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రైతు వ్యతిరేక చర్యలు పాల్పడుతున్నాడని ఓట్ల రూపంలో రైతులను మోసం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలో పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ద్రోహి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు మాటలు విని రేవంత్ రెడ్డి పిసిసి హెూదాలో రైతులకు విద్యుత్ సరఫరా చేయమని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నో ఉద్యమాల ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని రైతులకు ఎలాంటి కష్టాలు లేకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని వారు పేర్కొన్నారు. తెలుగుదేశం పుట్ట నుండి పుట్టుకొచ్చిన రేవంత్ రెడ్డి రైతులను ద్రోహం చేయాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు. రైతుల కోసం కరెంటును, ప్రాజెక్టులను ఖర్చుపెట్టి సాగునీరు అందిస్తూ 24 గంటల కరెంటు ఇస్తున్నామన్నారు. రేవంత్ రెడ్డి వెంటనే రైతుల క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, జడ్పిటిసి పంగ మల్లేశం, మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్, కౌన్సిల్ సభ్యులు పార్టీ నాయకులు మధు, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - దౌల్తాబాద్: రేవంత్ రెడ్డి కుసంస్కారం ఎన్నికలకు ముందే బట్టబయలు అయ్యిందని, తప్పుడు కూతలు కూసిన పిసిసి అధ్యక్షుడికి ఆ పార్టీకి తగిన బుద్ధిచెప్పేందుకు తెలంగాణ రైతాంగం సిద్ధంగా ఉందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రణం శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి బుధవారం ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి రైతులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం బాధాకరమని వెంటనే ఆయన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో బషీర్బాగ్ ఘటన, ముదిగొండ ఘటనలో రైతులపై కాల్పులు జరిపి పాశవికంగా ఉసురు తీసుకున్న పాపం వాళ్ళ పార్టీదేనని ఆయన అన్నారు. తెలంగాణ ఏర్పడిన అనంతరం రైతులు రాజులు కావాలనే ఆలోచనతో, వ్యవసాయం దండగ అనే నానుడిని పండుగలా మార్చిన ఉద్యమ నేత ముఖ్యమంత్రి కెసిఆర్ కావడం తెలంగాణ ప్రజల, రైతుల అదృష్టమని అన్నారు. సీఎం ఆధ్వర్యంలో బంగారు తెలంగాణ సాధించేందుకు కృషి చేస్తున్న తరుణంలో.. అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి.. కాంగ్రెస్ పార్టీ నాయకులకు మింగుడు పడకపోవడంతో అవాక్కులు చవాకులు పేలుతూ వారికి వారే గోతులు తవ్వే కార్యక్రమం పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే కర్రు కాల్చి వాతపెట్టేందుకు రైతులు సిద్ధంగా వున్నారని హెచ్చరించారు. రైతులకు రైతు బంధు, రైతు భీమా, 24 గంటల కరెంటు, ప్రతి ఊరిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఆదుకున్నది రాష్ట్ర ప్రభుత్వమేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చిత్తారి గౌడ్, స్వప్న జనార్ధనరెడ్డి, ఎంపీటీసీ నవీన్, బీఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు ఉమ్మడి నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు చిక్కుడు సత్యనారాయణ, సంబగ యాదగిరి స్వామి, రమేష్, దుర్గయ్య, రత్నం, జంగపల్లి సాయిలు నాయకులు కార్యకర్తలు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ జగదేవపూర్: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం జగదేవపూర్ మండల కేంద్రం లో బీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఎల్లమ్మ దేవాలయం నుండి సబ్ స్టేషన్ వరకు ఊరేగింపు గా వెళ్లి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలేశం గౌడ్,పిఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనా రెడ్డి, ఎంపీటీసీ ల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్ గౌడ్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు కావ్య ధర్గయ్య, మండల కో అప్షన్ ఎక్బల్, మండల సర్పంచ్ లు చంద్రశేఖర్ గుప్తా, రాజు,భిక్షపతి, శ్యామల రాజు,మంజుల రమేష్,బాలక్ష్మి ఐలయ్య, వెంకట్రామిరెడ్డి,ఉప సర్పంచ్ మల్లేశం, మండల నాయకులు,గ్రామాల బీఆర్ ఎస్ అధ్యక్షులు బిఆరెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నాగరాజు, రాము,భాను,జహంగీర్, యశ్వంత్ రెడ్డి,మహేందర్,రవి శ్రీశైలం,వెంకట్ నరసింహ రెడ్డి,కరుణాకర్, కృష్ణ,మధుసూదన్ రెడ్డి, కనకయ్య,శ్రీను, మోహన్ రెడ్డి, బాలరాజు, లక్ష్మణ్,ఐలయ్య, మహేష్, గణేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

25 వరకు ఇంటర్‌లో ప్రవేశాలు





నవ తెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (కెసిఆర్ స్కూల్ సముదాయం)లో ఇంటర్మీడియట్‌లో ప్రవేశాల కోసం ఈనెల 25 వరకు అవకాశం ఉందని కళాశాల ప్రిన్సిపాల్ పుల్లూరు లక్ష్మీనారాయణ తెలిపారు.తమ కళాశాలలో ఎం.పీ.సీ, బై.పి.సి, సి.ఇ.సి, హెచ్.ఇ.సి కోర్సులతో పాటు ఒకేషనల్ కోర్సులు- సి.జి.టి (కమర్షియల్ గార్మెంట్ టెక్నాలజీ), సి.ఎస్ (కంప్యూటర్ సైన్స్), ఓ.ఏ (ఆఫీస్ అసిస్టెంట్ షిప్), ఈ.టి (ఎలక్ట్రికల్ టెక్నీషియన్) వంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. మే 15 నుండి ప్రారంభమైన అడ్మిషన్లు ఈనెల 25 వరకు కొనసాగుతాయని తెలిపారు.మరిన్ని వివరాలకు %ంఎఱవ.ఎస్ర్స్ర.స్రశీజ.ఱఅ% అనే వెబ్ సైట్ లో లాగిన్ కావాలని సూచించారు.'ఎలక్ట్రికల్ టెక్నీషియన్' గ్రూపు మొదటి సంవత్సర పరీక్షల్లో తమ కళాశాల విద్యార్థి ' డి.సుకుమార్' 500 లకు గాను 496 మార్కులు తెచ్చుకుని తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి ర్యాంకును సాధించి టాపర్ గా నిలిచారన్నారు.ఇది మా పనితీరు ,కృషికి నిదర్శనమన్నారు. తమ కళాశాల విద్యార్థులైన అంకిత్ రెడ్డి,వి.అనిల్ లకు ఇంజనీరింగ్ లో సీట్లు వచ్చే అవకాశముందన్నారు. అధునాతన సౌకర్యాలతో 35 రుములు,14 మంది రెగ్యులర్,నలుగురు గెస్ట్ లెక్చరర్లతో తమ కళాశాలలో అత్యుత్తమ విద్యా బోధనను అందిస్తున్నామని చెప్పారు.

నేటి వరకు డ్రైవింగ్ లైసెన్సుల దరఖాస్తుల స్వీకరణ



నవ తెలంగాణ-దుబ్బాక

మెదక్ పార్లమెంటు సభ్యుడు,బిఆర్ఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి తన సొంత ఖర్చులతో దుబ్బాక నియోజకవర్గంలోని 18 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరికి ఉచిత డ్రైవింగ్ లైసెన్సులను అందిస్తున్నాడని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బిఆర్ఎస్ దుబ్బాక నియోజకవర్గ హార్డ్ వర్కర్ రాయిని వెంకటేష్ (పండు) కోరారు. దుబ్బాక పురపాలిక కేంద్రంలోని మెదక్ ఎంపీ క్యాంపు కార్యాలయంలో 2,3,4 వీలర్ లకు ఉచిత డ్రైవింగ్ లైసెన్సులకు సంబంధించిన దరఖాస్తులను ఈనెల 13 వరకు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.

ఐటీఐలో ప్రవేశాలకు 31 వరకు అవకాశం



నవ తెలంగాణ- దుబ్బాక

ఐటిఐ లో మిగిలి ఉన్న సీట్లు భర్తీ చేసేందుకు దరఖాస్తులు కోరుతున్నట్లు దుబ్బాక ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ డి.వెంకటరమణ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 31 వరకు రెండో విడత ప్రవేశాల కోసం అవకాశముందని తెలిపారు.పదో తరగతి పూర్తయిన విద్యార్థులు %ట్రీజు://ఔఱ్.వశ్రీఖఅస్త్రుఅఖు.స్రశీజ. ఱఅ% అనే వెబ్ సైట్ లో విద్యార్థి ఫోన్ నెంబర్ తో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.దుబ్బాక ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఫిట్టర్, ఎలక్ట్రిషన్ కోర్సుల్లో 33 సీట్లు ఖాళీలున్నట్లు చెప్పారు.ఐటిఐ లో సీట్ల కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థులు టెన్త్ మెమో,క్యాస్ట్,నాలుగేళ్ల బోనఫైడ్ కాపీ లతో పాటు ఫోన్ నెంబరు, ఈ-మెయిల్ ఐడి లతో అప్లోడ్ చేసుకోవాలని సూచించారు. కోరారు.ఐటిఐ పూర్తి చేసుకున్న విద్యార్థులకు భవిష్యత్తులో మెరుగైన అవకాశాలు ఉన్నాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

మోడల్ స్కూల్లో మహిళలపై అవగాహన



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామంలో ఉన్న తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ లో బాలికల,మహిళల రక్షణ చట్టాల గురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్,పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ లపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రవీందర్ గౌడ్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, అధ్యాపకులు, రాజగోపాలపేట ఎస్ఐ రాజు గౌడ్, షీ టీమ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బలహీన వర్గాల అభ్యున్నతయే లక్ష్యం



నవ తెలంగాణ - దౌల్తాబాద్

మండల పరిధిలోని దొమ్మాట గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ కత్తుల నర్సవ్వ మరణించడం విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల యువజన అధ్యక్షులు నర్ర రాజేందర్ బాధిత కుటుంబాన్నీ పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి,ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో తన వెంట మండల కొప్షన్ హైమద్, సళ్ళ స్వామి, యాదగిరి,భాను,అంజయ్య, హైమద్ తదితులున్నారు.

సైన్స్ టీచర్‌గా మారిన దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు



నవతెలంగాణ-తొగుట

విద్యార్థులు మానసికంగా, శారికంగా దృఢంగా ఉన్నప్పుడే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని దుబ్బా క ఎమ్మెల్యే రఘునందన్ రావు పేర్కొన్నారు.బుధ వారం గణపురం ఉన్నత పాఠశాలలో 10 జీపీఏ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే సన్మానించారు.అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలు చిన్నప్పటి నుండే మంచి జీవన విధానం అలవాటు చేసుకోవాలన్నారు. ఉదయం లేవగానే యోగ, శారీరక వ్యాయామం చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఒక మొక్క ను నాటి పరిరక్షించాలని తెలిపారు.విద్యార్థులు ప్లాస్టిక్ ను వాడొద్దని గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా మార్చాలని పిలుపునిచ్చారు.రాబోయే తరాలు బాగుండాలంటే ఇప్పటినుండే పర్యావర ణాన్ని కాపాడాలని కోరారు.యువకులు చదువుతో పాటుగా వారి గ్రామం పట్ల బాధ్యతగా ఉండలన్నా రు.రోడ్డు మరమత్తులు పూర్తి కాగానే పాఠశాలకు అదనపు మరుగుదొడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తామన్నారు. స్కూల్ కు కావాల్సిన కంప్యూటర్లను అందిస్తామని హామీ ఇచ్చారు. అంతకు ముందు విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ అలరించాయి. 10 జీపీఏ ఉత్తీర్ణత సాధిం చిన విద్యార్థులను ఎమ్మెల్యే శాలువాతో సత్కరిం చారు. కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ బుచ్చి రాజు,కుంబాల శ్రీను,బీజేపీ పార్టీ అధ్యక్షులు చిక్కు డు చంద్రం,నాయకులు శ్రీకాంత్ రెడ్డి,విభీషణ రెడ్డి, స్వామీ రెడ్డి, మురళి, శ్రీనివాస్, శ్రవణ్, కర్ణాకర్, తిరు పతి, ప్రభాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి తండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పెరుగుతున్న జనాభా.. రెవెన్యూ, పోలీసులపై పనిభారం

- మండల విభజన
- కొత్త పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేస్తే సమస్య పరిష్కారం
- మల్లన్నసాగర్ పునరావాసకాలనీ ఏర్పాటుతో పెరిగిన పట్టణ జనాభా

నవ తెలంగాణ-గజ్వేల్

ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ పట్టణం, గజ్వేల్ మండలంలో పరిపాలనాపరంగా రెవెన్యూ, పోలీస్ అధికారులపై పని భారం పడుతోంది. ములుగు, వర్గల్, జగదేపూర్ మండలాల నుండి కొన్ని గ్రామాలను తీసుకొని 16 గ్రామ పంచాయతీలతో మర్కుక్ మండలాన్ని ఏర్పాటు చేశారు. తూప్రాన్ మండలంలో మనోహరాబాద్, కొండపాక మండలంలో కుకునూరు పల్లి మండలంలో చేర్చారు. గజ్వేల్ మండలంలోని 26 గ్రామ పంచాయతీలలో పరిపాలనాపరంగా రెవిన్యూ, పోలీస్, ఇతర శాఖ అధికారులపై పని భారం పడుతోంది. గజ్వేల్ మండలంలో మరో రూరల్ మండలాన్ని ఏర్పాటు చేయాల్సి ఉంది. ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టి పెట్టకపోవడంతో ఈ సమస్య రోజురోజుకు జటిలమవుతోంది. మండలాలను, రెవెన్యూ డివిజన్లను జిల్లాలను అందించిన కేసీఆర్ గజ్వేల్ మండలం విభజనపై దృష్టి సారించలేదని చెప్పవచ్చు. మిగతా చోట్ల చాలా మండలాలు ఏర్పాటు చేశారు. గజ్వేల్ మండల కేంద్రం నుండి గ్రామీణ స్థాయికి సేవలు అందాలంటే ఇబ్బందిగా ఉంది. ప్రజలకు సేవలు అందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇటీవల కుకునూరుపల్లిని మండలంగా ఏర్పాటు చేసిన కిలోమీటర్ల దూరంలో ఉన్న గజ్వేల్ మండలంలో కొడకండ్ల గ్రామాన్ని కుకునూరుపల్లిలో కలపలేదు.. 2016లో జిల్లాల పునర్విభజన దౌల్తాబాద్ మండలంలో ఉన్న ఆరేపల్లి గ్రామాన్ని గజ్వేల్ మండలంలో కలిపారు. దీంతో 26 గ్రామపంచాయతీలుగా ఏర్పడింది. మల్లన్న సాగర్ ప్రాజెక్టులో కోల్పోయిన 14 గ్రామాలు ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో విలీనం చేసేందుకు అధికారులు ఓటర్ నమోదు కార్యక్రమం పూర్తి చేశారు. దీంతో పట్టణ జనాభా రోజురోజుకు పెరిగిపోయి పరిపాలన పరంగా అన్ని శాఖ అధికారులకు తలకు మించిన భారంగా మారింది.

రెవెన్యూ అధికారులపై పెరిగిన ఒత్తిడి

పట్టణ భూముల విలువ అమాంతం పెరిగిపోవడం వీఆర్వో వ్యవస్థను రద్దు చేయడంతో రెవెన్యూ అధికారులపై ఒత్తిడి బాగా పెరిగింది. మల్లన్న సాగర్ కాలనీ పనులను చూసేందుకు ఇద్దరు అధికారుల పూర్తిస్థాయిలో అక్కడనే ఉంటున్నారు. దీంతో స్థానికగా ప్రజలకు వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు అందించాలంటే ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వ భూములను కాపాడడం కత్తి మీద సాములా మారింది. ఇప్పటికీ అనేకచోట్ల ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. రెవెన్యూ అధికారులకు అండగా ఉండే విఆర్ఏ లను రెగ్యులర్ చేయలేదు.. ఇక పట్టణంతో పాటు నుండ 26 గ్రామాల ప్రజల పౌర సేవలు సమయానికి అందక పోవడంతో అనేక ఇబ్బయలు పడుతున్నారు. ప్రత్యేక మండలంగా విభజన ద్వారా సమస్యకు పరిష్కారం అవుతుందని అధికారులు వాపోతున్నారు.

పోలీసులపై పనిభారం

పట్టణం రోజురోజుకు విస్తరించడం కొత్తగా బైపాస్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రింగ్ రోడ్డు రావడం త్వరలోనే రైల్వే లైన్ అందుబాటుకు సేవలు రానున్న తరంలో మల్లన్నసాగర్ ముంపు గ్రామాల జనాభా పెరిగిపోవడంతో పోలీసులకు కొంత ఇబ్బందిగా మారింది. సరిపోను సిబ్బంది స్టేషన్లో లేకపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయి. గజ్వేల్ పోలీస్ స్టేషన్లో ఇద్దరు సీఐలకు ఒకరు, నలుగు ఎస్ఐలకు ముగ్గురు, ఆరుగురు ఏఎస్ఐలకు నలుగురు మాత్రమే ఉన్నారు. ఆరుగురు హెడ్ కానిస్టేబుల్ ఉన్నారు. 70 మంది కానిస్టేబుల్‌గాను 50 మంది మాత్రమే ఉన్నారు. ఉన్నవారిలో పలువురికి డిప్యూషన్లతోపాటు మరిన్ని విధులు అప్పగించారు. కేసులు ఫిర్యాదుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. 2020 తర్వాత కేసులు పెరుగుతూ వచ్చాయి. గతంలోనే గజ్వేల్ రూరల్ పోలీస్ స్టేషన్, జగదేవపూర్, కుకునూరుపల్లి కలుపుతూ రూరల్ సర్కిల్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదన పంపారు. గజ్వేల్ పట్టణానికి ఇన్స్పెక్టర్, ఎస్ హెచ్ ఓ గా ప్రత్యేక టౌన్ కు పరిమితం చేయడంతో పాటు తొగుట సర్కిల్ పరిధిలో ఉన్న బేగంపేట్, రాయపోల్, తొగుట, దౌల్తాబాద్ లను ప్రతిపాదించారు. కానీ ఇప్పటివరకు పోలీసు ఉన్నంత అధికారుల వద్దనే ఫైల్ ఉండిపోయింది. గజ్వేల్ పట్టణం రోజు రోజుకు జనాభా పెరగడంతో ప్రస్తుతం లక్ష పైగా జనాభా చేరింది. దీంతో ట్రాఫిక్ సమస్యలు పెరుగుతున్నాయి. దీంతో పట్టణ విస్తీర్ణంతోపాటు మల్లన్న సాగర్ 14 గ్రామాలు రావడంతో గతంలో 40,000 ఉన్న జనాభా లక్ష పైగా పెరిగింది. కొన్నిచోట్ల 9 గ్రామాలతోనే మండలం ఏర్పాటు చేశారు. గజ్వేల్ మండలంలో 26 గ్రామాలు ఉన్న రూరల్ మండల పై ఎందుకు దృష్టి పెట్టడం లేదని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రూరల్ మండలం ఏర్పాటు చేస్తే పరిపాలనకు సులభంగా ఉంటుందని స్థానికులు అంటున్నారు.



మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక దృష్టి పెట్టాలి

గజ్వేల్ నియోజకవర్గం కేంద్రం గజ్వేల్ మండలం విస్తరణ పెరగడంతో గజ్వేల్ రూరల్ మండలం మరొకటి ఏర్పాటు చేయాలి. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పరిధిలోని రూరల్ సిఐ తో పాటు టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు పై దృష్టి పెట్టాలి. జనాభా పెరుగుతున్నందున సమస్యలు రాకుండా మంత్రి దృష్టి పెట్టాలని స్థానికులు కోరుతున్నారు.

భక్తి గీతాల సీడిని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-జిన్నారం

పటాన్చెరువు పట్టణంలోని స్థానిక ఏడుగుళ్ల పోచమ్మ తల్లి భక్తి గీతాల సీడీని పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఎమ్మెల్యే జీఎంఆర్ సహకారంతో జిన్నారానికి చెందిన జానపద కళాకారుడు వడ్ల నాగేష్ చారి స్వయంగా రచించి ఆలపించిన బోనాల పాటలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను నాగేష్ చారి సన్మానించారు. పాటలు అద్భుతంగా ఉన్నాయంటూ నాగేష్ చారిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా పరిషత్తు వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి,మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, షకీల్, సందీప్ రెడ్డి, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

నూతన కమిషనర్‌ని సన్మానించిన చంద్రారెడ్డి

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సంగారెడ్డిని బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి బుధవారం కమిషనర్ కార్యాల యంలో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లతో కలిసి చంద్రారెడ్డి నూతన కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా బదిలీపై వెళ్తున్న కమిషనర్ రాజేంద్ర కుమార్‌ని సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వి.హనుమంత్ రెడ్డి (బొల్లారం మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షులు), గోపాలమ్మ, బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రమణయ్య, చక్రపాణి (బొల్లారం మున్సిపల్ బీఆర్ఎస్ బిసి సెల్ అధ్యక్షులు), వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

బోనాల కోసం మహిళలకు రూ.5 వేలు అందజేత

నవతెలంగాణ-జోగిపేట

ఆషాఢ మాసం సందర్భంగా బోనాల కార్యక్రమానికి మీ వంతు సాయం చేయాలని 12వ వార్డు కౌన్సిలర్ నాగరాజు (నాని)ని 11వ వార్డు ఆడపడుచులు అడిగారు. దీంతో ఆయన వెంటనే స్పందించి బుధవారం రూ.5000 సాయం అందజేశారు.

రైతు బీమాకు దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-ఝరాసంగం

గతనెల 18వ తేదీ వరకు నూతనంగా పట్టాదార్ పాసు పుస్తకాలు పొందిన రైతులందరూ రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇంతకుముందు రైతు బీమాకు దరఖాస్తు చేసుకున్నవారు నామిని మార్చుకునేందుకు వెసులుబాటు కల్పించామన్నారు.ఈనెల 30వ తేదీ లోపు ఆయా క్లస్టర్ల వారిగా వ్యవసాయ విస్తరణ అధికారులకు పట్టాదార్ పాస్ పుస్తకం ఆధార్ కార్డు బ్యాంకు ఖాతా జిరాక్స్ పత్రాలను వారికి అందజేయాలన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సీఐని సన్మానించిన ఎంపీపీ

నవతెలంగాణ-కంగ్టి

నూతన సీఐగా పదవీబాధ్యతలు చేపట్టిన సీఐ జక్కుల హన్మంతును ఎంపీపీ జారమహిపాల్‌రెడ్డి బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. శాంతిభద్రతల విషయంలో ప్రజలు, నాయకులు సాహకరించాలన్నారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానన్నారు. సమస్యలుంటే నేరుగా తనను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కంగ్టి ఎంపీపీ వెంకట్ రెడ్డి, వైద్యనాథ్, బీఆర్ఎస్ సిర్గాపూర్ మండల ఉపాధ్యక్షులు సాయిలు పాల్గొన్నారు.

జిన్నారం జూనియర్ కళాశాలలో ఇంగ్లీష్ మీడియం తరగతుల ప్రారంభం

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో గల స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం కళాశాల ప్రిన్సిపల్ నాగమణి ఇంగ్లీష్ మీడియం తరగతి గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిన్నారం కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి రెండో సంవత్సరాలకు సంబంధించి ఎంపీసీ, బైపీసీ, సీఇసీ కోర్సులు కొనసాగుతున్నాయన్నారు. తెలుగు మీడియతో పాటు ఇంగ్లీష్ మీడియంలో కూడా తరగతులు కొనసాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్లు వెంకటేశం, సుదర్శన్ బృందం పాల్గొన్నారు.



వీధి కుక్కస్వైర విహారం

నవతెలంగాణ-సిద్దిపేట

ఇంటి ముందు కూర్చున్న ఓ వ్యక్తిపై వీధి కుక్క దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన సిద్దిపేటలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. పట్టణ శివారులోని వికాస్ స్కూల్ పక్క వీధిలో నివాసముండే నరేందర్‌రెడ్డి మంగళవారం ఇంటి ముందు కూర్చున్నాడు. ఈ క్రమంలో ఓ వీధి కుక్క ఒక్కసారిగా ఆయనపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. దీంతో ఆయన్ను వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా ఈ ప్రాంతంలో వీధి కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. స్కూలు పిల్లలున్న ఈ ప్రాంతంలో కుక్కల బెడదను నివారించాలని కోరుతున్నారు.

దేశానికే ఆదర్శంగా తెలంగాణ పల్లెలు

నవతెలంగాణ-పటాన్‌చెరు



ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని ప్రతి గ్రామం దేశంలోనే ఆదర్శంగా నిలుస్తోందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు మండలం ముత్తంగిలో కోటి 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ భూపాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఉపేందర్ తో కలిసి పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా పంచాయతీలకు ప్రతినెల నిధులు అందజేస్తూ సరికొత్త విప్లవానికి సీఎం కేసీఆర్ నాంది పలికారని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గంలో పురాతన పంచాయతీ భవనాల స్థానంలో అత్యంత ఆధునిక వసతులతో విశాలమైన నిర్మాణాలతో పంచాయతీ భవనాలను నిర్మిస్తున్నామన్నారు. గతుకుల రోడ్ల స్థానంలో సిసి రోడ్లు, అంతర్గత మురికి నీటి కాలువలు, పచ్చదనం పెంపొందించేలా ఎవేన్యూ ప్లాంటేషన్, నర్సరీలు, ఇంటింటికి మిషన్ భగీరథ నీరు, చెత్త సేకరణ, గ్రామ అవసరాలను కోసం ట్రాక్టర్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గం విజ్ఞప్తి మేరకు ఔటర్ రింగ్ రోడ్డు నుండి ఇస్నాపూర్ చౌరస్తా వరకు లైటింగ్ సౌకర్యంతో పాటు, ఇస్నాపూర్ నుండి ముత్తంగి గ్రామానికి ఫార్మేషన్ రోడ్డు నిర్మిస్తామన్నారు. ప్రతి కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయిస్తామన్నారు. స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని గ్రామాలు అభివృద్ధిలో ప్రతీకలుగా నిలుస్తున్నాయన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని మూడోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీలు సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, దేవానందం, జెడ్పిటిసిలు సుప్రజా వెంకట్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, ఉప సర్పంచ్ లింగారెడ్డి, ఎంపీడీవో బన్సీలాల్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీలు, సీనియర్ నాయకుడు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మేరాజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

కొల్లూరు బోనాల పండుగలో ఎమ్మెల్యే జీఎంఆర్

నవతెలంగాణ-రామచంద్రాపురం



ఆషాఢ మాసంలో గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే బోనాల పండుగలు తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాన్ని చాటి చెబుతాయని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరులో సోమవారం నిర్వహించిన గ్రామ దేవతల బోనాలు, ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ భూపాల్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ నరసింహ ఆధ్వర్యంలో భారీ గజమాలతో నాయకులకు ఘన స్వాగతం పలికారు.. కళాకారుల నృత్యాలు, కోలాటాలు, కళారూపాలు అందరిని అలరించాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రజలందరి దీవెనలతో నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లలితా సోమిరెడ్డి, అమీన్పూర్ ఎంపీపీ దేవానందం, జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పార్టీ మున్సిపల్ అధ్యక్షులు దేవేందర్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను పర్మనెంట్ చేయాలి



నవతెలంగాణ-సదాశివపేట

మున్సిపల్ కార్మికులందరికీ 11వ పీఆర్సీ కమిషన్ చైర్మెన్ సిఫారసు చేసిన వేతనాలను రూ.19000, రూ.22,900, రూ.31,400ను కనీస వేతనంగా నిర్ణయించి ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం బుధవారం ఛలో హైదరాబాద్ ధర్నాకు సదాశివపేట నుంచి పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేద దళిత వర్గాలకు చెందిన వారే మున్సిపల్ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. కరోనా సమయంలో ప్రాణాలను లెక్కచేయకుండా ప్రజలకు సేవ చేశారన్నారు. అలాంటి వారు అనేక ఏండ్ల నుంచి పనులు చేస్తున్నా.. వారిని పర్మినెంట్ చేయడం లేదన్నారు. తక్షణమే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల పిల్లలకు కార్మికుల ప్రత్యేక స్కాలర్షిప్స్ ఇవ్వాలని డబల్ బెడ్ రూమ్ ఎంపికలో మున్సిపల్ కార్మికులకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని, అన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు అంజయ్య, నగేష్ ,రవికుమార్, శ్రీనివాస్, పాపయ్య, కిషోర్, గణేష్, లక్ష్మయ్య రుక్కమ్మ, సంతోష, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాల గొంతు నొక్కలేరు

నవతెలంగాణ-జిన్నారం



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, బీఆర్ఎస్ శ్రేణులు ప్రతిపక్షాల గొంతు నొక్కలేరంటూ జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిన్నారం మండల కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి, జిన్నారం మండల పరిషత్ ఉపాధ్యక్షులు గంగు రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా స్థానికంగా గల విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించారు. అనంతరం కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయ కులు మాట్లాడుతూ.. వందల ఎకరాలు గల భూస్వాములకు 24 గంటల కరెంటు అవసరం లేదని.. చిన్న, సన్న కారు రైతులకు 24 గంటల కరెంటు ఇస్తే సముచితంగా ఉంటుందన్నారు. ఈ విషయమై మాట్లాడిన రేవంత్‌రెడ్డి మాటలను వక్రీకరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, జిన్నారం వైస్ ఎంపీపీ గంగు రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పంతులు సత్యనారాయణ, మాదారం కలాలి రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గీతం స్కాలర్ హషీనాకు పీహెచ్‌డీ

నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోని రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని ఎం.హషీనాను డాక్టరేట్ వరించింది. 'న్యూరోట్రాన్స్మిటర్, దాని ముందున్న ఎలక్ట్రోకెమికల్ గుర్తింపు కోసం సల్ఫైడ్ క్వాంటం డాట్స్ మద్దతుతో రూపకల్పన సంశ్లేషణ, ఆనవాలు లక్షణ చిత్రణ' అనే అంశంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ. రత్నమాల బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సిద్ధాంత వ్యాసం బయోసెన్సర్ల తయారీకి, న్యానోమోలార్ స్థాయిలో గుర్తించడం కోసం, డోపమైన్, థైరోసిస్ వంటి ముఖ్యమైన న్యూరోట్రాన్స్మిటర్ డ్రగ్స్ ను గుర్తించడానికి ఉపయోగించే మద్దతు ఉన్న మెటల్ సల్ఫైడ్ క్వాంటం డాట్లను వివరిస్తుందన్నారు. హషీనా సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్ డి పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హై దరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డై రెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ దత్తాత్రి కె.నగేష, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు ఈ సందర్భంగా ఆమెను అభినందించారు.

సురేష్ షెట్కార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

నవతెలంగాణ-నారాయణఖేడ్

మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు జ్ఞానేశ్వర్, శివకుమార్, రాజు, మాణిక్యం, బాలయ్య, గైని రాజు, భూమామ్మ, జగిలి మాణిక్యం, సాయమ్మ, సాయిలు, చాకలి సాయిలు, గౌని మాణిక్యం ఉమాకాంత్‌లు పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ సురేష్ షెట్కార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సురేష్ షెట్కార్ మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయ మని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం పీసీసీ సభ్యులు శ్రీనివాస్, యువ నేత సాగర్ షెట్కార్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు తాహి ర్ అలీ, నియోజికవర్గం బీసీ సెల్ అధ్యక్షులు సాయిలు పటేల్, ఖేడ్ నియోజికవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు నెహ్రూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మృతిచెందిన కార్మికుడి కుటుంబానికి రూ.20 లక్షల నష్ట పరిహారం

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

హైగ్రో పరిశ్రమలో ఇటీవలే ప్రమాదవశాత్తు శ్రీనివాస్ అనే కార్మికుడు మృతి చెందాడు. కాగా మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్‌రెడ్డి , జైపాల్‌రెడ్డితో కలిసి పరిశ్రమ యాజమాన్యంతో చర్చలు జరిపి శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు రూ.20 లక్షల నష్టపరిహారాన్ని అందజేయించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్ కృష్ణా రెడ్డి ,కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

నూతన ఎస్సై ఏడుకొండలుకు ఘన సన్మానం

నవతెలంగాణ-నారాయణఖేడ్

నూతన ఎస్సై ఏడుకొండలును ఖేడ్ మండల అంబేద్కర్ పూలే సేవా సమితి అధ్యక్షులు కర్ర రమేష్ బుధవారం పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. నారాయణ ఖేడ్ మండలంలో ఆయా గ్రామాల్లో అంబేద్కర్ పూలే సేవాసమితి గ్రామ కమిటీలు, బూత్ కమిటీలు ఏర్పాటు చేస్తూ మండలంలో అంబేద్కర్ పూలే సేవా సమితి బలోపేతానికి తనవంతు కృషి చేస్తున్నట్టు చెప్పారు. గ్రామాల్లో ఏదైనా సమస్యలుంటే పోలీసుల దృష్టికి తీసుకెళ్లి సామరస్యంగా తమ పరిష్కరించుకునేందుకు కృషి చేస్తామన్నారు.

ఉస్మానియా డాక్టరేట్ పొందిన యోగ శిక్షకుడు



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలానికి చెందిన జీవన మంత్ర యోగ ఫౌండేషన్' వ్యవస్థాపకులు, యోగ శిక్షకుడు అల్లి నరేష్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందారు. వ్యాయామం విద్య విభాగంలో 'ఎఫెక్ట్ ఆఫ్ సెలెక్టెడ్ యోగిక్ ఎక్సర్సైజెస్ ఆన్ ఎమోషనల్ హెల్త్ ఆఫ్ మెన్ వాలీబాల్ ప్లేయర్స్ ఇన్ తెలంగాణ స్టేట్' అనే అంశంపై పరిశోధన పూర్తి చేసినందుకు డాక్టరేట్ ప్రధానం చేశారు. పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎల్.బీ లక్ష్మీకాంత్ రాథోడ్ పర్యవేక్షణలో పరిశోధనను పూర్తి చేశారు. హవేలి ఘన్‌పూర్ మండల పరిధిలోని భూర్గుపల్లి గ్రామానికి చెందిన నరేష్ ప్రస్తుతం శివంపేట మండల పరిధిలోని జడ్పీహెచ్ఎస్ కొంతాన్ పల్లిలో వ్యాయామ ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని పాంబండ గ్రామంలో బుధవారం ఉదయం దుబ్బ మహేష్ అనే వ్యక్తి అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న శివంపేట పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. తన వంతు సహాయంగా పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాయిని వేణుగోపాల్ రెడ్డి, సర్పంచ్ తలారి శివులు , నాయకులు రాజశేఖర్ గౌడ్, నాయిని విష్ణువర్ధన్ రెడ్డి,డీలర్ శేఖర్, దుబ్బ శేఖర్,తూప్రాన్ వీరేష్, , దుబ్బ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఏక కాలంలో 2 లక్షల రుణ మాఫీ చేస్తాం

కంఠారెడ్డి తిరుపతిరెడ్డిలి



నవతెలంగాణ-నార్సింగి

మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి బుధవారం మెదక్ ఆత్మ గౌరవ యాత్రను నార్సింగి మండలం జప్తి శివునుర్ గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి జప్తి శివునుర్, కాశ తాండాలో విస్తృతంగా వీధి వీధిన పర్యటించి అక్కడి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమరవీరుల సాక్షిగా ఆత్మ బలిదానాలు చేసుకున్న విద్యార్థుల, యువకుల తల్లిదండ్రుల ఘోషను చూడలేక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిందన్నారు. ఎంతో ఆశ తో తెచ్చుకున్న రాష్ట్రాన్ని కుటుంబ పాలనతో అవినీతి కూపంలోకి లాగరని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్, శంకరంపెట్ మండల అధ్యక్షుడు రమణ, జిల్లా డీసీసీ నాయకుడు ఈరప్ప యాదగిరి యాదవ్, మైనారిటీ నాయకుడు గౌస్, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కేశవులు, ఉదయ్,మండల యూత్ అధ్యక్షుడు అజయ్ గౌడ్, పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, రామ్ దాస్, షేక్ గౌస్, సిద్దిరాములు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌పై వేటు నియంత పాలనకు నిదర్శనం



నవతెలంగాణ-మెదక్

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై పార్లమెంట్ సభ్యుడిగా అనర్హత వేటు మోడీ నియంత పాలనకు నిదర్శనమని మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హఫీజుద్దీన్ ఆరోపించారు. బుధవారం మెదక్ పట్టణంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాహుల్ గాంధీపై బీజేపీ కుట్రపూరితంగా అనేక నిందలు వేసిందన్నారు. భారతీయ జనతా పార్టీ విధానాలను ముందు నుంచి గట్టిగా వ్యతిరేకించే వ్యక్తి రాహుల్ గాంధీ మాత్రమేనని తెలిపారు. రాహుల్ గాంధీపై మోడీ కుట్ర దేశ ప్రజలు గమనిస్తున్నారన్నారు. సరైన సమయంలో సమాధానం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారాని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు అదాని, అంబానిలకు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్ లింగం, సీనియర్ నాయకులు సునీల్, విక్రమ్, బబ్లూ, మెదక్ జిల్లా సోషల్ మీడియా కోర్టినేటర్ సల్మాన్, సంజీవ్, దేవిప్రసాద్, బిక్షపతి, జకార్య పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం











నవతెలంగాణ- పాపన్నపేట

పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పాపన్నపేట మండల పరిధిలోని పొడిచన్పల్లి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోవింద్ నాయక్ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. తానా సభలో పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు వక్రీకరించారని నిరసన వ్యక్తం చేస్తూ కేసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంతప్ప మాట్లాడుతూ ఉచిత కరెంట్ పథకాన్ని తీసుకువచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. కానీ సీఎం కేసీఆర్ చెప్పుకుంటున్న 24 గంటల కరెంట్ నిజంగా రైతుల పైన ప్రేమతోనా లేదా కమిషన్ల కోసమా అని ప్రశ్నించారు. రైతు రుణమాఫీ ఊసెత్తకుండా రైతులను నిండా ముంచుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం విడ్డూరమన్నారు. బీఆర్ఎస్ పార్టీ వెంటనే లక్ష రూపాయల రైతు రుణమాఫీ చేసి తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు ప్రేమ్ రాథోడ్, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు సతీష్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఖలీమ్, కుర్తివాడ ఎంపిటిసి, యూత్ కాంగ్రెస్ మెదక్ నియోజకవర్గం అధ్యక్షులు రమేష్ గౌడ్, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు, మెదక్ జిల్లా అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డిల ఆదేశాల మేరకు నార్సింగి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి కేసీఆర్ దిష్టిబొమ్మను పార్టీ నాయకులు దహనం చేశారు. అనంతరం నార్సింగి మండల పార్టీ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్, చిన్న శంకరంపేట మండల అధ్యక్షుడు రమణ, మెదక్ జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కేశవులు, డీసీసీ నాయకుడు యాదగిరి యాదవ్, మెదక్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి అజయ్ గౌడ్‌ల ఆధ్వర్యంలో విద్యుత్ సబ్ స్టేషన్ ముట్టడించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గత తొమ్మిదేళ్లలో విద్యుత్ సంస్థలను 60 వేల కోట్ల అప్పుల్లో ముంచి తన అవినీతికి బలి చేసిన ఘనుడు కేసీఆర్ అని, ఈ మోసాలకు సీఎం కేసీఆర్ తెలంగాణ రైతాంగానికి, ప్రజలకు సమాధానం చెప్పాల్సిందేనన్నారు. విద్యుత్ శాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. మంత్రి కేటీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వ ద్వంద్వ విధానాలకు నిరసన తెలుపుతూ నార్సింగి మండల కేంద్రంలోని సంకాపూర్ సబ్ స్టేషన్ ముందు కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేసి రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జప్తి శివనూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చాంద్ పాషా, సుధాకర్ యూత్ అధ్యక్షుడు బాచి రాందాస్, బద్య రాములు, నాగరాజు, సిద్ది రాములు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-చేగుంట

కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు చేగుంట మండలం 33/11 కేవీ సబ్ షన్ వద్ద బుధవారం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. చేగుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ మాట్లాడుతూ తొమ్మిదేళ్లలో విద్యుత్ సంస్థలను 60 వేల కోట్ల అప్పుల్లో ముంచారన్నారు. విద్యుత్ శాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మాసాయిపేట శీను జనరల్ సెక్రటరీ నాయకులు పుర్రా ఆగం, బాల్ రెడ్డి, స్టాలిన్ నర్సింలు, ఫకీర్ నాయక్ సోషల్ మీడియా మోహన్ నాయక్, ఫిషర్ మన్ సోమ వెంకట్ ,కసమైన మహేష్, మద్దూరి రాజు, అనిల్, వినోద్ నాయక్ ,సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సబ్ స్టేషన్ ముట్టడి చేయాలని కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు బుధవారం మండలంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ముందు నిరసన తెలుపుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఎక్కడైనా 24 గంటల కరెంటు ఇచ్చినట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నరసింహారెడ్డి ఫిషర్‌మెన్ అధ్యక్షుడు తలారి మల్లేశం వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ నాయకుడు తలారి అన్వేష్‌లు అన్నారు. కాంగ్రెస్ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను గులాబీ నేతలు వక్రీకరించారంటూ నాణ్యమైన విద్యుత్తు ఎనిమిది గంటలు ఇస్తే సరిపోతుందన్నారే తప్ప 24 గంటలు ఉచిత విద్యుత్తుకు వ్యతిరేకం కాదని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆందోళనలను ఖండించారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు సరఫరా లేదంటూ పార్టీ శ్రేణులు ఎదురుదాడికి దిగారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి రైతులకు ఉచిత విద్యుత్ గురించి చేసిన వాక్యాలపై వక్రీకరించినందుకు నిరసనగా మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ కార్యాలయం ఎదుట బుధవారం మండల కాంగ్రెస్ నాయకులు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దమదగ్ధం చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బక్కన్న గారి లింగం గౌడ్ మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కంఠ రెడ్డి తిరుపతిరెడ్డి ఆదేశాల మేరకు రైతులకు ఉచిత విద్యుత్ గురించి మాట్లాడిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరించి మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకుల తీరుకు నిరసనగా కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. రైతుల సంక్షేమం గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, రైతులకు మొట్టమొదట ఉచిత కరెంటును అందించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలను చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులకు ప్రజలు త్వరలోనే తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు జిట్టి మారుతి, పట్టణ అధ్యక్షులు నసిరుద్దిన్, కాకి రాజయ్య, మెట్టు వెంకట్, బోయిని చంద్రం, సామల రమేష్ ,బండారి చంద్రం, తదితరులు పాల్గొన్నారు.

పోటాపోటీగా ధర్నాలు



నవతెలంగాణ-టేక్మాల్

మూడు గంటలు కరెంటు ఇస్తే చాలు అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ టేక్మాల్ చౌరస్తాలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఇది జీర్ణించుకోలేని కాంగ్రెస్ వర్గీయులు, నిమ్మరమేష్ ఆధ్వర్యంలో, టేక్మాల్ సబ్‌స్టేషన్ వద్ద కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఒకరికి వ్యతిరేకంగా ఇంకొకరు నినాదాలు చేసుకున్నారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప మాట్లాడుతూ రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ ఇస్తానంటే ఓర్చుకోలేని రేవంత్ రెడ్డి రైతులపై ఎక్కాలు చేస్తూ మూడు గంటల విద్యుత్ సరిపోతుందని చెప్పడం హాస్యాస్పదమన్నారు. ఓటుకు నోటులో అడ్డంగా దొరికిపోయి తెలుగుదేశం పార్టీని నట్టేట్లో ముంచి తేలుతున్న పడవలో కాంగ్రెస్‌ను గట్టెక్కిస్తానని, సోనియా దగ్గర పదవులు కాళ్ళు మొక్కి పదవులు తెచ్చుకున్న కాంగ్రెస్ అధ్యక్ష పదవికి న్యాయం చేయలేకపోతున్నారన్నారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ మాట్లాడుతూ కేసీఆర్ మాయ మాటలు చెప్పి 24 గంటల విద్యుత్ అని మూడు గంటలు సక్రమంగా ఇవ్వడం లేదని విమర్శించారు. రైతులను మోసం చేస్తూ తన పబ్బం గడుపుతున్న కేసిఆర్ కు ప్రజలు రైతులు గుణపాఠం చెప్తారని చెప్పారు. భవిష్యత్తులో ఏర్పడేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ ఆధ్వర్యంలో 24 గంటలు నాణ్యమైన విద్యుత్ ఇస్తామని చెప్పారు.



ఎంపీ కార్యాలయంలో దరఖాస్తుల అందజేత



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలానికి సంబంధించిన యువకుల లైసెన్స్ ఫారాలను దుబ్బాక ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి క్యాంప్ ఆఫీస్‌లో బీఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షులు నదీమ్ హాసన్ అలీ అందజేశారు. లైసెన్స్ లేని యువతకు కొత్త ప్రభాకర్ రెడ్డి అందిస్తున్నందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కోసం దరఖాస్తుల ఆహ్వానం




మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్

మెదక్ నియోజకవర్గంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కోసం అర్హులు దరఖాస్తు చేసుకోవాలని మెదక్ ఎమ్మెల్యే, మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పద్మాదేవేందర్ రెడ్డి బుధవారం తెలిపారు. మెదక్ నియోజకవర్గంలోని 18 నుండి 35 సంవత్సరాల వయస్సు గల డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి, రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. మెదక్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ నెల 14 నుంచి ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు డ్రైవింగ్ లైసెన్స్ దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ కోసం ఆధార్ కార్డు, పాన్ కార్డు, టెన్త్ సర్టిఫికెట్, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలను మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇవ్వాలన్నారు. ఈ అవకాశాన్ని 18 నుంచి 35 సంవత్సరాలు ఉన్న ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తెలిపారు. ఇతర వివరాలకు టోల్ ఫ్రీ 7382565678, 9393850898, 7382565678, 9848023653, 9392029636, 9704621444 నంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

ఉత్తమ సేవ పథకానికి ఎంపికైన ఎస్సై మహమ్మద్ గౌస్



నవతెలంగాణ-చిలిపిచేడ్ 28

చిలిపిచేడ్ మండలంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ గౌస్ ఉత్తమ సేవా పథకానికి అర్హులైనారు. ఉమ్మడి జిల్లాలో చిలిపిచేడు మండలం నుంచి ఒక్కరే అందుకోవడం హర్షణీయం. 1983లో విధులలో చేరిన ఆయన 2014 వరకు కానిస్టేబుల్‌గా పనిచేశారు. అనంతరం పదోన్నతితో 2014లో ఎస్సైగా పదోన్నతి పొంది మనూర్, అల్లాదుర్గం, చిన్న శంకరంపేట్, చిలిపిచేడ్, మండలాలలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నారు. 2006లో ప్రముఖ సేవ పథకం అందుకున్నారు. అంతేకాకుండా 37 రివార్డులను ఎస్సై మహమ్మద్ గౌస్ సొంతం చేసుకున్నారు. వివిధ పోలీస్ స్టేషన్లో వివిధ సేవా పథకాలను అందుకున్న ఆయన అన్ని విధాలుగా సేవలందిస్తూ పథకాలకు దగ్గరవుతున్న మహమ్మద్ గౌస్‌గా పేరొందారు. గౌస్ అంటేనే రివార్డ్ అంటారు. జిల్లాలో డ్యూటీ మీట్ మెడల్ ఎన్నో పథకాలు అందుకున్న ఆయన ఈ సేవ పథకం అందుకోవడం పట్ల మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అనంతరం ఎస్సై గౌస్ నవతెలంగాణతో మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలు సర్వీస్ ఉందని నా సర్వీస్‌లో సీఐ అవుతానన్నారు. ఈ జిల్లాలో మరి ఎంతోమందికి సేవ చేస్తానన్నారు. తన సేవలను గుర్తించిన ప్రభుత్వానికి పై అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సేవ పురస్కారంతో మరెన్నో సేవలు చేస్తానని ప్రజాసేవకై ముందుండి నడుస్తానని ఆయన అన్నారు. ఈ సేవా పథకంతో తనపై భారం మరింత పెరిగిందన్నారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

వ్యవసాయ అధికారి సతీష్



నవతెలంగాణ-నిజాంపేట

మండలంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాల యంలో మండల వ్యవసాయ అధికారి సతీష్ రైతుల నుంచి రైతు బీమా దరఖాస్తులు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సతీష్ మాట్లా డుతూ రైతు బీమా కోసం రైతులు తమ క్లస్టర్ ఏఈవో వద్ద దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కొత్తగా పట్టా పాస్ బుక్‌లు వచ్చినవారు, ఇంతకుముందు వచ్చి రైతు బీమా చేసుకొని వారు రైతుబీమా కోసం తమ క్లస్టర్ ఏఈవో వద్ద దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కావేరి పాల్గొన్నారు.

షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్‌లో కనీస వేతనాలు సవరించాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి



నవతెలంగాణ - మెదక్

రాష్ట్రంలో 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్‌లో పనిచేస్తున్న కార్మికుల కనీస వేతనాలను సవరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మెదక్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ప్రైవేట్ రంగంలో పని చేస్తున్న సుమారు కోటి మందికి పైగా కార్మికుల జీతభత్యాలు పెంచకపోవడం వల్ల కోట్లాది రూపాయలు నష్టపోయారని తెలిపారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి పెరిగిన ధరలకు అనుగుణంగా చట్టబద్ధంగా ప్రభుత్వం వేతనాలు సవరించాల్సి ఉండగా ఇప్పటి వరకు అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. జిల్లాలో పారిశ్రామిక రంగంలో కార్మికుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుందన్నారు. ప్రతి పరిశ్రమలో కాంట్రాక్ట్ కార్మికులు నూటికి 90 శాతం పైగా ఉంటున్నారని. భారీ పరిశ్రమలో వలస కార్మికులు అధిక సంఖ్యలో ఉంటున్నారన్నారు. ఇందులో 60 శాతం బీహార్, ఒరిస్సా, బెంగాల్ చత్తీస్గఢ్, మధ్యప్రదేశ్, జార్ఖండ్, రాజస్థాన్, మహారాష్ట్ర, ఈశాన్య దక్షిణాది రాష్ట్రాలకు చెందిన అంతర్ రాష్ట్రాలకు చెందిన అంతరాష్ట్రవలస కార్మికులు అత్యధికులు మహిళా కార్మికుల సైతం గణనీయంగా ఉన్నారన్నారు. ఈ నేపథ్యంలో జులై 14న కలెక్టరేట్ ఎదుట తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని కార్మిక వర్గాలకు విజ్ఞప్తి చేశారు.

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ /మనోహరాబాద్ : రాష్ట్రంలో 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ లో పనిచేస్తున్న కార్మికులకు గత 15 సంవత్సరాలుగా కనీస వేతనాలు సవరించ బడలేదని. అలాగే ప్రైవేట్ రంగంలో పని చేస్తున్న సుమారు కోటి మందికి పైగా ఉన్న కార్మికుల జీతభత్యాలు పెంచకపోవడం వల్ల కోట్లాది రూపాయలు నష్టపోయారని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి పెరిగిన ధరలకు అనుగుణంగా చట్టబద్దంగా ప్రభుత్వం వేతనాలు సవరించాలి.కానీ 2014లో కొత్త రాష్ట్రం ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం వేతనాలు సవరించకుండా అన్యాయం చేసిందని తెలిపారు కనీస వేతనాలు పెంపుదల కోసం కార్మిక చట్టాల అమలు కోసం గత 10 సంబీ లుగా వివిధ రూపాల్లో విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు ఈ నేపథ్యంలో జులై 14న కలెక్టరేట్ ముందు ధర్నా ను జయప్రదం చేయాలని కార్మిక వర్గాన్ని విజ్ఞప్తి చేస్తున్నట్టు మహేందర్ రెడ్డి పేర్కొన్నారు జిల్లాలో పారిశ్రామిక రంగంలో కార్మికుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నట్టు తెలిపారు. ప్రతి పరిశ్రమలో కాంట్రాక్ట్ కార్మికులు నూటికి 90 శాతం పైగా ఉంటున్నారని. భారీ పరిశ్రమలో , వలస కార్మికులు అధిక సంఖ్యలో ఉంటున్నారన్నారు. ఇందులో కూడా 60 శాతం బీహార్, ఒరిస్సా ,బెంగాల్ చత్తీస్గఢ్ ,మధ్యప్రదేశ్ ,జార?ండ్ ,రాజస్థాన్ ,మహారాష్ట్ర మరియు ఈశాన్య దక్షిణాది రాష్ట్రాలకు చెందిన అంతర్ రాష్ట్రాలకు చెందిన అంతరాష్ట్రవలస కార్మికులు అత్యధికులు మహిళా కార్మికుల కూడా గణనీయంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో కాంటాక్ట్ లేబర్ యాక్ట్ 1979 అంతర్రాష్ట్ర వలస కార్మికుల చట్టం అమలు కావడం లేదన్నారు. అలాగే ఈ ఎస్ ఐ, పి ఎఫ్, సెలవులు ,బోనస్ , గ్రా డ్యూటీ, ఇతర సౌకర్యాలు చట్టబద్ధ సౌకర్యాలు కూడా సరిగ్గా అమలు చేయడం లేదన్నారు. రోజుకు 12 గంటల నుంచి 14 గంటలు వరకు పనిచేయించుకుంటున్నారని. ఓటి డ్యూటీకి అదనపు వేతనం చెల్లించడం లేదన్నారు. భారీ మధ్యతరగతి తరహా పరిశ్రమలు కాంట్రాక్ట్ ,క్యాజువల్, ట్రైనీలు, లాంగ్ టర్మ్, ఫిక్స్ టర్మ్ అప్రెంటిస్ స్కీముల ద్వారా నియమించబడ్డవారిని ఉత్పత్తిలో శాశ్వత కార్మికులతో సమానంగా పనిచేయిస్తూ కార్మికుల ద్వారా శ్రమను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వలస కార్మికులు అయితే కంపెనీ ఆవరణలో చిన్న చిన్న గదులలో 10 నుండి 15 మందిని పెట్టి కనీస సౌకర్యాలు మౌలిక వసతులు లేకుండా బానిసల మాదిరి గొడ్డు చాకిరి చేస్తున్నారని అన్నారు. కార్మిక శాఖ పరిరక్షణ లేదు. ఫిర్యాదు చేసిన పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలు యాజమాన్యాల కోసం పనిచేస్తుందన్నారు.2021 జూన్ లో 5 రంగాలకు కనీస వేతన0 18000/-లుగా నిర్ణయించి ఉన్నతాధికారులకు ఇచ్చిన ఫైనల్ నోటిఫికేషన్లను కూడా యజమానులు ఒత్తిడి కి లొంగి గెజిట్ చేయకుండా ముఖ్యమంత్రి కార్యాలయం అడ్డుకున్నది అన్ని అన్నారు.వెంటనే 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ లో కనీస వేతనాలు వెంటనే సవరించాలి. ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చిన 5 రంగాల జీవో నెం 21,22,23,24,25లను గజిట్ చేయాలని. కనీస వేతన 26 ఏళ్లగా నిర్ణయించాలి.అన్ స్కిల్డ్ కాంట్రాక్ట్ వర్కర్స్ కి 5 సంబీ లు పనిచేస్తే సెమిస్కిల్డ్ వేతనం ఇవ్వాలి . పెరుగుతున్న శాస్త్రసాంకేతిక దృష్ట రోజుకు ఏడు గంటలు,వారానికి 5 రోజులు పని దినం ఉండాలని, కాంట్రాక్ట్ కార్మికులకు చట్టబద్ధ సౌకర్యాలు పి ఎఫ్ ,ఈఎస్ ఐ ,సెలవులు, బోనస్ గ్రాడివిటీ చెల్లించాలి. వలస కార్మికులకు 1979 అంతరాష్ట్ర వలస కార్మిక చట్టం ప్రకారం హక్కులు సౌకర్యాలు అమలు చేయాలని అన్నారు.కావున ఈ సమస్యలపై ఈ నెల 14న మెదక్ కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలు పారిశ్రామిక కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

రేవంత్ రెడ్డి వ్యాఖ్యల పట్ల నిరసన గల మెత్తిన గులాబీ దళం

రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-వెల్దుర్తి

ఉచిత విద్యుత్తు పంపిణీపై పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల పట్ల గులాబీ దళం కదం తొక్కింది బుధవారం బి ఆర్ ఎస్ పార్టీ పిలుపుమేరకు నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి వెల్దుర్తి ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి జెడ్పిటిసి రమేష్ గౌడ్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి అంబేద్కర్ చౌరస్తా వద్ద రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు నేతలు కార్యకర్తలు రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు రైతుల పట్ల కాంగ్రెస్సున్న చిత్తశుద్ధికి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వ్యాఖ్యలే నిదర్శనమని పేర్కొన్నారు కేసీఆర్ సర్కారు నిరంతరం కరెంట్ అందిస్తుంటే కాంగ్రెస్ పార్టీకి కడుపు మండుతుంది ఆ పార్టీకి బుద్ధి చెప్పాలని వారన్నారు ఉచిత విద్యుత్తు రద్దుకు కాంగ్రెస్ కుట్రలు చేస్తుందని ఎమ్మెల్యే మదన్ రెడ్డి విమర్శించారు 24 గంటల విద్యుత్తు తో వెలిగిపోతుంటే చూసి ఓర్వలేక లేనిపని విమర్శలు చేస్తున్నారన్నారు. సాగుకు విద్యుత్తు రంగంపై రూ వేల కోట్లు ఖర్చు చేసి 24 గంటల ఉచిత విద్యుత్తు ను అందిస్తున్నామన్నారు కాళేశ్వరం మిస్ట్ కాకతీయ ఇతర ప్రాజెక్టులతో భూగర్భ జలాలు సమృద్ధిగా పెరిగి 27 లక్షల బోరుబావుల కింద అన్నదాత లు రెండు పంటలు పండించుకొని సంతోషంగా ఉన్నవారికి లేని పోనీ సృష్టిస్తున్నారన్నారు రైతులు పచ్చగా ఉంటే చూసి కళ్ళు మండిన కాంగ్రెస్ శక్తులు నిరంతరం ఏవో కుట్రలు చేస్తూనే ఉన్నారన్నారు రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



రైతులకు రేవంత్ రెడ్డి భేషరతుగా క్షమాపణ చెప్పాలి

మైలారం బాబు

నవతెలంగాణ-నార్సింగి

రైతులకు మూడు గంటల విద్యుత్ చాలని కెసిఆర్ అనవసరంగా ఇరవై నాలుగు గంటలు విద్యుత్ ఇస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పీసిసి అధ్యక్షుడు రేవంత్ రెడి అమెరికాలో ఎన్నారై ప సభలో అన్న వ్యాఖ్యలకు నిరసనగా నార్సింగి మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో మండల పార్టీ మైలారం బాబు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు, ఎంపీటీసీ సత్యనారాయణ, పార్టీ సీనియర్ నాయకుడు జెట్టి స్వామి విలేకరులతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి తనని తాను రైతు బిడ్డ అని చెప్పుకుంటూ రైతులకు మూడు గంటల విద్యుత్తు సరిపోతుందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని, కాంగ్రెస్ పార్టీ కి రైతుల పట్ల చిత్త శుద్ధి లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హాయంలో వ్యవసాయానికి ఏడు గంటల విద్యుత్తు ప్రొద్దున రెండు గంటలు, మధ్యాహ్నం రెండు గంటలు రాత్రి రెండు గంటలుగా ఇచ్చేదని, రైతులు పొలాల్లో నీరు ప్రవహించలేక, పంటలు సరిగ్గా పండించలేక ఆత్మహత్యలకు పాల్పడేవారిని గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్రం తోనే అన్ని రంగాలలో అభివృధి సాధ్యమని కెసిఆర్ పోరాడి రాష్ట్రాన్ని సాధించుకున్నారని, సాధించు కున్న రాష్ట్రం లో రైతులకు ఇబ్బందులు కలగకుండా ఇరవై నాలుగు గంటలు నిరంతర విద్యుత్తు నిస్తున్నారని రైతులు సమృద్ధి గా పంటలు పండించుకుంటే కాంగ్రెస్ నాయకులు ఓర్వలేక పోతున్నారని మండి పడ్డారు. సమైక్య రాష్ట్రం లో పంటలు పండక ఆత్మహత్యలే శరణ్య మైన వ్యవసాయ రంగాన్ని ఇరవై నాలుగు గంటలు నాణ్యమైన విద్యుత్తు ను అందిస్తూ దేశం లోనే మొదటి స్థానం లో నిలిపారని, ఈ ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ దేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని రేవంత్ రెడ్డి నిరూపించారని, రేవంత్ రెడ్డి తక్షణమే తెలంగాణ రాష్ట్ర రైతులకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని, రైతులు, రైతాంగం అభివృద్ధి పథంలో నిలవాలంటే ప్రజలు ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ కి ముచ్చటగా మూడోసారి పట్టం కట్టాలని , కాంగ్రెస్ నాయకులను రైతులు, ప్రజలు గ్రామాలలో నుండి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాబు, సత్యనారాయణ, స్వామి ల తో పాటు ఏఎంసీ మాజీ డైరెక్టర్ సిద్దిరాములు, సోషల్ మీడియా కన్వీనర్ నర్సింగ్ రావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కూరాకుల యాదగిరి, కూరాకుల రాములు, కూరాకుల పోచయ్య తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

నవ తెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలోని సబ్ స్టేషన్ ఎదుట కాంగ్రెస్ నాయకులు బుధవారం ధర్నా చేపట్టి ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ .ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయానికి 24 గంటలు ఉచిత విద్యుత్తును అందిస్తున్నామని చెప్పడం ఒట్టి బూటకం మాటలేనని అన్నారు. వ్యవసాయానికి 10 ,12 గంటలు మాత్రమే విద్యుత్ ను అందిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోని రైతులకు ఉచిత విద్యుత్ పథకం తీసుకురావడం జరిగిందని వారు అన్నారు .రైతులను మోసం చేస్తున్న టిఆర్ఎస్ పార్టీకి రైతులు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని అన్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేష్ నాయక్, అజ్జుత్ ,నరేష్ ,ఉదయ్ కుమార్ ,అశోక్, దుర్గేష్, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

